
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 285, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 19 - జనవరి - 2026 , వెల రూ.5/-

## జెలెన్స్కీ కీలక నిర్ణయం.. ఉక్రెయిన్‌లో ఎమర్జెన్సీ

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సంచలన నిర్ణయం తీసుకున్నారు.


రష్యాతో యుద్ధం, దేశంలో శీతాకాల పరిస్థితులు తదితర కారణాల రీత్యా దేశంలో ఇందన రంగంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు తెలిపారు.



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రష్యాతో యుద్ధం, దేశంలో శీతాకాల పరిస్థితులు తదితర కారణాల రీత్యా దేశంలో మిగతా 2లో

## మధ్యవర్తిత్వానికి సిద్ధంగా ఉన్నాం

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రాజుకుంటున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్, ఇజ్రాయెల్ నేతలతో ఫోన్‌లో మాట్లాడారు. మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు సిద్ధంగా ఉన్నామని, సంబంధిత పక్షాలతో నిర్మాణాత్మక చర్చలను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు.



మాస్కో: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రాజుకుంటున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇరాన్, ఇజ్రాయెల్ నేతలతో ఫోన్‌లో మాట్లాడారు. మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు మిగతా 2లో

## దేశ ఇంధన ప్రగతిలో ఇది కీలక మైలురాయి



- ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో గ్రీన్ కో సంస్థ భారీ ప్రాజెక్ట్
- ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా కాంప్లెక్స్ ఏర్పాటు
- గ్రీన్ కోను మనస్ఫూర్తిగా అభినందించిన జయప్రకాశ్ నారాయణ
- వికసిత భారత్ కోసం ఇలాంటి ఆవిష్కరణలు అవసరమని వ్యాఖ్య

కాకినాడలో ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా సముదాయం ఏర్పాటు చేస్తున్న గ్రీన్ కో సంస్థకు లోక్ సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ హృదయపూర్వక మిగతా 2లో

# బ్రిటిష్ కంటే బీజేపీ పార్టీ ప్రమాదకరం'

## సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు




ఖమ్మం , నేటి శుభోదయ : నరేంద్ర మోడీ అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టాలి, బ్రిటిష్ కంటే బీజేపీ ప్రమాదకరమని, బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అందరం ఏకమవుదామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 100 ఏళ్లకు పైగా చరిత్ర గలిగిన కాంగ్రెస్, సీపీఐ పోరాటాల వల్లనే అనేక హక్కులు సాధించగలిగామని తెలిపారు. బ్రిటిష్ ఉద్యమంలో రెండు పార్టీల పోరాటాలతోనే స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామన్నారు. వచ్చిన స్వాతంత్ర్యంలో ప్రధాన నరేంద్ర మోడీ అనేక




విధానాలు తీసుకొచ్చి ప్రతి ఒక్కరి హక్కులను కాల రాస్తున్నారన్నారు. జమీందారుల నుంచి వేల ఎకరాలను పంచిపెట్టారు దున్నేవాడిదే భూమి అనే నినాదంతోనే ఇందిరాగాంధీ అగ్రికల్చర్ తీసుకొచ్చి జమీందారుల నుంచి వేల ఎకరాలను పంచిపెట్టారని గుర్తు చేశారు. రైతు పండించిన ధరలను గిట్టుబాటు రావటం లేదని కమ్యూనిస్టులు చేసిన పోరాటాలతోనే కాంగ్రెస్ పార్టీ రైతు చట్టాలను శాసనం తీసుకొచ్చి దళారి వ్యవస్థను అడ్డుకట్ట వేయడం జరిగిందన్నారు. బీజేపీ పార్టీకి ఖమ్మం జిల్లాలో స్థానం లేదు. అందుకే మిత్రులారా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ చేయబోయే పోరాటం భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా మీరందరూ కలిసి రండి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం మనస్ఫూర్తిగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామంటూ సీఎం మాట్లాడారు.




## చంద్రబాబు హింసా రాజకీయాలు.. మూల్యం చెల్లించక తప్పదు

ఏపీలోని గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త, దళితుడు మందా సాల్మన్ హత్యకు గురయ్యాడు. ఈ ఘటనను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ ట్వీట్ చేశారు. రాజకీయ కక్షలతో ఇంకా ఎంతమంది ప్రాణాలను బలితీసుకుంటారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇన్ని అరాచకాలకు పాల్పడతారా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.



ఏపీలోని గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త, దళితుడు మందా సాల్మన్ హత్యకు గురయ్యాడు. ఈ ఘటనను వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ ట్వీట్ చేశారు. రాజకీయ కక్షలతో ఇంకా ఎంతమంది ప్రాణాలను బలితీసుకుంటారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్స్ ముసుగులో ఇన్ని అరాచకాలకు మిగతా 2లో

## దళితులపై దాడులు చేసేందుకా అధికారం ఇచ్చింది?




- ప్రజలు కూటమి పార్టీలకు అధికారం ఇచ్చింది దళితులపై దాడి చేసేందుకా అని వైసీపీ మాజీ ఎమ్మెల్యే, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మల్లాది విష్ణు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
- పల్నాడు జిల్లాలోని గురజాల అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న పిన్నెల్లి గ్రామానికి చెందిన మంద సాల్మన్ ను హత్య చేయడంపై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

ప్రజలు కూటమి పార్టీలకు అధికారం ఇచ్చింది దళితులపై దాడి చేసేందుకా అని మిగతా 2లో

## కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు.

**డా. భీమన్న ఖండ్రే ఆత్మకు శాంతి చేకూరాలి: డిప్యూటీ సీఎం పవన్**

కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ భీమన్న ఖండ్రే మృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు.

'కర్ణాటక రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, మిత్రులు ఈశ్వర్ ఖండ్రే తండ్రి(మాజీ మంత్రి), ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డా.భీమన్న ఖండ్రే మృతికి చింతిస్తున్నాను.



కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ భీమన్న ఖండ్రే మిగతా 2లో


## 11 సీట్లకే పరిమితమైనా మీ 'తాచుపాము' బుద్ధి మారలేదు

**రాజధానిపై అవగాహన ఉందో లేదో తెలియట్లేదు**

ప్రజా రాజధాని అమరావతిపై వైసీపీ విషం చిమ్ముతోందని మంత్రి పార్థసారథి విమర్శ

నాడు అసెంబ్లీలో జై కొట్టి, అధికారంలోకి వచ్చాక జగన్ మాట మార్చారని ఆరోపణ

సొంత ప్యాలెస్‌లకు వేల కోట్లు ఖర్చుపెట్టారని, రాజధానికి మాత్రం అడ్డుపడుతున్నారని ఫైర్




వైసీపీ అధినేత వైయస్ జగన్ కు రాజధానిపై అవగాహన ఉందో లేదో తెలియట్లేదని మిగతా 2లో

## హిందూ ఆలయాలపై దాడికి రేవంతే కారణం



- హిందూ సమాజంపై దాడులను సహించేది లేదని.. ఇది తన స్పష్టమైన హెచ్చరిక అని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయన్నారు.

హిందూ సమాజంపై దాడులను సహించేది లేదని.. ఇది తన స్పష్టమైన హెచ్చరిక అని నిజామాబాద్ మిగతా 2లో

## సీఎం తుగ్లక్‌లా నిర్ణయాలు తీసుకుంటుండు

ఈ విధానాన్ని నీతి ఆయోగ్ ప్రశంసించడం యావత్ తెలంగాణకు గర్వకారణం: కేటీఆర్

ఈ విధానం ద్వారా రూ. 2.6 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి

రైతుబంధు, మిషన్ భగీరథలాగే టీఎస్ ఐపాస్‌కు జాతీయ గుర్తింపు లభించింది

సీఎం రేవంత్ రెడ్డి అనాలోచితంగా తుగ్లక్‌లా నిర్ణయాలు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఆయన సికింద్రాబాద్ కార్పొరేషన్ సాధన కోసం చేపట్టి శాంతి ర్యాలీలో పాల్గొన్నారు.

నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వాహనాల నెంబర్ ప్లేట్లపై టీఎస్‌గా నామకరణం చేస్తే.. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ టీజీ మార్చిందన్నారు.

దాంతో ఏవరి జీవితాలు మారాయో.. ఎవరికి ఆనంద కలిగిందో తెలియదని అన్నారు.

చారిత్రక జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సికింద్రాబాద్ తన ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఎన్నిలక సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత రెండు ఏళ్లుగా నగరంలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదని కేటీఆర్ విమర్శించారు.

**పదేళ్లలో 25 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాము**

**కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామనే భ్రమల్లో బతకొద్దు**

**టీఎస్ ఐపాస్ విధానాన్ని నీతి ఆయోగ్ ప్రశంసించింది**

తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రక నగరం సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఆయన పాలన 'పిచ్చోడి చేతిలో రాయిలా' మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



సీఎం రేవంత్ రెడ్డి అనాలోచితంగా తుగ్లక్‌లా నిర్ణయాలు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆయన సికింద్రాబాద్ మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ఆచరణలో చూపిన నాయకుడు



- ఉత్తమ పార్లమెంటేరియన్‌గా నిలిచిన ఘనత ఆయనదే
- మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన ఉత్తమ పార్లమెంటేరియన్ దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా ఆయనకు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఘన నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి దేశ రాజకీయాల్లో మిగతా 2లో

## జెలెన్స్కీ కీలక నిర్ణయం.. ఉక్రెయిన్‌లో ఎమర్జెన్సీ

ఇందన రంగంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ?ప్రకటించారు.2022లో రష్యాతో ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత ఉక్రెయిన్ ఎనర్జీ సెక్టార్ తీవ్రంగా దెబ్బతింది. రష్యా జరిపిన దాడులలో ఉక్రెయిన్ విద్యుత్ ప్లాంట్‌లు పెద్దమొత్తంలో దెబ్బతిన్నాయి. అంతేకాకుండా అత్యధిక శాతం చమురు యుద్ధానికి అవసరం అవడంతో ఆదేశంలో తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడింది. దీంతో శీతాకాలంలో ఆ దేశంలో పెద్ద ఎత్తున కరెంట్ కోతలతో పాటు నీటి సరఫరాలకు అంతరాయం తదితరమైనవి ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ఆదేశ అధ్యక్షుడు జెలెన్స్కీ కీలక నిర్ణయం తీసుకున్నారు.దేశంలో ఇందన ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో నెలకొన్న ఎమర్జెన్సీ పరిస్థితులను పరిష్కరించడానికి, సరఫరా అంతరాయాలను పరిష్కరించడానికి ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ కార్యాలయం 24 గంటలూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు అత్యంత కీలకమైన సేవలను తిరిగి పునరుద్ధరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జెలెన్స్కీ ఆదేశించారు.

## మధ్యవర్తిత్వానికి సిద్ధంగా ఉన్నాం

సిద్ధంగా ఉన్నామని, సంబంధిత పక్షాలతో నిర్మాణాత్మక చర్చలను ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూతో మాట్లాడిన పుతిన్.. ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, పశ్చిమాసియాలో పరిస్థితులపై చర్చించారని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. ప్రాంతీయ స్థిరత్వం, భద్రత కోసం రాజకీయ, దౌత్యపరమైన ప్రయత్నాలకు సానుకూలంగా ఉన్నామని చెప్పారు. అన్ని స్థాయిల్లో సంబంధాలను కొనసాగించేందుకు ఇరువురు నేతలు అంగీకరించారని క్రెమిన్ వెల్లడించింది. అదేవిధంగా, ఆర్థిక సమస్యల కారణంగా కొనసాగుతున్న నిరసనలను చల్లార్చి, దేశంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఫోన్‌లో పుతిన్‌కు వివరించారని కూడా తెలిపింది. ఐరాసతోపాటు ఇతర ప్రపంచ వేదికలపై ఇరాన్ వైఖరికి మద్దతు తెలిపేందుకు అంగీకరించిన రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు పెజెష్కియాన్ ధన్యవాదాలు తెలిపినట్లు ఇరాన్ వార్తా సంస్థ తెలిపింది. ఇలా ఉండగా, ఇరాన్ అణు నిరాయ్యుధీకరణకు అంగీకరిస్తే ఈ సమస్యకు దౌత్యపరమైన పరిష్కారం లభించినట్లేనని ట్రంప్ దూత స్టీవ్ విట్కాఫ్ చెప్పారని టాస్ పేర్కొంది. అలా జరక్కుంటే పరిస్థితి దారుణంగా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించినట్లు కూడా తెలిపింది.

## దేశ ఇంధన ప్రగతిలో ఇది కీలక మైలురాయి

అభినందనలు తెలిపారు.ఈ మేరకు ఆయన 'ఎక్స్ణ (ట్విట్టర్) ద్వారా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు సంవత్సరానికి 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమోనియా ఉత్పత్తి సామర్థ్యంతో పాటు 1950 మెగావాట్ల ఎలక్ట్రో లైజర్ సామర్థ్యాన్ని కలిగి ఉండటం దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఇది భారతదేశం శక్తి మార్పిడి (ఎనర్జీ ట్రాన్సిషన్) దిశగా సాగుతున్న ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.అధిక విలువ గల రసాయనాల ఉత్పత్తికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని, ఇలాంటి విస్తృత లక్ష్యాలు మరియు భారీ స్థాయి పెట్టుబడులే దేశ ఆర్థిక వ్యవస్థను రూపాంతరం చేయగలవని జయప్రకాశ్ నారాయణ అభిప్రాయపడ్డారు. 'వికసిత్ భారత్ణ లక్ష్య సాధనకు మరిన్ని ఇలాంటి ఆవిష్కరణలు, పెట్టుబడులు అవసరమని ఆయన పిలుపునిచ్చారు .ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసిన గ్రీన్ కో సంస్థపై లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ ప్రశంసల వర్షం కురిపించారు. గ్రీన్ కో సంస్థకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ ప్రాజెక్ట్ వివరాలను ఆయన ప్రస్తావిస్తూ, "1950 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్ సామర్థ్యంతో, 1.5 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యంతో ఏర్పాటైన ఈ గ్రీన్ అమ్మోనియా ప్లాంట్.. భారతదేశ ఇంధన రంగ పరివర్తనలో, అధిక విలువైన రసాయనాల ఉత్పత్తిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన, భారీ ప్రాజెక్టులే దేశ ఆర్థిక వ్యవస్థను మార్చగలవని జయప్రకాశ్ నారాయణ అభిప్రాయపడ్డారు. ఇలాంటి ముందుచూపుతో కూడిన ఆవిష్కరణలు, పెట్టుబడులు 'వికసిత భారత్ణ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎంతో అవసరమని అన్నారు. దేశ ప్రగతి కోసం మరిన్ని ఇలాంటి ఆవిష్కరణలు, పెట్టుబడులు రావాలని ఆయన ఆకాంక్షించారు. గ్రీన్ కో చొరవ దేశానికి ఆదర్శమని కొనియాడారు.

## దళితులపై దాడులు చేసేందుకా అధికారం ఇచ్చింది?

వైసీపీ మాజీ ఎమ్మెల్యే, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మల్లాది విష్ణు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పల్నాడు జిల్లాలోని గురజాల అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న పిన్నెల్లి గ్రామానికి చెందిన మంద సాల్మన్ ను హత్య చేయడంపై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వైయస్ జగన్ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం తమ నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ రెడ్ బుక్ ను ఇప్పటికైనా పక్కన పెట్టాలన్నారు. పల్నాడులో గురజాల ఎమ్మెల్యే వద్ద పనిచేస్తున్న కొందరు సాల్మన్ ను దారుణంగా హతమార్చారని ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారి దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. పోలీసులు కూడా బాధితుల పక్షాన నిలవకుండా బాధ్యుల పక్షాన నిలుస్తున్నారని విమర్శించారు. సాల్మన్ హత్యకు గురికాకుండా నిలువరించడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. హత్యనంతరం సాల్మన్ దహన సంస్కారాలు కూడా చేయకుండా అడ్డుకున్నారని తెలిపారు. స్థానిక సీఐను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు వైసీపీ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. హత్యా రాజకీయాలకు తెర లేపకుండా ప్రజా సంక్షేమంపై ఫోకస్ చేయాలని కోరారు.

## హిందూ ఆలయాలపై దాడికి రేవంతే కారణం

ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు పెరిగాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలే ఈ దుస్థితికి ప్రధాన కారణమని ఆరోపించారు. 'కాంగ్రెస్ ఈజ్ ముస్లిం.. ముస్లిం ఈజ్ కాంగ్రెస్ణ అని అత్యంత ప్రమాదకరమైన స్టేట్‌మెంట్ ఇచ్చారని అన్నారు. ఈ మాటలతో హిందువులలో కావాలనే భయం సృష్టిస్తున్నారని.. ఆ భయమే రేపు కమ్యూనల్ వయలెన్స్‌కు ట్రిగ్గర్ అవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్-ఎంఐఎం కలిసే హిందూ సమాజాన్ని టార్గెట్ చేస్తున్నాయని.. ముఖ్యంగా పాతబస్తీ ప్రాంతంలో దేవాలయాలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. ఇది కాశ్మీర్‌లో 80-90లలో జరిగిన ఎక్సోడస్ తరహా పరిస్థితులకు దారితీసే కుట్ర అని.. ఓల్డ్ సిటీ నుంచి హిందువులను తరిమేయాలన్న దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. పోలీస్ వ్యవస్థ న్యూట్రల్‌గా కాకుండా రాజకీయ ఒత్తిడిలో పనిచేస్తున్నదని పేర్కొన్నారు. దాడులు జరిగినా హిందువులనే అరెస్ట్ చేస్తున్నారని.. ఇది పూర్తి అన్యాయమని అన్నారు. 1980-90లోనూ హైదరాబాద్ తీవ్రమైన కమ్యూనల్ టెన్షన్ చూసిందని.. అప్పట్లో కాంగ్రెస్ పాలనలోనే ఘోరమైన అల్లర్లు జరిగాయని చెప్పారు. చెన్నారెడ్డి రాజీనామా చేసిన తర్వాతే అల్లర్లు ఆగాయని తెలిపారు. అప్పట్లో ఎంఐఎం ఎమ్మెల్యేలు నేరుగా అల్లర్లలో పాల్గొన్నారని.. ఏఎస్పీ సత్తయ్య చర్యలు తీసుకున్నందుకే హత్యకు గురయ్యారని ఆరోపించారు. దోషులను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడిందని.. ఇదే కాంగ్రెస్-ఎంఐఎం చరిత్ర అని పేర్కొన్నారు.రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక భూలక్ష్మీ మాత ఆలయం, సంతోష్ నగర్, ముత్యాలమ్మ ఆలయం, హనుమాన్ ఆలయం, శంషాబాద్, సోమయ్య చౌడమ్మ, పోచమ్మ ఆలయాలు, రామలింగేశ్వర, ఆంజనేయ ఆలయం, గాంధీనగర్, రామాలయం, రాంపల్లి, వెంకటేశ్వర స్వామి ఆలయం, కేపీహెచ్‌బీ, కట్టమైసమ్మ ఆలయం, సఫిల్‌గూడ, మైసమ్మ ఆలయం, పురాణపుల్‌తోపాటు చాలా ఆలయాలపై దాడులు జరిగినట్లు చెప్పారు. ఇవి కేవలం రిపోర్ట్ అయిన ఘటనలే అని.. ఇంకా రిపోర్ట్ కానివి చాలా ఉన్నాయన్నారు. ఈ దాడులన్నింటికీ నైతిక బాధ్యత ముఖ్యమంత్రిదేనని హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ హిందూ దేవతలపై ఒట్లు వేసి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని.. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం హిందూ సమాజాన్ని బలిచేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ అయినా, రేవంత్ అయినా విధానం ఒకటేనని.. బీఆర్ఎస్ పాలనలోనూ ఇదే ధోరణి చూశామన్నారు. నిజామాబాద్ పేరు ఇందూరుగా మార్చడం తమ ఎజెండా అని.. ఇది రాజకీయ నిర్ణయం కాదని.. చారిత్రక న్యాయమని వెల్లడించారు. బ్రిటిష్ కాలం రైల్వే మ్యాప్స్‌లో కూడా ఇందూరు అనే ఉన్నదని.. రాష్ట్ర ప్రభుత్వ వెబ్‌సైట్ సైతం ఇదే చెబుతున్నదని తెలిపారు. ఇందూరు మున్సిపల్ కార్పొరేషన్‌ను బీజేపీ గెలుస్తుందని.. మొదటి రిజల్యూషన్ పేరు మార్పుపైనే ఉంటుందని స్పష్టం చేశారు.తెలంగాణ కాషాయమయం కావడం ఖాయమని.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ఆచరణలో చూపిన నాయకుడు

అపూర్వమైన వ్యక్తిత్వం గల వ్యక్తి, సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహానాయకుడని ఆయన కొనియాడారు. విద్య, పర్యావరణం, భూసంస్కరణలు, పరిశ్రమలు, సమాచార సాంకేతికత వంటి కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తూ దేశ అభివృద్ధిలో విశేష పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రత్యేకించి తెలంగాణ ప్రజల హక్కుల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర స్థాయిలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యం పట్ల ప్రగాఢ నమ్మకం కలిగిన నాయకుడిగా జైపాల్ రెడ్డి తరతరాలకు ఆదర్శమని అన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షానే నిలబడి ప్రశ్నించే స్వభావం ఆయనకు ప్రత్యేక గుర్తింపునిచ్చిందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆలోచనలు, విధానాలు మార్గదర్శకమని, యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ఆచరణలో చూపిన నాయకుడిగా ఆయన సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనమిచ్చే నిజమైన ఘన నివాళి అవుతుందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## దిగ్గజ పారిశ్రామిక ప్రతినిధులతో సీఎం ముఖాముఖి

గతంలో ఇచ్చిన సంక్షేమం కంటే మెరుగైన సంక్షేమం అందిస్తామని చెప్పి తాము సక్సెస్ అయ్యామని అన్నారు. హామీ ఇచ్చినట్టుగానే అభివృద్ధిని పరిగెత్తిస్తున్నామని వ్యాఖ్యానించారు. దేశంలో బ్యాంక్ ఆఫ్ బరోడా చేసిన సర్వేలో దేశంలో 25శాతం పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ కే వచ్చాయని అన్నారు.మొన్న విశాఖపట్నంలో జరిగిన సమ్మిట్ లో ఏకంగా రూ.13 లక్షల 25వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. దీంతో రాష్ట్రంలో 16లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ను గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారు చేస్తామని చెప్పారు. గ్రీన్ అమ్మోనియా భవిష్యత్ లో పెను మార్పుకు నాంది పలుకుతుందని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రధాని మోడీ భావిస్తున్నారన్నారు. 2014లోనే ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రారంభించామని ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికామన్నారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బ తింటుందని కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయన్నారు. ఏపీకి వెయ్యి కిమీ సముద్ర తీరం ఉందని, 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం ఆదివారం దావోస్ బయల్దేరి వెళ్లనుంది. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్లనున్న సీఎం..అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. ఢిల్లీలో 19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మృదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిథిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్ఆర్టీలతో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హోటల్ మోరోసాని ప్రొమెనేడ్‌లో ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్ – ఏపీ అడ్వాంటేజ్ పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం చైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. ఈ భేటీకి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హాజరుకానున్నారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తోనూ సీఎం సమావేశం కానున్నారు. ముఖాముఖి భేటీల అనంతరం ఏపీ లాంజ్‌లో నిర్వహించనున్న వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్ ప్రెన్యూర్ ప్యానల్ డిస్కషన్‌కు సీఎం హాజరుకానున్నారు. అనంతరం ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ సీఎన్ బీసీ ఇంటర్నేషనల్‌కు కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంక్, అనిల్ మూర్తిలతో సీఎం కొద్దిసేపు సమావేశం అవుతారు. ప్రపంచ ఆర్థిక సదస్సు సెషన్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్ లీడర్స్ సమావేశంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. స్విట్జర్లాండ్ ఆర్థిక వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ హెలెన్ బడ్లిజెర్ అర్టెడా, రాయబారి ఆండ్రియా రౌబర్‌తో సీఎం చర్చలు జరుపుతారు. అలాగే స్విట్జర్లాండ్ పార్లమెంటు సభ్యుడు, భారత– స్విస్ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడు నిక్ గుగ్గర్ సహా ఇతరులతో సీఎం సమావేశం కానున్నారు. అనంతరం ఎన్విడియా ఉపాధ్యక్షుడు కాలిస్టా రెడ్మండ్‌తో సీఎం భేటీ అవుతారు. ఇజ్రాయెల్ ఆర్థిక పారిశ్రామిక విభాగం మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ఎకనామిక్ ట్రేడ్ మిన్ హెడ్ షిర్ స్లట్కీ తోనూ ముఖ్య మంత్రి చంద్రబాబు చర్చలు జరపనున్నారు. రెండో రోజు సాయంత్రం జేఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ ఎండీ సజ్జన్ జిందాల్, జెఎస్ డబ్ల్యూ సిమెంట్స్, పెయింట్స్ సంస్థల ఎండీ పార్థ్ జిందాల్‌తోనూ సీఎం భేటీ అవుతారు. అంతర్జాతీయ కంటైనర్ లాజిస్టిక్స్ సంస్థ మోలర్ మేర్స్క్ సీఈఓ విన్సెంట్ క్లెర్క్ తో సీఎం ముఖాముఖి సమావేశం అవుతారు. ఈ రెండు సమావేశాలకూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హాజరు కానున్నారు. అనంతరం జాన్ కాక్రిల్ సంస్థ గ్రూప్ సీఈఓ జీన్ లక్ మారాంగేతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విజన్ టు వెలాసిటీ– డెప్లాయింగ్ ఇన్నోవేషన్ ఎట్ స్కేల్ పేరిట నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారు.

## సీఎం తుగ్లక్‌లా నిర్ణయాలు తీసుకుంటుండు

కార్పొరేషన్ సాధాన కోసం చేపట్టి శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వాహనాల నెంబర్ ప్లేట్లపై టీఎస్‌గా నామకరణం చేస్తే.. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ టీజీ మార్చిందన్నారు. దాంతో ఏవరి జీవితాలు మారాయో.. ఎవరికి ఆనంద కలిగిందో తెలియదని అన్నారు. తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రక నగరం సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఆయన పాలన 'పిచ్చోడి చేతిలో రాయిలా' మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా నిర్వహించ తలపెట్టిన 'శాంతి ర్యాలీ'ని ప్రభుత్వం అప్రజాస్వామికంగా అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.చారిత్రక జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సికింద్రాబాద్ తన ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పుస్తకాల్లో చదువుకున్న తుగ్లక్ పాలనను ఇవాళ రేవంత్ రెడ్డి రూపంలో చూస్తున్నామని ఎద్దేవా చేశారు. అధికార చిహ్నాల మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను తొలగించడం వంటి చర్యల వల్ల ప్రజలకు వచ్చే లాభం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.ఎన్నిలక సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత రెండు ఏళ్లుగా నగరంలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని, కానీ రేవంత్ రెడ్డి వాటిని మళ్లీ మార్చాలని చూడటం ప్రజలకు ఇబ్బందికరమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో వార్డులు, జోన్లను పెంచి నిధులు ఇచ్చి అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు శాంతియుతంగా చేపట్టిన ర్యాలీని ప్రభుత్వం భగ్నం చేయడం అన్యాయమని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటి వరకు శాంతి ర్యాలీకి అనుమతినిచ్చి, తెల్లవారేసరికి వేలాది మంది కార్పొరేటర్లను, నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా..? రాహుల్ గాంధీ ఈ అరాచక పాలనపై స్పందించాలని కేటీఆర్ అన్నారు.అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, రాజ్యాంగబద్ధంగా కోర్టును ఆశ్రయించి మరీ 'శాంతి ర్యాలీ'ని నిర్వహించి తీరుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా మారుస్తామని హామీ ఇచ్చారు. అక్రమంగా అరెస్టు చేసిన వారందరినీ భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజల అస్తిత్వంతో ఆడుకుంటే కాలమే సమాధానం చెబుతుందని కేటీఆర్ కామెంట్ చేశారు.తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేసిన టీఎస్ ఐపాస్ విధానం దేశంలోనే అత్యుత్తమమైనదని సాక్షాత్తు నీతి ఆయోగ్ తన తాజా నివేదికలో ప్రశంసించడం తెలంగాణకు గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి, కేసీఆర్ దార్శనికతకు ఈ గుర్తింపే నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్ల కాలంలోనే దేశానికే పారిశ్రామిక దిక్సూచిగా మార్చడంలో టీఎస్ ఐపాస్ పోషించిన పాత్ర అత్యంత కీలకమని కేంద్ర ప్రభుత్వ సంస్థే చెప్పడం గొప్ప విషయమని ఆయన అభిప్రాయపడ్డారు.పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అడ్డంకులను తొలగించి, సింగిల్ విండో విధానంలో కేవలం 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు ఇచ్చేలా టీఎస్ ఐపాస్‌ను రూపొందించామని కేటీఆర్ గుర్తుచేశారు. అవినీతికి ఏమాత్రం తావులేని అత్యంత పారదర్శకమైన ఈ విధానాన్ని పదేళ్లపాటు చిత్తశుద్ధితో అమలు చేయడం వల్లే అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని వివరించారు. ఈ విధానం ద్వారా భారీ పరిశ్రమలతో పాటు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (మీవీజు) విభాగంలో రూ. 2.6 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు.

## కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారు.

మృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.'కర్ణాటక రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, మిత్రులు ఈశ్వర్ ఖండ్రే తండ్రి(మాజీ మంత్రి), ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డా.భీమన్న ఖండ్రే మృతికి చింతిస్తున్నాను. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా ఆయన తుదిశ్వాస విడిచారని తెలిసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. స్వాతంత్ర్య సమరంలో, హైదరాబాద్ కర్ణాటక విముక్తి, కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో డా.భీమన్న ఖండ్రే కీలక పాత్ర పోషించారు. ఈశ్వర్ ఖండ్రేకు, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ ట్వీట్ చేశారు.కాగా.. కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భీమన్న ఖండ్రే(102) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా గత అర్ధరాత్రి బీదర్ జిల్లా భాల్కి పట్టణంలోని తన నివాసంలో ఖండ్రే తుది శ్వాస విడిచారు. గత కొద్దిరోజులుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడటంతో పాటు రక్తపోటు సమస్యలతో ఆయన కొన్ని రోజులుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రవాణా మంత్రిగా ఖండ్రే పనిచేశారు.కర్ణాటక రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వర్ ఖండ్రే తండ్రి డాక్టర్ భీమన్న ఖండ్రే తుది శ్వాసను విడిచారు.దీంతో వారి ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధాతప్త హృదయంతో స్పందించారు. కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రేకు జరిగిన నష్టం బాధను వ్యక్తపరిచారు. డాక్టర్ భీమన్న ఖండ్రే స్వాతంత్ర్య సమరయోధులని డిప్యూటీ సీఎం గుర్తు చేసుకున్నారు.నిజాం పాలన నుంచి హైదరాబాద్ కర్ణాటక విముక్తి కోసం పోరాడిన యోధుడన్నారు. కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాజకీయాల్లో కూడా మంత్రి స్థాయిలో ప్రజల కోసం పని చేశారన్నారు. వృద్ధాప్య సమస్యలు, వ్యాధుల కారణంగా ఆయన తుది శ్వాస విడిచిన విషయం తెలుసుకొని విచారం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని కోరుకున్నారు.భారతరత్న మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత పురచ్చి తలైవర్ ఎం.జి. రామచంద్రన్ 109వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తమిళ చిత్రసీమలో నూతన ఒరవడిని సృష్టించి, తన జీవితాన్ని సామాన్యుల సంక్షేమం కోసం అంకితం చేసిన దార్శనిక నేత ఎంజీఆర్ అని కొనియాడారు. అధికారం అనేది కేవలం పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతికి తోడ్పడినప్పుడే దానికి నిజమైన అర్థం లభిస్తుందని ఎంజీఆర్ నిరూపించారని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. రాజకీయాల కంటే ప్రజలకు, సౌకర్యం కంటే న్యాయానికి పెద్దపీట వేస్తూ ఆయన అందించిన పాలన నేటికీ ఆదర్శప్రాయమని తెలిపారు. కరుణ, ధైర్యం, బాధ్యతతో కూడిన ఎంజీఆర్ పాలనా నమూనానే జనసేన పార్టీ అనుసరిస్తున్న నైతిక, ప్రజాకేంద్రీకృత రాజకీయాలకు స్ఫూర్తి అని ఆయన స్పష్టం చేశారు.

## 11 సీట్లకే పరిమితమైనా మీ 'తాచుపాము' బుద్ధి మారలేదు

మంత్రి కొలుసు పార్థసారథి విరుచుకుపడ్డారు.ఈ విషయమై శనివారం ఆయన మాట్లాడుతూ అమరావతిపై విషం చిమ్మేలా మాజీ సీఎం మాట్లాడుతున్నారని ఆరోపించారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజధానులు నదుల ఒడ్డునే ఉన్నాయన్నారు. రాజధాని ఏర్పాటు చేసేందుకు జగన్ ప్రయత్నించలేదన్నారు. అమరావతిని ఎడారి, శ్మశానంతో జగన్ పోల్చారని గుర్తు చేశారు. అంతేకాకుండా రాజధానికి భూములిచ్చిన రైతులను జగన్ అవమానించారన్నారు. హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు వరకు చివాట్లు పెట్టినా కూడా వైసీపీ అధినేతలో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు.రాజధాని రైతులు జగన్ హయాంలో న్యాయ స్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టారన్నారు. వారి పాదయాత్రకు కూడా జగన్ అడ్డంకులు సృష్టించారన్నారు. అందుకే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తాము ఏం చేసినా నడుస్తుందని విర్రవీగుతూ.. అధికారంలోకి వస్తామని తప్పులపైన తప్పులు చేశారన్నారు. దీంతో ప్రజలు వైసీపీ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారన్నారు. ప్రజల మనోభావాలను గుర్తించలేపోయామని ఎన్నికల తరువాత స్వయంగా ఆ పార్టీ కీలక నేత సజ్జల రామకృష్ణా రెడ్డి అంగీకరించారని తెలిపారు.వైసీపీ చేస్తున్న క్షుద్ర రాజకీయాలను ప్రజలు గమనించాలని కోరారు. ఆ పార్టీకి రాజ్యాంగం పట్ల గానీ, ప్రజాస్వామ్యం పట్ల గానీ గౌరవం లేదన్నారు. అందుకే ఆ పార్టీ ఆరోపణలు.. విమర్శలను గుర్తెరిగి కూటమి ప్రభుత్వ పక్షాన ప్రజలు నిలవాలని కోరారు."2024 ఎన్నికల్లో ప్రజల ఆగ్రహానికి గురై కేవలం 11 సీట్లకే పరిమితమైనా వైసీపీ నేతల 'తాచుపాము' బుద్ధి మారకపోవడం రాష్ట్ర దౌర్భాగ్యం" అని రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధిపై, ముఖ్యంగా ప్రజా రాజధాని అమరావతిపై వైసీపీ విషప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయడమే లక్ష్యంగా వైసీపీ వ్యవహరిస్తోందని ఆరోపించారు."హెల్దీ-హ్యాపీ-వెల్తీ స్టేట్ అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంటే, రాష్ట్రంలో కనిపిస్తున్న ఆశాజనక వాతావరణాన్ని దెబ్బతీయడమే వైసీపీ పనిగా పెట్టుకుంది. ఒకప్పుడు ఇదే అసెంబ్లీలో అమరావతికి మనస్ఫూర్తిగా 'జై' కొట్టిన జగన్మోహన్ రెడ్డి, అధికారం రాగానే 'నై' అని మాట మార్చి రాష్ట్ర ప్రజలను దారుణంగా వంచించారు. ఐదేళ్ల పాటు రాజధాని లేకుండా చేసి ప్రజల కలలను విధ్వంసం చేశారు" అని పార్థసారథి మండిపడ్డారు.2019కి ముందు అమరావతే రాజధాని అని, తాను తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్నానని నమ్మబలికిన జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక తుగ్లక్ పాలనను తలపించేలా మూడు రాజధానుల నాటకం ఆడారని విమర్శించారు. రాజధాని కోసం 33 వేల ఎకరాలు త్యాగం చేసిన 29 వేల మంది రైతులను అవమానించారని, అమరావతిని ఎడారి, శ్మశానంతో పోల్చారని గుర్తుచేశారు. "సొంత అవసరాల కోసం వందల ఎకరాల్లో, వేల చదరపు అడుగుల ప్యాలెస్‌లు కట్టుకున్న నాయకులు, ఐదు కోట్ల ప్రజలకు రాజధాని అవసరమా అని ప్రశ్నించడం సిగ్గుచేటు. కులాల మధ్య చిచ్చు, ప్రాంతాల మధ్య విషం చిమ్ముతూ నీచ రాజకీయాలు చేయడం జగన్ రెడ్డికి అలవాటుగా మారింది" అని దుయ్యబట్టారు. అమరావతిపై ఇన్సైడర్ ట్రేడింగ్ అంటూ అసత్య ఆరోపణలు చేసి హైకోర్టు, సుప్రీంకోర్టుల చేత మొట్టికాయలు తిన్నా వైసీపీ నేతలకు బుద్ధి రాలేదని పార్థసారథి అన్నారు. "పీపీపీ విధానంలో రాష్ట్రానికి వచ్చే సంస్థలను 'మేం వస్తే అరెస్ట్ చేస్తాం' అని బెదిరించడం అత్యంత జుగుప్సాకరం. ఇది రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేసే కుట్ర కాదా?" అని ప్రశ్నించారు.

## చంద్రబాబు హింసా రాజకీయాలు.. మూల్యం చెల్లించక తప్పదు

పాల్పడతారా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. హింసారాజకీయాలకు పాల్పడుతున్న చంద్ర బాబు ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని, ఇలాంటి ఘటనలకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనారోగ్యంతో ఉన్న తన భార్యను చూడ్డానికి సాల్మన్ సొంత గ్రామానికి వెళ్తే ఇనుప రాడ్లతో కొట్టి దారుణ హత్యచేసి, సాల్మన్‌పైనే తప్పుడు ఫిర్యాదు చేయడం దారుణమని అన్నారు. ఇలాంటి దారుణాలు చేయడానికా మీరు అధికారంలోకి వచ్చిందా అంటూ మండిపడాడరు. ఈ ఘటన ముమ్మాటికీ వైయస్సార్‌సీపీని భయపెట్టడానికి, కట్టడిచేయడానికి మీరు, మీ పార్టీవారి ద్వారా, కొంతమంది పోలీసులు ద్వారా చేస్తున్న చేయిస్తున్న రాజకీయ హింసాత్మక దాడుల పరంపరలో భాగమేనని ఆరోపించారు.ఎమ్మెల్యే, పోలీసుల బెదిరింపులతో పిన్నెల్లి గ్రామం నుంచి వందలకొద్దీ వైయస్సార్ కార్యకర్తల కుటుంబాలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని వెల్లడించారు. పౌరులకు రక్షణ కల్పించడం, వారు స్వేచ్ఛగా తమ జీవితాలను గడిపేలా చూడ్డం మీ బాధ్యత కాదా? అంటూ నిలదీశారు.ముఖ్యమంత్రిగా ఉండి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఏది విత్తుతారో అదే రేపు పండుతుందన్నది ఎప్పుడూ మరిచిపోకూడదు. టీడీపీవారి చేతిలో హత్యకు గురైన సాల్మన్ కుటుంబానికి వైయస్సార్‌సీపీ అండగా ఉంటూ ఆదుకుంటుందని అన్నారు.పల్నాడు జిల్లా పిన్నెల్లిలో మందా సాల్మన్ అనే కార్యకర్త హత్య ఘటనకు నిరసనగా వైఎస్సార్‌సీపీ ఇవాళ రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు ఇచ్చింది. తాము విధించిన బహిష్కరణను అతిక్రమించి ఊరిలో అడుగు పెట్టాడని టీడీపీ గూండాలు కొందరు ఇనుప రాడ్లతో సాల్మన్‌ను కొట్టి తీవ్రంగా గాయపరిచారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లి సాల్మన్.. చివరకు కన్నుమూశారు. అయితే.. పిన్నెల్లిలో టీడీపీ దాష్టీకాన్ని ఎండగట్టేందుకు వైఎస్సార్‌సీపీ సిద్ధపడింది. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గురజాల పరిధిలో 7గురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు హత్యకు గురయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇలాంటి దారుణాలకు గానూ అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైఎస్సార్‌సీపీ సిద్ధపడింది. పార్టీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు రాజ్యాంగ రూపకర్త డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించనున్నాయి పార్టీ శ్రేణులు. కటించిన సంగతి తెలిసిందే. అంతేకాదు.. ఆ కుటుంబానికి పార్టీ తరపున రూ.5 లక్షల సాయం కూడా ప్రకటించారు. మరోవైపు..శుక్రవారం సాల్మన్ మృతదేహానికి పిన్నెల్లిలో అంత్యక్రియలు జరగకుండా టీడీపీ నేతలు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మృతదేహంతో వస్తున్న వాహనాన్ని పోలీసులతో కలిసి అడ్డుకున్నారు. వైఎస్సార్‌సీపీ నేతల రాక కారణంగానే తాము అడ్డుకుంటున్నట్లు పోలీసు బాహాటంగా ప్రకటించారు. దీంతో ఇరువర్గాల మధ్య కాసేపు వాగ్వాదం జరిగింది. ఆ సమయంలోనే మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వైఎస్ జగన్‌ను ఫోన్ చేసి మాట్లాడారు. అంత్యక్రియలను అడ్డుకుంటూ పోలీసులు వ్యవహరించిన తీరుపైనా ఆయన భగ్గుమన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే




నేరేడ్ మెట్, జనవరి 18:**(నేటి శుభోదయ):** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో వెంకటాపురం, నేరేడ్మెట్ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, మంజూరైన రేషన్ కార్డులను అందజేశారు. సీఎంఆర్ఎఫ్



కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థనలను పరిశీలించిన అనంతరం మొత్తం రూ.1,99,500లను మంజూరు చేయగా, ఆ మొత్తానికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే తన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. వెంకటాపురం డివిజన్‌కు చెందిన ఆదిలక్ష్మికి రూ.60,000, రామ్మోహన్‌రావుకు రూ.15,000 మంజూరయ్యాయి. నేరేడ్మెట్ డివిజన్‌కు చెందిన సాయినాథ్‌కు రూ.42,000, మరో సాయినాథ్‌కు రూ.22,500, శిరీషకు రూ.60,000 మంజూరు చేశారు. అదేవిధంగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రియాంక, స్వప్న, రాంబాయి, మాధవి, మంజులలకు మంజూరైన రేషన్ కార్డులను కూడా ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న తరుణంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య, కరంచంద్, అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంత్ రావు, మధుసూదన్ రెడ్డి, చిందం శ్రీనివాస్, రమేష్, రఘుపతి రెడ్డి, రవీందర్, జేకే సాయి గౌడ్, సుమన్ గౌడ్, నవీన్ రాజ్, అవినాష్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడు నుండి కడప వరకు సాగు మరియు త్రాగు నీరు అందించిన నందమూరి తారకరామారావు గారు



నేటి శుభోదయ - వెలుగోడు నంద్యాల స్టాఫ్ రిపోర్టర్ : శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌములు, కీర్తిశేషులు ఎన్టీ రామారావు 30 వర్ధంతి సందర్భంగా వెలుగోడు పట్టణంలోని ఎన్టీ ఆర్ రిజర్వాయర్ స్థూపం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. వెలుగోడు మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం , టిడిపి పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి ఎల్లాల కృష్ణుడు , మండల కార్యదర్శి రమణ, అమీర్ హంజా, టిడిపి నాయకులు హిదయత్ అలీ ఖాన్ మాట్లాడుతూ అటు సినీ రంగంలో ఇటు రాజకీయ రంగంలో మహోన్నత శక్తిగా నిలబడి, తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఏకైక వ్యక్తి మహనీయులు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అలాగే వెలుగోడు పట్టణంలో రిజర్వాయర్ నిర్మించినందువల్ల ఎన్నో వేల ఎకరాలు సాగు అవుతుండగా, ప్రజలకు తాగునీరు సమస్య లేకుండా చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు , పట్టణ నాయకులు, ఆసార్ వజీర్, మండ్ల శంకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రజి, ఇంతియాజ్, లింగమయ్య గౌడు, భాస్కర్ రెడ్డి, యతీష్, సయ్యద్, శ్రీను ,రమణ , నడిపి సామన్న, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

### జెండా ఊపి ప్రారంభించిన రెండో వార్డు మాజీ కౌన్సిలర్ బత్తుల గీత

నేటి శుభోదయ**(నేటి శుభోదయ):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో కాంగ్రెస్ నాయకులు బత్తుల గీతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు వార్డులోని వందలాది మంది కార్యకర్తలు ప్రైవేట్ బస్సులో తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో వార్డులోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు వెళ్లారు

## చందా నగర్ లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. యుగ పురుషుడుస్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతిని సుబ్బారావు, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చందానగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దగల శంకర్ నగర్ పార్కు నందు అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు డొక్కు వెంకటేశ్వరరావు, తిరుమల రావు , హరిబాబు, రాఘవరావు , భాస్కర రావు , బసవరాజు లక్ష్మణరావు గారు శ్రీనివాస రావు గారు ఇంకా అనేకమంది ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తలకి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని తెలుగుదేశం పార్టీ చందానగర్ డివిజన్ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## త్వరలో పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం?

హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలుగు రాష్ట్రాల్లో మహిళ లకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతోంది. అయితే, ఇప్పుడు ప్రభుత్వం పురుషులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేసే దిశగా అడుగులు వేస్తోంది. అందరికీ కాకపోయినా, ఒక ప్రత్యేక వర్గానికి చెందిన పురుషులకు ఈ లబ్ధి చేకూరనుంది. తెలంగాణలో 'మహాలక్ష్మి', ఆంధ్రప్రదేశ్‌లో 'స్త్రీ శక్తి' పథకాల ద్వారా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నా రు. ఇప్పుడు ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులైన పురుషులకు కూడా పూర్తి స్థాయిలో ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించాలని నిర్ణయించా యి. దీనివల్ల దివ్యాంగులైన పురుషులకు కూడా ఇకపై టికెట్ ఖర్చు ఉండదు. ప్రస్తుతం దివ్యాంగులకు బస్సు ఛార్జీల్లో 50 శాతం రాయితీ మాత్రమే ఉంది.త్వరలోనే ఈ 50 శాతం చెల్లింపును కూడా రద్దు చేసి, మహిళల తరహా లోనే దివ్యాంగులకు 100 శాతం ఉచిత ప్రయాణం కల్పించనున్నారు. రాష్ట్రంలో ఎంతమంది దివ్యాంగులు ఉన్నారు? దీనివల్ల ప్రభు త్వంపై పడే అదనపు భారం ఎంత? అనే అంశాలపై అధికారులు ఇప్పటికే నివేదిక సిద్ధం చేస్తున్నారు.

### తెలంగాణలోనూ పురుషులకు 'ఫ్రీ'బస్సు

దివ్యాంగులకు ఉచిత ప్రయాణం కల్పించే విషయంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే, తెలంగాణ వ్యాప్తంగా దివ్యాంగులైన పురుషులకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలులోకి రానుంది.

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండల కేంద్రమైన గోకవరం దేవి చౌక్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు గోకవరం మండలం టిడిపి అధ్యక్షులు పిల్ల చంటిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు హయాంలో రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పాముకు కోరల్లో విషం, విపక్షానికి ఒంటి నిండా విషమే

**మున్సిపల్ ఎన్నికల్లోనూ డిపాజిట్లు గల్లంతు కావాలి : మంత్రి పొంగులేటి**

**69 శాతం పంచాయతీల స్ఫూర్తితో పట్టణాల్లోనూ పాగా వేద్దాం**

**పేదవాడి పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం, విపక్షాల కారుకూతలు నమ్మొద్దు**

**మద్దులపల్లి వేదికగా రూ. 361.55 కోట్ల అభివృద్ధి పనులకు 'సీఎం రేవంత్ శ్రీకారం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: "పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది. కానీ పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల పాలు



చేసిన ఆ నాయకులకు ఒంటి నిండా విషమే ఉంది. వారు చేసిన పాపాలు బయటపడతాయనే భయంతో ప్రజా ప్రభుత్వంపై నిత్యం విషం కక్కుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం మద్దులపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన ఆయన, విపక్షాల తీరును ఎండగట్టారు.

### ప్రజా తీర్పుతో చెంప చెళ్లుమంది

అసెంబ్లీ, పార్లమెంటు, కంటోన్మెంట్ బై ఎలక్షన్లలో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌కు పట్టం కట్టారని పొంగులేటి గుర్తు చేశారు. "సెమీ ఫైనల్స్ అని కారుకూతలు కూస్తున్న చిచ్చర పిడుగులకు, టిల్లూలకు మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 69 శాతం గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకోవడం మా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన రెఫరెండం. ఇదే జోరు మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగాలి. ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లో ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి, కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### వృథా జలాలకు అడ్డుకట్ట, సాగుకు భరోసా

జిల్లా ప్రగతిలో సాగునీటి ప్రాజెక్టులు చారిత్రక మైలురాయిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. రూ. 162.54 కోట్లతో నిర్మించే



మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాల



ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు. రూ. 108.60 కోట్లతో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల, రూ. 45.50 కోట్లతో కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జిల్లా యువతకు, పేదలకు వరమని కొనియాడారు.

### కార్యకర్తలే నా బలం

తమను గెలిపించడానికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలను ప్రజాప్రతినిధుల స్థానంలో కూర్చోబెట్టే బాధ్యత తమదేనని మంత్రి భరోసా ఇచ్చారు. "మీ కష్టాన్ని నేను మరువను. పేదవాడికి భద్రత, భరోసా కల్పించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధి ఆగదు" అని స్పష్టం చేశారు.

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

- నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు
- 108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన
- 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 45 కోట్ల 50 లక్షలతో కూసుమంచి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన
- 25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం
- 19 కోట్ల 90 లక్షల 50 వేలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం
- ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి


**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు. పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం



మునిసిపాలిటీ పరిధిలో 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే 25 కోట్ల రూపాయలతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను, మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు. అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. సమాజంలో వైద్య రంగానికి అత్యంత విలువ ఉందని, ఆపద సమయంలో ప్రజలు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తారని, విధుల నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం చూపిన ప్రాణ నష్టం, ఒక కుటుంబం జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంటుందని, కాబట్టి విధి నిర్వహణలో వ్యక్తిగతంగా ఉన్న ఇబ్బందులు, సమస్యలను పక్కన పెట్టాలని అన్నారు. విధుల నిర్వహణలో బాధ్యతతో నర్సులు పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా బీఎస్సి నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దక్కాయని, నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వైద్య రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా పర్యటనలో అక్కడ లక్షలాదిగా నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. జపాన్ లో ఏజింగ్ సమస్య వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన నర్సింగ్ విద్యార్థులకు అక్కడ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువ జీతభత్యాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. మన విద్యార్థులకు అక్కడి భాష, సంస్కృతి నేర్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు



మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని, నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి నర్సింగ్ కళాశాల నిర్మించామని, ఇక్కడ చదివే విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ మంచి సదుపాయాలతో నిర్మించడం జరిగిందని , దీనికి సహకరించిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం లకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మంచి నర్సింగ్ కళాశాల భవనం అందించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో వైద్య రంగంలో రోగులకు మంచి సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# బ్రిటిష్ కంటే బీజేపీ పార్టీ ప్రమాదకరం’

## సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: నరేంద్ర మోడీ అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టాలి బ్రిటిష్ కంటే బీజేపీ ప్రమాదకరమని, బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అందరం ఏకమవుదామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ ) శతజయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 100 ఏళ్ల చరిత్ర గలిగిన కాంగ్రెస్, సీపీఐ పోరాటాల వల్లనే అనేక హక్కులు సాధించగలిగామని తెలిపారు. బ్రిటిష్ ఉద్యమంలో రెండు పార్టీల పోరాటాలతోనే స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామన్నారు. వచ్చిన స్వాతంత్ర్యంలో ప్రధాన నరేంద్ర మోడీ అనేక విధానాలు తీసుకొచ్చి ప్రతి ఒక్కరి హక్కులను కాల రాస్తున్నారన్నారు.

### జమీందారుల నుంచి వేల ఎకరాలను పంచిపెట్టారు

దున్నేవాడిదే భూమి అనే నినాదంతోనే ఇందిరాగాంధీ అగ్రికల్చర్ తీసుకొచ్చి జమీందారుల నుంచి వేల ఎకరాలను పంచిపెట్టారని గుర్తు చేశారు. రైతు పండించిన ధరలను గిట్టుబాటు రావటం లేదని కమ్యూనిస్టులు చేసిన పోరాటాలతోనే కాంగ్రెస్ పార్టీ రైతు చట్టాలను శాసనం తీసుకొచ్చి దళారి వ్యవస్థను అడ్డుకట్ట వేయడం జరిగిందన్నారు. బీజేపీ పార్టీకి ఖమ్మం జిల్లాలో స్థానం లేదు. అందుకే మిత్రులారా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ చేయబోయే పోరాటం భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా మీరందరూ కలిసి రండి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేద్దాం మనస్ఫూర్తిగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామంటూ సీఎం మాట్లాడారు.

# ఆల్ ఖైర్ సొసైటీ సౌజన్యంతో బుద్వేల్ లో ఉచిత మెగా వైద్య శిభిరం

## గోల్డెన్ హెూమ్స్ దవలపర్స్ నిర్వాహకులు సుజాత్ పటేల్.



రాజేంద్రనగర్,జనవరి18(నేటి శుభోదయ):సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉం డాలని ఆల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో బస్తీలు,కాలనీలలో ఉచిత మెగా వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని గోల్డెన్ హెూమ్స్ దవలపర్స్ నిర్వాహకులు సుజాత్ పటేల్ అన్నారు.ఆదివారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లీం మైనారిటీ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిభిరాన్ని ప్రారంభించిన సుజాత్ పటేల్ మాట్లాడుతూ..చిన్న పిల్లలు,పెద్దలు,మహిళలకు కావాల్సిన అన్ని రకాల వైద్య సేవలను ఉచితంగా అందజేసిన ముస్లీం మైనారిటీ హాస్పిటల్స్ డాక్టర్లకు,ఆల్ ఖైర్ సోసైటీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.బీపీ,షుగర్,కంటి పరీక్షలతో పాటు చిన్న పిల్లలకు వచ్చే సమస్యలు, మహిళలు ఎదుర్కొంటున్న ఆనారోగ్య పరిస్థితులు, అనేమియా,విటమిన్ లోపాల గురించి డాక్టర్లు ఎంతో చక్కగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం బుద్వేల్ ప్రాంత ప్రజలకు శుభ పరిణామం అన్నారు.ఆల్ ఖైర్ సొసైటీ ప్రతినిధులు అబ్దుల్ రఫీక్,వికార్ అహ్మద్,రషీద్ సిద్దిఖీ,ఆబేద్ బేగ్, షమీమ్ అహ్మద్ లు మాట్లాడుతూ..చాదర్ ఘాట్,పహడీషరీఫ్ ప్రాంతాలలో గల ముస్లీం మైనారిటీ హాస్పిటల్స్ సహకారంతో నగరంలోని అనేక ప్రాంతాలలో పేద,మధ్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య శిభిరాలను నిర్వహించి వారికి ఆరోగ్య పరీక్షలు చేయించి మందులను పంపిణీ చేస్తు న్నామన్నారు.అవసరమైన వారికి తక్కువ ధరకే కంటి అద్దాల పంపిణీ,శస్త్ర చికిత్సలు,వివిధ రకాల ఆరోగ్య సేవలను అందిస్తున్నామన్నారు.ఈ శిబిరంలో డాక్టర్ యూషురా సిద్ధిఖీ,డాక్టర్ షబనా అంజుమ్,డాక్టర్ పావని,డాక్టర్ సిద్ధిఖీ శేరిఫ్ లు ప్రజలను పరీక్షించి మందులను అందజేశారు.ఈ వైద్య శిబిరాన్ని క్యాంపు ఇంచార్జి బద్రున్నీసా దగ్గరుండి పర్యవేక్షించారు కార్యక్రమంలో బుద్వేల్ కుసుమ హరనాధ బాబా మందిరం చైర్మన్ కె.శ్రీనివాస్ గౌడ్,బుద్వేల్ కు చెందిన పుంజాల శ్రీనివాస్ గౌడ్,బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

## ఖమ్మం జిల్లాకు భారీ ఇండస్ట్రియల్ పార్కును కేటాయించాలి

## పాలేరు బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సర్పంచ్ ఎన్నికల్లో 85 శాతం కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించుకొని రాష్ట్రానికి ఖమ్మం జిల్లా తలమానికంగా నిలిచింది రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలిసి జిల్లాలో సాగునీటి పారుదల, విద్య, ఆరోగ్యానికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే జేఎన్టీయూ విశ్వవిద్యాలయం బ్రాంచ్, నర్సింగ్ కళాశాల, సాగునీటిపారుదలలో భాగంగా మున్నేరును పాలేరుకు లింక్ చేయడం వంటి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఖమ్మం జిల్లాలో చదువుకున్న నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారికి ఉద్యోగాలు కల్పించడమే మిగిలింది భారీ పరిశ్రమలు జిల్లాకు వస్తేనే ఇది సాధ్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లాకు భారీ ఇండస్ట్రియల్ పార్కును కేటాయించాలని దాంతోపాటు ముఖ్యమైన ప్రాజెక్టులను జిల్లాకు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిప్యూటీ సీఎం కోరారు.

# వెంపటి రంగారావుకి ఘన నివాళులర్పించిన పులిపాటి ప్రసాద్



వైరానేటి శుభోదయ.: కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు వెంపటి రంగారావు సంవత్సరీకం సందర్భంగా వారి ఇంటి వద్ద రంగారావు చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసిన మంచి వ్యక్తి రంగారావు అని రంగారావు లేని లోటు తీర్చలేనిదని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి గ్రంధి ప్రవీణ్ కుమార్పులిపాటి విద్యాసంస్థల చైర్మన్ పులిపాటి ప్రసాద్, బిజెపి పట్టణనాయకులుమృత్యుంజయరావు సుబ్బారావు ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారి భద్రయ్య వాసవి క్లబ్ జోన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వాసవి క్లబ్ జిల్లా అధికారి పెనుగొండ ఉపేంద్రరావు మైలవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొని కీర్తిశేషులు వెంపటి రంగారావు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులైన గాయత్రి కుమార్తె నవ్యకు మనోధైర్యాన్ని కల్పించారు

# ఖరీదైన వైద్య పరీక్షలు నిర్వహించటం అభినందనీయం..

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

వైరా నేటి శుభోదయ: ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు అనూహ్య స్పందన... ఉచిత పరీక్షలకు 300 మంది హాజరు.. ఖరీదైన వైద్య పరీక్షలు వైరా నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తీసుకొని రావటం ఎంతో అభినందనీయమని, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరిని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అభినందించారు..






వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొల్లి ఫౌండేషన్,టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఆదివారం అనూహ్యస్పందన లభించింది.. 300 మంది ప్రజలు ఈ ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు.. వైరా పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఉచిత పరీక్షలకు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వాహకులు టీం విమలాకర్, ఫౌండేషన్ కొల్లి పౌండేషన్ వారిని అభినందించారు.. అంతేకాకుండా వైరా ఎమ్మెల్యే తాను సైతం పరీక్షలు చేయించుకున్నారు.. కార్పొరేట్ వైద్య పరీక్షలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించటం.. పేద ప్రజల ఆరోగ్యంపై ఆ ఫౌండేషన్ లకు వున్నా అపారమైన ప్రేమ అభిమానాలకు తార్కానంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు.. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ఈ కార్యక్రమం నిర్వహణ భారంగా భావించకుండా.. ఎంతో అంకితభావంతో కృషి చేయడం పట్ల సమాజ సేవ పై వారికున్న చిత్తశుద్ధిని చాటి చెప్పిందన్నారు.. ఈ ఉచిత వైద్య శిబిరంలో జీర్ణ వ్యవస్థకు సంబంధించి అల్ట్రా సౌండ్ అబ్డోమెన్ యు జి ఐ ఎండోస్కోపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, ప్రోక్టోస్కోపి, ఫైబ్రో స్కాన్,2డి ఎకో, సి బి పి, సీరమ్ క్రియాటినిన్, ఆర్ బి ఎస్,లిపిడ్ ప్రొఫైల్ హెచ్ బి ఎస్ ఏ జి హెచ్ సి వి టెస్టులను ఉచితంగా చేయటం జరిగింది.. . ఉదయం 7:30 గంటల నుండి 11:00 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా కొన్ని ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో ప్రస్తుతం వైద్యం పేదవారికి అందని ద్రాక్షగా మిగిలిందని.. పేద మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యలుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు....ఈ కార్యక్రమంలో కొల్లి పౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి, డాక్టర్ విమలాకర్ రెడ్డి, డాక్టర్ గౌరంగ్ ష్రాఫ్, డాక్టర్ రాజు ముషమ్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ జయంత్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ గోపాల్, తేజ, గిరి, రాజేష్, సందీప్, లోహిత్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర మార్కుపేడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ బత్తుల గీత పొదిల హరినాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్ల గంగారావు, సూతకాని జైపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వైరా ఎస్సై పుష్పాల రామారావు, నందిగామ మనోహర్ గూగులోతు రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు..




# మహా రాష్ట్ర కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి విజయం పట్ల హర్షం..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మహారాష్ట్రలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి తన సత్తా చాటింది దానికి గాను భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఆకాంక్షిస్తూ మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మక్త మహి బూబ్ పేట్ లోని ప్రజయ్ షెల్టర్ కాలనీ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు కే రాఘవేంద్రరావు, మనోహర్, కుమారస్వామి, గుండె గణేష్ ముదిరాజ్ ,పట్టాభిరామ్, కిరణ్ రెడ్డి ,రవి గౌడ్, శివారెడ్డి, పి నాగులు, జి మల్లేష్, వెంకట్ రెడ్డి, రెడ్డమ్మ, వినోద్ యాదవ్, రామకృష్ణారెడ్డి , వెంకట్, దత్తు యాదవ్ ప్రధాన కార్యదర్శులు జాజీరావు శీను, కోడెల ప్రసాద్ ,బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల మన్యం, ప్రజయ్ షెల్టర్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి శంకరాచారి , ఉపాధ్యక్షురాలు జయమ్మ, ట్రెజరర్ విజయ్ కుమార్ సెక్రెటరీ సుబ్బరాయుడు, టి డేవిడ్, ప్రసన్న, రాము, శ్రీధర్, సోను, భవాని శంకర్, దుర్గేష్ అభిషేక్, శ్రీను, నవీన్ యాదవ్, మరియు మహిళా కార్యకర్తలు వాటి కార్యకర్తలు మొదలగున వారు పాల్గొనడం జరిగింది.

# కూడవెల్లి జన్మస్థలం చేబర్తి పెద్ద చెరువులో ప్రత్యేక పూజలు



గజ్వేల్ నియోజకవర్గం 18 జనవరి 2026 : నేటి శుభోదయ: మాఘ అమావాస్యను పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో కూడవెల్లి వాగు జన్మస్థలం చేబర్తి పెద్ద చెరువు వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ తల్లికి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు టీచర్ యాదగిరి ,చిన్ని కృష్ణ, గుడాల శేఖర్ గుప్తా మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ చెరువు, పరిసర గ్రామాల వ్యవసాయానికి జీవనాడిగా నిలుస్తున్న కూడవెల్లి వాగుకు జన్మస్థలంగా ఉండటం మన గ్రామానికి గర్వకారణం అన్నారు.కూడవెల్లి వాగు కేవలం ఒక జలవనరు మాత్రమే కాకుండా, చేబర్తి గ్రామంతో పాటు పరిసర మండలాల ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేసిన చారిత్రక వారసత్వమని తెలిపారు. ఇటువంటి విశిష్టత కలిగిన చేబర్తి పెద్ద చెరువును ప్రభుత్వం పర్యాటక ప్రాంతంగా గుర్తించి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో గ్రామాభివృద్ధి, జల వనరుల పరిరక్షణపై హామీలు ఇస్తున్నారని, అయితే చారిత్రక ప్రాధాన్యం ఉన్న కూడవెల్లి వాగు జన్మస్థల అభివృద్ధిపై ఇప్పటికీ స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. చెరువుల అభివృద్ధి, పర్యాటక ప్రోత్సాహం పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, నిజంగా చరిత్ర కలిగిన జలాశయాలను నిర్లక్ష్యం చేయడం రాజకీయ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. కూడవెల్లి వాగు జన్మస్థలాన్ని అభివృద్ధి చేస్తే, పర్యాటకంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని, గ్రామ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు లింగని కనకయ్య, సీనియర్ నాయకులు పోయిల మల్లేశం, ఆంజనేయులు, సత్యం, ఈశ్వర్, దయాకర్, కృష్ణ, తోట ఆంజనేయులు, తోట బాలకృష్ణ, కీర్తి రాంబాబు, బొమ్మని నరేష్, లింగని మహేష్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# సాయి నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ యం. అశోక్ కుమార్ ని సన్మానించిన ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య




నేటి శుభోదయ హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికైన నూతన సర్పంచులను కురుమ ప్రజా ప్రతినిధులను తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యం లో హైదరాబాదులో సన్మానం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలంగాణ ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేష్ హాజరు అయ్యారు. సమావేశ ప్రాంగణంలో డాక్టర్ ఎం. అశోక్ కుమార్ ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని బిర్లా ఐలయ్య ప్రారంభించారు. సమావేశంలో పాల్గొన్న నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, అందరూ బీపీ, మరియు షుగర్, కంటి పరీక్షలను చేయించుకున్నారు. గ్రామాల ప్రజలకు ప్రతి నిత్యం అందుబాటులో ఉంటాను అని డాక్టర్ ఎం. అశోక్ కుమార్ తెలిపారు. ఎవరికైనా కిడ్నీ మరియు ఎముకలు, దయాబెటిస్ సమస్యలు ఉంటే సైదాబాద్ లోని సాయి నర్సింగ్ హెూమ్ లో తమను సంప్రదించవలసింది గా డాక్టర్ ఎం. శంకర్ ఆనంద్, మరియు డాక్టర్ ఎం. శృతి అందుబాటు లో ఉంటామని తెలిపారు. సర్పంచులు వారి గ్రామాలలో ఉచిత ఆరోగ్య శిబిరాలకు తమను సంప్రదించాలని కోరారు.


# తెలుగుదేశం పార్టీ సృష్టికర్త ఎన్టీ రామారావుకు ఘన నివాళులు

## మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో

## ఇందుకూరుపేటలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



నేటి శుభోదయ దేవీపట్నం జనవరి 18: రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే మీరియాల శిరీష దేవి ఆదేశాలతో మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక వ్యవస్థ అని అభివర్ణించారు. కిలో బియ్యం రూ. 2కే అందించడం, పేదలకు పక్కా ఇళ్లు నిర్మించడం, పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకురావడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు ఆయనకే సాధ్యమయ్యాయని అన్నారు. 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని స్థాపించిన ఎన్టీఆర్ దేశంలోనే ‘మొట్టమొదటి ఘనత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో,సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి కారం పోశమ్మ, గండి పోచమ్మ ఆలయ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగాధర్, సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు , మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు , మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు సోదే వెంకన్న దొర, బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు, తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పేరుగాని ఏసుబాబు, సీనియర్ నాయకులు రేలంగి రాంబాబు, సీనియర్ నాయకులు మట్ట నరసింహమూర్తి, సొసైటీ డైరెక్టర్ కాళ్ళ సత్యం రాజు, ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి కుటుంబ రెడ్డి, బూరుగు చిన్ని, పుట్టపల్లి మల్లేశ్వరరావు, పాతాళ వీర పండు, రాజారెడ్డి, కొణతల చిట్టిబాబు, ఈత శివాజీ, కామిశెట్టి శ్రీనివాస్, సత్తిబాబు, చిక్కల బూరయ్య , జోగి కాసు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# మహానుభావుడు నందమూరి తారక రామారావు

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి - రాందాస్ నాయక్

## వైరా లో ఘనంగాఎన్టీఆర్ వర్ధంతి



నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ ఆఫీసు కార్యాలయంలో వైరా మండల అధ్యక్షులు కిలారి సురేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ హాజరై చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని దశ దిశల వ్యాపింపజేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని బడుగు బలహీన వర్గాల కోసం అహర్నసులు కృషి చేసి పేద ప్రజల మనల్ని పొందిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ మరువలేవని పేద ప్రజల ఆశాజ్యోతి ఎన్టీ రామారావు అని అన్నారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలుపరిచిన ఏకైక వ్యక్తి భారతదేశం లోనే లేదని ఎన్టీఆర్ ఆశయాలను ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలోని వైరా మండల కార్యదర్శి గాలి రామకృష్ణ మరియు వైరా పట్టణ అధ్యక్షులు బొల్లెపల్లి శ్రీనివాసరావు గద్ద నాగేశ్వరావు వైరా నియోజకవర్గ మాజీ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు సీనియర్ నాయకులుమోతుకూరివెంకటేశ్వరావుమందలపూడి మధుసూదన్ రావు పట్టణ ఉపాధ్యక్షులు అర్జున్ రావు ఎస్సీ సెల్ నాయకుడు తమ్మి సతీష్ మాజీ పట్టణ అధ్యక్షులు ప్రతీపు సేవా కాంతారావు బీసీ సెల్ నాయకులు కోట దాసుతెలియజేసి మహిళ అధ్యక్షురాలు కాటకూర భారతి కొండబోలు లింగమ్మ సభ్యులు సేవా కట్టా రాణి కట్టా నరసరావు మండల ఉపాధ్యక్షులు రుద్రాక్షల ఉదయ్ కుమర్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ బత్తుల గీత మరియువివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై ఎన్టీఆర్ కి ఘనంగా నివాళులు అర్పించారు



# తెలంగాణ రుచులకు రేవంత్ ఫిదా

## క్రీడాకారులకు మేము ఎప్పుడు అండగా ఉంటాం

### మోడీ జయమ్మ కృష్ణయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 18:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పోరండ్ల గ్రామంలో.. గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కృష్ణయ్య ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది.. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... క్రీడలు ఆయా ప్రాంతాలకు ఎంతో గౌరవాన్ని వన్నెను చేకూర్చుతాయని ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని తెలియజేశారు 18-01-26 నుండి 21-01-26 వరకు యొక్క క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నట్టుగా తెలియజేస్తూ గెలుపొందిన వారికి మంచి బహుమతులు ఇవ్వబోతున్నట్టుగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్. వార్డు సభ్యులు. గ్రామ పెద్దలు యువకులు , పెద్ద సంఖ్యలో ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## క్రీడల కోసం కృషి, చదువుకు ప్రోత్సాహం

### - సర్పంచ్ వేణుగోపాల్ చారి

### భవిష్యత్తుకి పునాది: క్రీడలకూ చదువుకూ సర్పంచ్ మద్దతు



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట్ మండలం సంగెం గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ కోసం గన్నోజు వేణుగోపాల్ చారి ఆర్థిక సహాయం అందించారు. సర్పంచ్ చారిను ఆర్థిక సహాయం కోసం అడిగిన వెంటనే, స్థానిక నాయకుల ద్వారా నగదును అందజేయడం పట్ల గ్రామస్థులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ చారి భవిష్యత్తులో కూడా తన సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు. క్రీడలతోపాటు చదువు ముఖ్యమని, విద్య ద్వారా భవిష్యత్తులో విజయాలు సాధించవచ్చని గుర్తు చేశారు. పేద విద్యార్థులకు చదువులో ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఉంటే, సమస్య పరిష్కారం కోసం ఎల్లప్పుడూ సహాయం చేయమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ షకీల్, వార్డు సభ్యులు సలీమ్, యువకులు అమర్, మహేందర్, వహీద్ మన్సూర్, రాజు, వంశీ, పురుషోత్తం, అనిల్, శ్రీశైలం, మహిపాల్, గౌస్ తదితరులు పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

## ప్రజలకు, అధికారులకు వారధి పత్రిక




**(నేటి శుభోదయ):** ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి , వారి సమస్యలను పరిష్కరించుటకు వారధి లా పత్రికలు పనిచేస్తాయని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. వెలుగోడు పట్టణం లోని టిడిపి కార్యాలయం వద్ద ఆదివారం నేటి శుభోదయ పత్రిక నంద్యాల జిల్లా స్టాఫర్ ఎల్ల నాగేంద్ర ఆధ్వర్యంలో క్యాలెండర్ ను నాయకులు ఆవిష్కరించారించారు. నిజాలను నిర్భయంగా వ్రాసినప్పుడే విలేకరి అందరి మన్నన లను పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమం లో రఘుస్వామిరెడ్డి , హిదాయత్ అలీఖాన్,మద్దెల శంకరరెడ్డి, అమిర్ హంజ, సూర్యనారాయణ, టాప్ అయూబ్ , శంకర రెడ్డి, తెలుగు మధు, శ్రీనివాసులు, తెలుగు రమణ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ ఎల్లమ్మ దేవాలయం వద్ద సిసి రోడ్డు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం 18 జనవరి 2026 : నేటి శుభోదయ: గజ్వేల్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ టీ లోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గజ్వేల్ మున్సిపల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న సంగతి ప్రజలకు తెలుసని దేశంలో ఎక్కడ ప్రవేశపెట్టని సన్న బియ్యం పథకం అమలు చేస్తూ పేదలకు ఆకలి తీరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు లింగంగారి రాజా గౌడ్, గణేష్ గౌడ్, పంజాల లింగం గౌడ్, జంగం రమేష్ గౌడ్, నక్క రాములు గౌడ్, దిలాల్ పూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గజ్వేల్ పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య ప్రకాష్ జ్యోతి దంపతులను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి

### శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందజేత



గజ్వేల్ నియోజకవర్గం 18 జనవరి 2026 : నేటి శుభోదయ: శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక ప్రముఖ వ్యాపారవేత్త కాచం సూర్యప్రకాశ్ జ్యోతి దంపతులకు అందజేసి ఘనంగా సన్మానించిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, మరియు అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1-02-2026 తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు

ఖమ్మం, నేటి శుభోదయ ::: అచ్చమైన తెలంగాణ ఇంటి వంటల రుచులు, ఆత్మీయ ఆతిథ్యం, సంప్రదాయ పరిమళం, ఇవన్నీ కలిసిన ప్రత్యేక విందు ఖమ్మంలో జరిగింది. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఘనమైన తెలంగాణ వంటకాల విందు ఏర్పాటు చేశారు.

### సీఎం ఫిదా

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ విందులో స్వచ్ఛమైన తెలంగాణ రుచికి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. "భోజనం అదిరింది. ఆతిథ్యం మెరిసింది" అన్నట్టుగా సాగిన ఈ విందులో తెలంగాణ నేటివిటీ ప్రతి వంటకంలో ఉట్టిపడింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, సహచర మంత్రులు, ఇతర ముఖ్యులు విందుకు హాజరయ్యారు. ఇది పక్కా తెలంగాణ ఇంటి వంట రుచి అని పేర్కొన్నారు. తెలంగాణ స్టైల్లో వండిన ఘాటైన నాటుకోడి పులుసు, నోరూరించే రొయ్యల ఇగురు, చేపల కూర, అదిరిపోయే మటన్ ఫ్రై,ప్రత్యేక రుచితో చేసిన మటన్ కీమా రుచి చూసిన సీఎం వాటిని ఇష్టంగా ఆరగించారు. దాదాపుగా 17 రకాల నోరూరించే వంటకాలతో సీఎంకు రాజభోజనం వడ్డించారు.

### వంటింటిని పర్యవేక్షించిన మంత్రి సతీమణి మాధురి

ఈ విందులో మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ప్రతి వంటకం సంప్రదాయ రుచులు తగ్గకుండా ఉండేలా స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు.

### మాంసాహారం శాఖాహారం రెండూ విశేషమే

మాంసాహారంతో పాటు వేడివేడి జొన్న రొట్టెలు, రుచికరమైన వెజ్ పలావ్, క్యారెట్--కొబ్బరి ఇగురు, పచ్చిమిర్చి పచ్చడి వంటి శాఖాహార వంటకాలు కూడా సీఎంను విశేషంగా ఆకట్టుకున్నాయి.



### శాలువా సత్కారం, హస్తకళా బహుమతి

భోజనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, హస్తకళా పెయింటింగ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బహూకరించారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకధారి ఎన్టీఆర్‌కు నివాళులు-ఈ పద్మారావు కాపు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరంజనవరి19:): కారణజన్ముడు,



యుగపురుషుడు,పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాము.సినీ వినీల ఆకాశంలో ధృవతారగా వెలిగి,రాజకీయ రంగంలో అజేయుడిగా నిలిచిన అన్న ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన మహానేత. కిలో రెండు రూపాయల బియ్యం పథకం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రాయలసీమకు సాగు--తాగునీటి ప్రాజెక్టులు వంటి అనితరసాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన నాయకుడు ఎన్టీఆర్. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన ఆశయాలు నేటికీ ప్రజలకు మార్గదర్శకం. అన్న ఎన్టీఆర్ వేసిన బాట అనుసరణీయం, ఆయన సేవలు చిరస్మరణీయం.-- పద్మారావు కాపు

## వృద్ధులకు అన్నదానం



నేటి శుభోదయ - వెలుగోడు నంద్యాల స్టాఫర్: ఎన్టీ ఆర్ వర్ధంతి సందర్భంగా వెలుగోడు గ్రామములో చైతన్య కళాభారతి స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమం కు వెలుగోడు తెలుగుదేశ పార్టీ పట్టణ అధ్యక్షుడు రసూల్, వెలుగోడు క్లస్టర్ ఇంచార్జి ఖలీల్ , అమీర్ అంజా కార్యకర్తలు స్వీట్లు, అరటి పండ్లు మరియు భోజన సదుపాయము ఆశ్రమంలో ఉన్న వృద్ధు లందరికీ కల్పించారు. చైతన్య కళాభారతి అధ్యక్షుడు విజయభాస్కర్ ధన్యవాదము తెలిపారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి మరియు శ్రీనివాస గౌడ్ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి





యాడికి జనవరి 18 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రమైన యాడికి నందు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.డి.పి. మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ ఆ మహనీయుడు సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు,తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు. కిలో రెండు రూపాయల బియ్యం,సామాజిక భద్రతా పింఛన్లు,పక్కా ఇళ్ల నిర్మాణం,రైతుకు విద్యుత్,మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు,తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం. అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, బి.సి.సెల్ అధ్యక్షుడు తిరంపురం రంపురం నీలకంఠ,మాజీ ఎం.పీ.పీ.వేలూరి రంగయ్య,సీనియర్ నాయకులు గొర్తిరుద్రమ నాయుడు,మాదాల అనిల్ కుమార్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పరిమి శ్రీహరి,పరిమిచరణ్, మధురాజ్, బొట్టుశేఖర్, నెట్టికంటయ్య,రాజశేఖర్, చిట్టి బాబు,దాసరి రామచంద్ర,సుభహాన్, విశ్వనాథ్,సెల్ పాయింట్ చాంద్ బాషా, కోటవీధి సెక్షు,రహంతుల్లా,ఫైబర్ చందు, ఫిరోజ్ బాషా,హాజీ పీరా,మహమ్మద్ రఫీ, తెల్లాకుల కేశవ, నంద్యాల రంగస్వామి, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు,జె.సి. అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో చాటిచెప్పిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ : నవీన్ యాదవ్




నేటి శుభోదయ జూబ్లీహిల్స్ జనవరి 18 : ఎన్టీఆర్ గొప్ప నటుడే కాదు తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో చాటిచెప్పిన గొప్ప మహనీయుడు అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ అన్నారు. ఆదివారం ఎర్రగడ్డ డివిజన్ మోతీనగర్ కూడలిలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు..అనంతరం నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ కేవలం గొప్ప నటుడే కాకుండా తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో చాటిచెప్పిన అసాధారణ వ్యక్తి అని కొనియాడారు. పురాణ పాత్రలకు ప్రాణం పోసి తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని, రాజకీయాల్లోకి వచ్చి పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకున్న మహానాయకుడని అన్నారు. ఈ కార్యక్రమం లో అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు..

## దశ దిశ కర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా వైరా మండలం నియోజకవర్గ కొంజర్ల మండలం సీతారాంపురం గ్రామంలో ఇటీవల మరణించిన దొబ్బల లలిత దశ దిశ కర్మ కార్యక్రమం ఆదివారం ఖమ్మం ఖానాపురం లో జరిగింది. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారుఅబశ్రీశ్రీ. ఈ కార్యక్రమంలో డిపిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, ఆర్టిఏ నెంబర్ గజ్జల వెంకన్న, బాలాజీ నాయక్, జెర్రిపోతుల అంజలి, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,



స్వరూప, బిక్కసాని శ్రీకాళ రెడ్డి, గన్నోజు గోవిందమ్మ, చంద్రిక, ధనలక్ష్మి, లక్ష్మి, వేజెండ్ల సాయి కుమార్, మూడు ముంతల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే




జూబ్లీహిల్స్ జనవరి 18 (నేటి శుభోదయ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ భూమి పూజ నిర్వహించినారు. ఎర్రగడ్డ డివిజన్, నటరాజ్ నగర్ లో రూ.15 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న (సీవరేజ్) పనులు, రూ.86 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నీ ఒక నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, ప్రజలకు అందాల్సిన మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వం ద్వారా నెరవేరేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రతి డివిజన్ కి న్యాయం జరిగేలా అభివృద్ధి పనులు చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలి..

### సిహెచ్ యాదయ్య

### మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సిహెచ్ యాదయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 18:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన.. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాట్లాడుతూ... మంత్రాలయంలోని రాఘవేంద్ర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగిందని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజల పట్ల ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నట్టుగా తెలియజేశారు.. జడ్పిటిసి ఎంపిటిసి స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ నాయకులు అందరూ సిద్ధం కావాలని ఈ యొక్క సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది

## రోడ్డు భద్రతా నియమాల పై చింతూరు పోలీస్ అవగాహన





చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): రోడ్డు భద్రతా నియమాల పై అవగాహన లో భాగంగా చింతూరు పోలీస్ స్టేషన్ ఎదుట ఆదివారం చింతూరు సిఐ సిహెచ్. గోపాలకృష్ణ ,ఎస్ఐ పి. రమేష్ తన సిబ్బందితో కలిసి,రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ లో భాగంగా మోటర్ వాహనాలపై ప్రయాణిస్తున్న ప్రయాణికులకు రోడ్డు భద్రత నియమాలు మరియు వాహన ఇన్సూరెన్స్,ఫిట్నెస్ సర్టిఫికెట్లు మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు సెల్ఫోన్ డ్రైవ్ చేయరాదని, ట్రిపుల్ రైడ్ ప్రయాణించరాదని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న వాహనదారులను ప్రశంసించి గులాబీ పువ్వు ఇచ్చి సత్కరించారు.

# మున్సిపాలిటీకి ప్రగతి కాంతులు..

### రూ.2.90 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు..

### షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 18: షాద్నగర్ మున్సిపాలిటీలకు ప్రగతి వెలుగులు తెచ్చేందుకు రూ.2.90 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఆదివారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం మంజూరైన నిధులతో పట్టణంలోని ఒకటవ వార్డులో రూ. 42 లక్షలతో రెండు సిసి రోడ్లు, రెండవ వార్డులో రూ. లక్షతో కాలువ నిర్మాణం, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మీదుగా సిసి రోడ్డు, 9వ వార్డులో 35 లక్షలతో సిసి రోడ్డు, పదో వార్డులో 15 లక్షలతో మరో సిసి రోడ్డు, 14 18 వార్డుల్లో 31 లక్షలతో రెండు సిసి రోడ్లు, 22వ వార్డులో పది లక్షలతో మరో సిసి రోడ్డు, 27వ వార్డులో ఏడు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి వెంటనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబాయ్, అగునూరు విశ్వం, రఘు నాయక్, అగునూరు బస్వం, అందే మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# మద్యం తాగి వాహనాలు నడపొద్దు

### కొత్తూరు సీఐ నర్సయ్య

### కొత్తూరులో రోడ్డు భద్రత వార్షికోత్సవాలు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 18: వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కొత్తూరు సీఐ నర్సయ్య అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలోని కూరగాయల మార్కెట్లో,మెయిన్ రోడ్డుపై సిబ్బందితో వాహనదారులకు పలు అంశాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ నర్సయ్య మాట్లాడుతూ..డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు.డ్రైవింగ్ చేసేవారికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు వాహనం పత్రాలు ఉండాలని సూచించారు.అతివేగంగా వాహనం నడపవద్దని రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ఇక మీదట వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించమని హెల్మెట్ ధరిస్తామని అత్యధికంగా నడపమని ప్రతిజ్ఞ చేశారు. ఒకవేళ మద్యం తాగి వాహనం నడిపినట్లయితే ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉంటుందని కాబట్టి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలు జాగ్రత్తగా నడపాలని కొత్తూరు సీఐ నర్సయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ సృష్టికర్త ఎన్టీ రామారావుకు ఘన నివాళులు

### మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో

### ఇందుకూరుపేటలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



నేటి శుభోదయం దేవీపట్నం జనవరి 18: రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే మీరియాల శిరీష దేవి ఆదేశాలతో మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల




అధ్యక్షులు వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక వ్యక్తి కాదని, ఒక వ్యవస్థ అని అభివర్ణించారు. కిలో బియ్యం రూ. 2కే అందించడం, పేదలకు పక్కా ఇళ్లు నిర్మించడం, పటేల్-పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకురావడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు ఆయనకే సాధ్యమయ్యాయని అన్నారు. 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని స్థాపించిన ఎన్టీఆర్ దేశంలోనే 'మొట్టమొదటి ఘనత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో,సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు, క్లస్టర్ ఇంచార్జ్ ముచ్చు వీర వెంకట సత్యనారాయణ, అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి కారం పోశమ్మ, గండి పోచమ్మ ఆలయ చైర్మన్ మలుగుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగాధర్, సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు , మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు , మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నల రాంబాబు, ఎస్టీ సెల్ అధ్యక్షులు సోదే వెంకన్న దొర, బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు, తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పేరుగాని ఏసుబాబు, సీనియర్ నాయకులు రేలంగి రాంబాబు, సీనియర్ నాయకులు మట్ట నరసింహమూర్తి, సొసైటీ డైరెక్టర్ కాళ్ళ సత్యం రాజు, ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి కుటుంబ రెడ్డి, బూరుగు చిన్ని, పుట్టపల్లి మల్లేశ్వరరావు, పాతాళ వీర పండు, రాజారెడ్డి, కొణతల చిట్టిబాబు, ఈత శివాజీ, కామిశెట్టి శ్రీనివాస్, సత్తిబాబు, చిక్కల బూరయ్య , జోగి కాసు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# షాద్నగర్ మున్సిపల్ సీటుని చేయి జక్కించుకుంటాం

**బల ప్రదర్శనలు చూపిస్తే టికెట్ ఇవ్వము**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీ కరణ**
**పార్టీకి పనిచేసిన వారికి కాంగ్రెస్ టికెట్**
**అవినీతిపరులకు నిజాయితీపరులకు మధ్య జరిగే పోరాటం ఇది**
**గత బిఆర్ఎస్ మున్సిపాలిటీ పాలనపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు**
**రాజకీయాలు చేయం.. సత్తా తోనే గెలుస్తాం..**
**మున్సిపాలిటీలో ఎవరి ఇల్లు కూల్చం, ఎవరి వద్ద డబ్బులు వసూలు చేయం**
**మున్సిపాలిటీలో ఎవడైనా డబ్బులు అడిగితే నన్ను ప్రశ్నించండి**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 18: షాద్నగర్ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం ఇవ్వమని, నిజాయితీతో గెలుస్తామని, సత్తా చాటుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ మీడియా ప్రతినిధులతో.. ఎన్నికల విషయంలో మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెపుతూ టికెట్ల కేటాయింపు విషయంలో బల ప్రదర్శన చేసే నాయకుల కన్నా, వార్డులో ఉండి నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యతను ఇస్తామని వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ పీఠం ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో నమ్మి అధికార పీఠాన్ని ఇచ్చిన వార్డుల అభివృద్ధికి బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదని, అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లోనే తాము ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. ఈ విషయం వార్డుల్లో ఉండే ప్రజలందరికీ తెలుసు అని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కచ్చితంగా తమవైపే ఉంటారని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



**ఎవరైనా డబ్బులు అడిగితే నన్ను ప్రశ్నించండి**

మున్సిపాలిటీలో ఎవరైనా ప్రజల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే వారు ఎంతటి వారి అయిన తన దృష్టికి తీసుకురావాలని తనను ప్రశ్నించాలని అలాంటి వాటికి తాను దూరమని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ స్పష్టం చేశారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయన ఈ మాటను స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత మున్సిపాలిటీ పాలకులు ఎన్ని అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు పట్టణ ప్రజలకు తెలుసని అన్నారు. ముఖ్యంగా గత పాలకుల మాదిరిగా తమ ప్రభుత్వం హయాంలో ఎవరి ఇండ్లు కూలగొట్టమని, ఎవరి వద్ద డబ్బులు వసూలు చేయమని, కంకర పోసి కమిషన్లు అడగమని అన్నారు. నిష్పక్షపాతమైన ప్రజా పరిపాలన అందిస్తామని వసూళ్లకు పాల్పడేవారిని ఉపేక్షించమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిజాయితీగా ప్రజాసేవకు కట్టుబడిన వారికి మాత్రమే కాంగ్రెస్ బిఫార్మ్ ఇస్తామని ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబాయ్, అగునూరు విశ్వం, రఘు నాయక్, అగునూరు బస్వం, అందే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పట్టుదలే తెదేపా విజయానికి నాంది

### సంక్షేమ పథకాలతో ప్రజాక్షేమం ఖాయం

### కిలో.రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టింది అన్న ఎన్టీఆర్..

### అన్న అడుగుజాడల్లో నడుద్దాం ఆశయాలను నెరవేరుద్దాం...

### ఎన్టీఆర్ వర్ధంతి సభలో మహమ్మద్ జమాల్ ఖాన్





చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): తలపెట్టిన పనిని పూర్తి చేయడంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , అన్న నందమూరి తారకరామారావు పట్టుదల, స్ఫూర్తి తెదేపా పార్టీ విజయానికి తారక మంత్రంలా పని చేసిందని , దాన్ని పాటించడమే యుగపురుషుడికి అందరూ ఇచ్చే ఘననివాళి అని చింతూరు టిడిపి మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారశీ టిడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి సభ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భౌతికంగా ప్రజలకు దూరమై 30 ఏళ్ళు అయ్యిందని, అయినా జన హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు జాతి వారికి తెలుగు వారుగా గుర్తింపు లేక మద్రాసీలుగా ముద్రపడినప్పుడు ఎన్టీఆర్ ఆ ముద్రను తుడిచివేశారని, తెలుగు జాతి యశస్సును దశదిశలా చాటారని ఉద్ఘాటించారు. సినీ రంగంలో పౌరాణిక పాత్రలకు ఆయన జీవం పోశారని, ఒకప్రక్క శ్రీకృష్ణుడు , రాముడుగా, మరోవైపు సాంఘిక చిత్ర కథా నాయకుడుగా, ప్రజల మనస్సులపై ప్రగాఢ ముద్రవేశారని, దుర్యోధనుడు, రావణుడు లాంటి ప్రతినాయక పాత్రలకు ఔన్నత్యం చేకూర్చి మెప్పించారన్నారు. కిలో.రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదలకు కడుపునిండా అన్నం తినే అవకాశం కల్పించారని, నిరుపేదలకు తొలిసారిగా దేశంలో పక్కా ఇళ్లు నిర్మించి అందజేసింది అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అన్నగారి బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి , అంతేకాకుండా ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. సకాలంలో పేదలకు రేషన్ , ఫించన్లు అందజేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఎండిజహంగీర్, క్లస్టర్ ఇంచార్జ్ ఓ బిల్లునేని నరసింహారావు చౌదరి. సీనియర్ నాయకులు ఆకోజి నుకాచారి, తుర్రం చిన్న ముత్తయ్య, ఆనిగి చంద్రయ్య, మంగ వేణి,పొదిలి రామారావు, ముత్యాల శ్రీరామ్, మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు,ఎస్కే జానీ,ఎండి రియాజ్, జాఫర్,మాజీసర్పంచ్ సోడే శ్రీను,బీజేపీ నాయకులు రమణ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఘనంగా యాళ్ల శరా సులోచన అబ్రహం పాల్

# రిటైర్డ్ సన్మాన సభ..



నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన శారా సులోచన అబ్రహం పాల్ రిటైర్మెంట్ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. శారా సులోచన తండ్రి ఉపాధ్యాయులు స్వర్గీయ మోర్త యోహాను, తల్లి స్వర్గీయ మోర్త జోష భాయ్ కి ఏడవ సంతానంగా జన్మించారు. ఎలిమెంటరీ విద్య నుండి 10వ తరగతి వరకు గోకవరం లోను, ఇంటర్మీడియట్ కోరుకొండ లోను, డిగ్రీ రాజమండ్రి ఉమెన్స్ కళాశాలలోనూ అభ్యసించారు. బీఈడీ విజయనగరం ఎంఆర్ కళాశాలలోనూ విద్య పూర్తిచేసి అనంతరం స్వర్గీయుల యాళ్ల ప్రసాదరావు, కాంతమ్మ గారు స్థాపించిన డివిపిఆర్ఏవిపి పాఠశాలలో ఆన్ ఏడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేరి అదే





సంవత్సరంలో ఎయిడ్ స్కూల్ అసిస్టెంట్ గా 1988 నుండి ఇప్పటి వరకు 38 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసి రిటైర్ అయ్యారు. శారా సులోచన అబ్రహంపాల్ దంపతులకు ఇద్దరు సంతానం మొదట కుమార్తె యాళ్ల షైనీ శ్రీపాల్, కెనడాలో రిచర్చ్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు. కుమారుడు యాళ్ల సోఫీ శ్రీపాల్ ఎం.బి.బి.ఎస్ డాక్టర్ గా రాజమండ్రి బొలినేని ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. శారా సూచన గారు 2015లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందారు. ఈ పాఠశాలకు అనేకమైన సేవలు అందించి పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఎన్నో మానసిక సమస్యలు, కుటుంబ సమస్యలు ఉన్నప్పటికీ ఉద్యోగ విషయంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఆనారోగ్య పరిస్థితిలు ఉన్నప్పటికీ విద్యార్థులకు విద్యాబోధనలో బోధించని రోజంటూ లేదు, అందుకే విద్యార్థులు హృదయాల్లో చెరగని ముద్ర వేసి ఒక మంచి ఉపాధ్యాయులుగా నిలిచిన శ్రీమతి శారా సులోచన గారు.ఈ పాఠశాల లో అభ్యసించిన పూర్వ విద్యార్థులు అప్పటి నుండి ఇప్పటి వరకు అభ్యసించిన విద్యార్థులు ఆ దంపతులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు.

## కర్ల రాజేష్ లాకప్ డెత్‌పై బాధ్యులపై చర్యలు తీసుకోవాలి





నేటి శుభోదయ సూర్యాపేట: సూర్యాపేటలో ఎమ్మార్పీఎస్-ఎంఎస్పిఅనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశం కర్ల రాజేష్ లాకప్ డెత్‌కు కారకులైన పోలీసులతో పాటు ఇతర శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ కార్యచరణకు శ్రీకారం చుట్టాలని ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి మరియు అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ జాతీయ నాయకుడు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఆయనతో పాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జ్ రామచందర్ మాదిగ, డప్పు కళాకారుడు బచ్చలకూర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం, తెలంగాణ ఎస్సీ ఎస్టీ జర్నలిస్టు అసోసియేషన్ ఇడపాక సురేష్ మాదిగ, బొడ్డు శివ అద్వైత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కస్టోడియల్ మరణాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## నిరుద్యోగ కళాకారుల పోరుదీక్షను విజయవంతం చేయాలి

### గజ్వేల్‌లో తెలంగాణ ఉద్యమ కళాకారుల పిలుపు



గజ్వేల్ నియోజకవర్గం జనవరి 2026 : నేటి శుభోదయ : సిద్దిపేట జిల్లా : ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లోని ఇంద్ర పార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల పోరు దీక్షను విజయవంతం చేయాలని గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన కళాకారులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గజ్వేల్ మండల కేంద్రంలో నిరుద్యోగ కళాకారుల పోరు దీక్ష పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కళాకారులు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కాలంలో తమ కళల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసిన కళాకారులను సాంస్కృతిక సారధిలో చేర్చుకొని ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర సాధన అనంతరం ఉద్యమంలో పాల్గొన్న అనేకమంది కళాకారులు ఇప్పటికీ నిరుద్యోగ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతోనే ఈ పోరుదీక్ష చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి సోము నరేష్, కళాకారులు రాయపూల్ స్వామి, డబ్బు ప్రశాంత్, గాయకుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఇంద్ర పార్క్ వద్ద జరిగే దీక్షకు పెద్ద సంఖ్యలో కళాకారులు హాజరై ఉద్యమానికి మద్దతు తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు.

### కేశంపేట గ్రామంలో మౌని అమావాస్య సందర్భంగా

# మైసమ్మ దేవతకు ప్రత్యేక పూజలు

### పాడి పశుసంపద సమృద్ధిగా ఉండాలని ఆకాంక్ష



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట గ్రామంలో మౌని అమావాస్యను పురస్కరించుకుని గ్రామ దేవత మైసమ్మకు ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష్‌శ్రీశైలందేవతకు,ప్రత్యేకఆరాధనలునిర్వహించి.గ్రామంలోపాడి పశుసంపదసమృద్ధిగా పెరగాలని, రైతులుసుఖసంతోషాలతోఉండాలని ప్రార్థించారు.గ్రామంలోసంపద,శాంతి, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షించారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామానికి చెందిన వార్డు సభ్యులు మంచే కృష్ణయ్య, గంజాయి దశరథం, పులిమామిడి నగేష్,తిమ్మగల రామచంద్రి పాల్గొని పూజలను విజయవంతం చేశారు. అలాగే స్థానిక నాయకులు తలసాని పవన్ కుమార్ రెడ్డి,పిల్లి అమరేష్ యాదవ్, కడియాల అంజయ్య,శేఖర్, రాజు, మహేష్, యాదయ్యలు హాజరై దేవత ఆశీస్సులు పొందారు.గ్రామ సంప్రదాయాలను కాపాడుకుంటూ,ప్రతి సంవత్సరం ఇలాంటి పూజలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.

# గ్రామీణ రహదారికి మహర్దశ

**గూడూరు డబుల్ లైన్ కు రూ.5.75 కోట్లు..**

**హర్షం వ్యక్తం చేసిన గూడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్వకోల్ సిద్దు గౌడ్ .**

**ఎమ్మెల్యే హామీ నెరవేరిందన్న గూడూరు కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్**



**కల్వకోల్ సిద్దు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధ జనవరి 18: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ స్టేషన్ నుంచి గూడూరు శివారు వరకు ఉన్న పంచాయతీరాజ్ రహదారికి మహర్దశ వచ్చింది. సింగిల్ రోడ్డును కాస్త డబుల్ రోడ్డు (ఇంటర్మీడియట్ లైన్)గా మార్చేందుకు హెచ్ఎండిఏ నుంచి రూ 5.75 కోట్లు మంజూరయ్యాయి. నానాజీపూర్ (శంషాబాద్) నుంచి గూడూరు (కొత్తూరు) వరకున్న రహదారిని అభివృద్ధి చేసేందుకు కొద్ది నెలల క్రితం షాద్నగర్, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, శిలాఫలకాన్ని ప్రారంభించిన విషయం విధితమే. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతుండగానే అనుసంధానంగా మిగిలిన 3 కి.మీ రోడ్డును డబుల్గా మార్చేందుకు మరిన్ని నిధులు మంజూరయ్యాయి. దీనితో శంషాబాద్, కొత్తూరు మండలాల్లోని సుమారు 12 గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట నిలబెట్టుకున్నారని గూడూరు సర్పంచి దయానంద్ గుప్తా, పాలకవర్గ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సబితా ఇంద్రారెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన అసోసియేషన్ ప్రతినిధులు.



రాజేంద్రనగర్,జనవరి18 (నేటి శుభోదయ):నూతన సంవత్సరం,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన మాధవి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు.ఆదివారం అసోసియేషన్ అధ్యక్షుడు,బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ రాముడు యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రెడ్డి,కార్తీక్ రెడ్డిని కలిసి అసోసియేషన్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.సబితా ఇంద్రారెడ్డి తమ పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు విశేష ఫలితాలు ఇచ్చాయని రాముడు యాదవ్ అన్నారు.వెనుకబడిన వర్గాలు,మహిళల సంక్షేమానికి ఆమె పెద్దపీట వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాలిశ్వర్ రెడ్డి,సిబిఐటి ప్రొఫెసర్ జి.సురేష్ బాబు,ప్రొఫెసర్ స్వామి దాసు,వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్,రామానందయ్య, గోపాలరావు,నారాయణరాజు, మల్లయ్య,శ్రీనివాసరెడ్డి,యాదగిరి,నాగేంద్ర చారి,సత్యం,యాదయ్య,జనార్దన్ రెడ్డి,బాలయ్య,బాబు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఆటో డ్రైవర్ హల్‌చల్

**చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న బాపట్ల టౌన్ ఎస్సై సుమన్**



బాపట్ల నేటి శుభోదయ డిసెంబర్ 18 : మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాపాయమని పోలీసులు ఎన్ని హెచ్చరికలు జారీ చేస్తున్నా, కొందరు డ్రైవర్లు బేఖాతరు చేస్తూనే ఉన్నారు. తాజాగా, పట్టణ పాత బస్టాండ్ ప్రధాన రహదారిపై మద్యం మత్తులో తూలుతూ, ఆటో నడుపుతున్న ఒక డ్రైవర్‌ను పట్టణ ఎస్సై సుమన్ తన సమయస్ఫూర్తితో పట్టుకుని పెను ప్రమాదాన్ని తప్పించారు ఎస్సై సుమన్ తో పాటు ట్రాఫిక్ సిబ్బంది విక్టర్, శివయ్య ఉన్నారు.

## తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత ఎన్టీఆర్

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని, జనవరి-18, నేటిశుభోదయ: తెలుగుజాతి గౌరవాన్ని చాటిన మహానేత స్వర్గీయ ఎన్టీ రామారావు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మంథని బొక్కలవాగుపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సినీ రంగంలో నటనకు కొత్త నిర్వచనం ఇచ్చిన ఎన్టీఆర్, రాజకీయాల్లో సామాన్యుడి స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికి తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప నాయకులు ఎన్టీఆర్ అని, ఆయన సేవలను మరిచిపోరని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, అరేపెల్లి కుమార్, పుప్పాల తిరుపతి, ఆకుల రాజబాబు,సమ్మయ్య, పిల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిని సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు



రాజేంద్రనగర్,జనవరి 18(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిని సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చిన్నగండు రాజేందర్ అన్నారు.అదే విధంగా తిరుపతి లడ్డు ప్రసారాన్ని ఇవ్వడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చిన్నగండు రాజేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్,బుచ్చిరెడ్డి ప్రదీప్ రెడ్డి,కొన్నమొల శ్రీనివాస్,వెంకటరెడ్డి, జయసింహ,దీప మల్లేష్ ముదిరాజ్,హనుమంతు ముదిరాజ్,పార్టీ నాయకులతో కలవడం జరిగిందన్నారు.

# కదం తొక్కిన కామ్రేడ్స్

## ఎర్రబారిన ఖమ్మం
## ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే
## నభూతో నా భవిష్యత్తులా జనసేవాదళ్ కవాత్
## ఆకట్టుకున్న కళారూపాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మంలో కామ్రేడ్స్ కదం తొక్కారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలతో ఖమ్మం పుర వీధులు కిటకిటలాడాయి. ప్రతి ఒక్కరూ అరుణ పతాకాన్ని చేతబూని ఎర్రని వస్త్రాలు ధరించి ఖమ్మంకు తరలి రావడంతో ఖమ్మం ఎర్రబారింది. ఉదయం ఎనిమిది గంటల నుంచే సుదూర ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు ఖమ్మం చేరుకున్నారు. నాగపూర్, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల నుంచి కూడా పార్టీ కార్యకర్తలు సభకు హాజరయ్యారు. ఖమ్మం నగరంలోని ప్రధాన




రహదారులన్ని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తల రాకతో దిగ్బంధించబడ్డాయి. ఎటు చూసినా అరుణ పతాక రెపరెపలే కనిపించాయి. ఖమ్మం నగరంలోకి చేరుకునేందుకు ట్రాఫిక్ జామ్ కావడంతో కిలో మీటర్ల కొద్ది నడిచి కార్యకర్తలు ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలికి చేరుకున్నారు. వందలాది వాహనాల్లో పార్టీ కార్యకర్తలు తరలి రావడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెద్ద సంఖ్యలో యువత తరలి రావడం విశేషం. జనసేవాదళ్ కార్యకర్తలే కాకుండా బహిరంగ సభకు వచ్చిన వారిలో యువత ఎక్కువగా ఉన్నారు. క్రమశిక్షణగా మూడు కిలో మీటర్ల మేర నడిచి బహిరంగ సభా స్థలికి చేరుకున్న యువత నాయకుల ఉపన్యాసాలకు, ప్రజానాట్యమండలి పాటలకు అలిసి పోకుండా కేరింతలు కొట్టారు. వందేమాతరం శ్రీనివాస్ అలపించిన ఎర్రజెండా ఎర్రజెండా ఎన్నియాల్లో పాటకు యువత ఊగిపోయింది. పూనకం వచ్చినట్లుగా బహిరంగ సభా స్థలి మొత్తం అరుణ పతాకాలను ఊపుతూ ఒక సరికొత్త వాతావరణాన్ని సృష్టించారు. యువత ఊపు చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఒక్కింత ఆశ్చర్య పోయారు. యువత హాజరైన తీరు చూస్తుంటే వందేళ్లు కాదు మరో వందేళ్లయినా సమ సమాజం కోసం కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం కోసం పోరాడతామన్న భావన స్ఫురిచింది. వందేళ్ల ఉత్సవాలు చూడాలని వందల కిలో మీటర్ల మేర ప్రయాణించి 70 నుంచి 80ఏళ్లు పైబడిన వృద్ధులు, గతంలో కమ్యూనిస్టు పార్టీలో పనిచేసినా ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల నాయకత్వం సభకు హాజరయ్యారు.

### మూడు ప్రదర్శనలు - వేల మంది జనం

బహిరంగ సభ సందర్భంగా ఖమ్మంలో మూడు ప్రదర్శనలు నిర్వహించారు. మొదటి ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి ప్రారంభమైంది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జనసేవాదళ్ కార్యకర్తలు ఖమ్మం పుర వీధుల్లో కదం తొక్కారు. వరుసుకు నలుగురు చొప్పున నిలబడిన ప్రదర్శన రెండు కిలో మీటర్ల మేర ఉండడంతో ప్రదర్శనను పెద్ద సంఖ్యలో నగర పౌరులు తిలకించారు. ముఖ్యంగా యువ మహిళల కవాతు ఆకట్టుకుంది. చిన్నారులు కదం తొక్కుతూ లెఫ్ట్ రైట్ అంటూ నడుస్తూ ఉత్తేజాన్ని ఇచ్చారు. పదేళ్ల లోపు బాలలు సైతం ప్రదర్శనలో పాల్గొని భవిష్యత్తు తరం మాదేనంటూ మరో వందేళ్లయినా కమ్యూనిస్టు పార్టీకి డోకా లేదని తమ కవాతుతో నిరూపించారు. జనసేవాదళ్ కార్యకర్తల కవాతుకు సిపిఐ అగ్ర నేతలు పల్లా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, గుజ్జుల ఈశ్వరయ్య, చాడ వెంకటరెడ్డి, నెల్లికంటి సత్యం, బాగం హేమంతరావు తదితరులు నేతృత్వం వహించారు. జనసేవాదళ్ కార్యకర్తల తర్వాత సింగరేణి కార్మికులు, యువ మహిళలు, పశ్య పద్మ నేతృత్వంలో నాగళ్లు చేతబూనిన రైతులు కోయ, లంబాడ, జానపద నృత్య కళాకారులు, వందలాది మంది డప్పు కళాకారులు ప్రదర్శనలో పాల్గొన్నారు. బతుకమ్మలతో మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆ తర్వాత న్యాయవాదులు, వైద్యులు, యువజన, విద్యార్థి సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఇటీవల కాలంలో ఏ రాజకీయ పార్టీ నిర్వహించని రీతిలో ప్రదర్శన సాగింది. ఖమ్మం నయాబజార్ కళాశాల నుండి మరో



ప్రదర్శన ప్రారంభమైంది. నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమైన ప్రదర్శన మయూరిసెంటర్, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సభా స్థలికి చేరుకుంది. ఈ ప్రదర్శనకు రాష్ట్ర సహాయ కార్యదర్శి తకెళ్లపల్లి శ్రీనివాసరావు, బోస్, కె. శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు నేతృత్వం వహించారు. మూడవ ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైంది. శ్రీశ్రీ విగ్రహం నుంచి రోటరీ నగర్, మమత రోడ్డు, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సభా స్థలికి చేరుకుంది. జాతీయ సమితి సభ్యులు ఎస్కె సాబీర్పాషా, సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు నేతృత్వం వహించారు.

# రేవంత్ అసహనం ఎందుకు?

**పాలన చేతకాకే విపక్షాలపై విషం**

**సీపీఐ వేదికపై చిల్లర రాజకీయాలా?**

**మీ ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయో చెప్పండి?**

**కమ్యూనిస్టులవి 'కమర్షియల్ల రాజకీయాలే**


**ధ్వజమెత్తిన బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి**

ఖమ్మం, హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో పాలన గాడి తప్పడం, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజా వ్యతిరేకత పెరుగు తుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో అసహనం పతాక స్థాయికి చేరిందని బీజేపీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్చార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం హైదరాబాద్లో విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన సీఎం తీరుపై నిప్పులు చెరిగారు. సీపీఐ శతవార్షికోత్సవ వేదికను కూడా తన రాజకీయ ఆక్రోశాన్ని వెళ్లగక్కడానికి వాడుకోవడం రేవంత్ రెడ్డి దివాలాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

### అడ్రస్ లేని గ్యారెంటీలు, జనం ప్రశ్నల వర్షం

"అధికారంలోకి వచ్చేందుకు ఆనాడు ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఇప్పుడెక్కడ?" అని పొంగులేటి సూటిగా ప్రశ్నించారు. "రైతులకు భరోసా లేదు, యువతకు ఉపాధి లేదు, మహిళలకు రక్షణ లేదు. అన్ని వర్గాలను కాంగ్రెస్ నిలువునా మోసం చేసింది. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక, ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు" అని ఆయన దుయ్యబట్టారు.

### సిద్ధాంతాలు లేవు, అంతా 'వ్యాపారమే'



కమ్యూనిస్టు పార్టీలపై పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒకప్పుడు వర్గ పోరాటాలు, సిద్ధాంతాల గురించి మాట్లాడిన కమ్యూనిస్టులు నేడు కేవలం ఒకటి రెండు సీట్ల కోసం, ఉనికిని కాపాడుకోవడం కోసం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీలు నేడు 'పొలిటికల్ కమర్షియల్ అవుట్‌ఫిట్లు' (రాజకీయ వ్యాపార సంస్థలు)గా మారిపోయాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీలతో జతకట్టి కాంగ్రెస్ నాటకాలాడుతోందని ఎద్దేవా చేశారు.

### మోదీ పాలనను చూసి ఓర్వలేకనే

సర్దార్ పటేల్ లాంటి మహనీయుడిని విస్మరించిన చరిత్ర కాంగ్రెస్‌ది అని, ఆ పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని పొంగులేటి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో డీబీటీ, పీఎం కిసాన్ వంటి పథకాలతో అవినీతి లేని పాలన అందుతోందని, ఇది చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు విమర్శలకు దిగుతున్నారని అన్నారు. ప్రజలు బీజేపీ వెంటే ఉన్నారని ఇటీవలి ఎన్నికల ఫలితాలే నిరూపించాయని, రేవంత్ ఇకనైనా చిల్లర విమర్శలు మాని పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# తెలుగు తెరకు దేవుడు.. జనం మెచ్చిన నాయకుడు..

**ఎన్టీ రామారావు సేవలు చిరస్మరణీయం..**

**ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదానం**

**రక్తదాతలను ప్రశంసించిన ఎమ్మెల్యే..**

**సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 18: తెలుగు ప్రజలకు దేవుడు ఎలా ఉంటాడో తెలియదు.. కానీ తెలుగు తెరకు నిజమైన దేవుడు వారి దృష్టిలో ఒక్క ఎన్టీ రామారావు మాత్రమే.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు.. రాజకీయ నాయకుడుగా కూడా జనం మెచ్చిన అద్భుతమైన నేత ఎన్టీఆర్ అని ప్రశంసించారు.. పట్టణ శివారులోని బివి రావు నగర్ లో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు జయంతి వేడుకలలో భాగంగా ఆయనకు నివాళులు అర్పించడంతోపాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సినీతెరపై ఎలాంటి పాత్రలోనైనా ఇమిడిపోయే అద్భుతమైన నటుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు, పట్టుదల, క్రమశిక్షణ, నిజాయితీ నేటికీ నేతలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఆయన చేసిన ఎన్నో కార్యక్రమాల వల్లనే బలహీనవర్గాలు ఈరోజు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ప్రశంసించారు. బీసీల రాజకీయ సామాజిక ఎదుగుదల ఆయనతో పాటే మొదలైందని అన్నారు. ఆదర్శప్రాయుడుగా ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉంటారని ప్రశంసించారు.



### సీసీ రోడ్డు ప్రారంభం..

పట్టణ పరిధిలోని బివి రావు నగర్ లో సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌల్ట్రీ ఫారాల ద్వారా ఉపాధి పొందుతున్న ఇక్కడి రైతులకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగునూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చేగోరి రాఘవేందర్ రెడ్డి, అందేమోహన్, బాలరాజ్, కృష్ణారెడ్డి, గడ్డమీద రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### యువకుల రక్తదానం..

ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 35 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదానం అంటే మనిషికి ప్రాణం పోయడమేనని, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కమ్మ సేవాసమితి సభ్యులు అభినందనీయులని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. కమ్మ సమైక్యవేదిక అధ్యక్షులు మనవ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి మాకినేని వెంకటనారాయణ, కోశాధికారి కాప్రా వెంకటేశ్వరరావు, మదమంచి ఆనందరావు, కాపారామారావు, వైకుంఠ సాంబశివరావు, పాములపాటి మల్లికార్జునరావు, మక్కపాటి మల్లేశ్వరరావు, సింగారావు, కాటూరి సీతారామారావు, కిలారు కుప్పు స్వామి, ధనాల బాలయ్య చౌదరి, అమర్నాథ్, బండ్ల శివ నాగమల్లేశ్వరరావు, నువ్వుల శ్రీనివాసరావు, నంబూరి ప్రసాద్, మండవ విజయ్, హనుమంతరావు, కూకట్ల శివ నాగేశ్వరరావు, బండారి సతీష్, మండవ వెంకటరమణ, నాగరాజు, వైకుంఠ మధు, కోపా కోటేశ్వరరావు, ఈదర సత్యనారాయణ, వైకుంఠ శరత్ బాబు, బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## అలియాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ గెలుపే లక్ష్యం

- కార్యకర్తల సమరశంఖారావం:మున్సిపాలిటీ బి జెపి అధ్యక్షుడు కొరివి కృష్ణ




శామీర్ పేట,జనవరి 18: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి బూత్‌లో బీజేపీ గెలుపు సాధించాలనే లక్ష్యంతో అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం ఏకే రాయల్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారు 250 మంది కార్యకర్తలు హాజరై ఎన్నికల సన్నాహకాలకు సమరశంఖం పూరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలోని 20 బూత్‌లలో పోటీ చేసి, 20 మంది కౌన్సిలర్లను ఘనవిజయంతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బీజేపీ కార్యకర్తలు లాభనష్టాలకు లొంగకుండా, నిబద్ధతతో పార్టీ కోసం పని చేసే వారేనని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి బూత్ స్థాయి నుంచి అభ్యర్థులు కష్టపడి పనిచేసి పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, బీ--ఫారం ఎవరికి వచ్చినా పార్టీ అభ్యర్థి గెలుపుకోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. గతంలో గ్రామ స్థాయిలో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులుగా పార్టీ నాయకులు నాలుగు టర్ములు పనిచేసిన అనుభవం ఉండటంతో, ఈసారి మున్సిపాలిటీ చైర్మన్ పదవిని కూడా బీజేపీ కైవసం చేసుకోవడం సులువేనని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పటోళ్ల విక్రమ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ వంగరి హృదయ్ కుమార్, మాజీ సర్పంచులు బీర్పురి వెంకటేష్, మామిళ్ల అశోక్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ మాలతి మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆల ఇందిరా రాజిరెడ్డి, సీనియర్ నాయకులు వెళ్ళ వరప్రసాద్ రెడ్డి, నెల్లూరు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుంకి భాస్కర్, యువ నాయకులు శరత్ కుమార్, ఇప్ప బ్రహ్మానంద రెడ్డి, నీరుడి అశోక్ కుమార్, తుమ్మ వివేకానంద, సీహెచ్ వెంకటేష్, మంచినీళ్ళ లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కాలాన్ని జయించిన స్నేహం

### ఎస్ఎస్సి మిత్రుల ఆత్మీయ కలయిక, - ఆనందాలతో నిండిన సంతోషం,



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 18:: పదో తరగతి జ్ఞాపకాలకు మళ్లీ ప్రాణం మారని స్నేహ బంధానికి నిదర్శనం కాలం ఎంత వేగంగా ముందుకు సాగినా పదో తరగతిలో ఏర్పడిన స్నేహం మాత్రం ఎప్పటికీ చెరగని ముద్రగా మిగిలిపోతుందని మరోసారి రుజువైంది ఎస్ఎస్సి చదువుకున్న మిత్రులు ఇటీవల నిర్వహించిన ఆత్మీయ కలయిక కార్యక్రమం భావోద్వేగాలతో పాటు



ఆనందాన్ని నింపింది రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో చదువుకున్న ఎస్ ఎస్ సి బ్యాచ్ 2011 ఽ2012 మిత్రులు ఆత్మీయ మిత్రుల కలయిక ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి స్కూల్లో చదువుకున్న మిత్రులు ఆత్మీయ సమావేశం ఆనందాలతో వెళ్ళు విరిసింది అనంతరం ఎస్ఎస్సి మిత్రులు మాట్లాడుతూ విద్యార్థి దశలో కలిసి పంచుకున్న తరగతి గదుల అనుభవాలు పరీక్షల ఒత్తిడిలో ఒకరికొకరు ఇచ్చుకున్న ధైర్యం ఉపాధ్యాయుల క్రమశిక్షణ అంశాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి సంవత్సరాల తర్వాత కలుసుకున్నా అప్పటి స్నేహం అలాగే నిలిచిన తీరు అందరినీ ఆకట్టుకుంది స్నేహానికి చిరునామా ఈ సమావేశం ఈ కలయికలో మిత్రులు తమ ఉద్యోగ కుటుంబ జీవన అనుభవాలను పంచుకున్నారు సమాజంలో తమ స్థానం బాధ్యతలపై చర్చిస్తూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సంకల్పం చేశారు యువతకు స్నేహ విలువలను చాటి చెప్పేలా ఈ సమావేశం నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు మిత్రుల భావాలు పదో తరగతి స్నేహం మన జీవితానికి పునాది అదే మమ్మల్ని మళ్లీ ఒకచోట చేర్చింది ముఖ్య ఘట్టాలు పాత జ్ఞాపకాలకు అంకితం చేసిన స్మృతి ఘడియలు గురువులను స్మరించుకున్న మిత్రులు భవిష్యత్తులోనూ ఇలాంటి సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం స్నేహ బంధాన్ని తరతరాలకు అందించాలన్న సంకల్పం ఈ మహా కలయికతో ఎస్ఎస్సి మిత్రుల మధ్య అనుబంధం మరింత బలపడిందని ఇది స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని పాల్గొన్నవారు పేర్కొన్నారు

## పాదయాత్ర ను జయప్రదం చేయాలి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆరోగ్యకరమైన ఆహారం రైతు సంక్షేమం కోసం,నేల మరియు పర్యావరణాన్ని కాపాడడం కోసం నేలకొండపల్లి సిద్ధార్థ యోగ విద్యాలయం నుండి ప్రారంభమయ్యే చిన్న జియ్యర్ స్వామి పాదయాత్ర ను జయ ప్రదం చేయండి అని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 20 వ తేదీ ఉదయం 9.30 గంటలకు నేలకొండపల్లి సిద్ధార్థ యోగ విద్యాలయం లో ఏర్పాటు చేసిన వేదిక నుండి తొలుత రైతు సోదరులు, భక్తులను ఉద్దేశించి శ్రీ శ్రీ శ్రీ చిన్న జియ్యర్ స్వామి మాట్లాడుతారు. అక్కడి నుండి ప్రారంభమయ్యే సుఫల యాత్ర బౌద్ధ స్థూపం వద్ద కు చేరుకొని అక్కడ జ్యోతి ప్రజ్వలనం చేస్తారు. అక్కడినుండి బయలుదేరి నేలకొండపల్లి భక్త రామదాసు ధ్యాన మందిరం వద్దకు చేరుకుని అక్కడి నుండి నేలకొండపల్లి సెంటర్ కు చేరుకుంటారు. ఈ యాత్ర రైతు నేస్తం ఫౌండేషన్, అగ్రి- హార్టికల్చర్ సొసైటీ, సిద్దార్ధ యోగ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో జరుగుతుంది. రాష్ట్రం లో తొలుత గా ఖమ్మం జిల్లా నుండి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో సుభాష్ పాలేకర్ ప్రచారకుడు విజయ్ రామ్, సిద్దార్ధ యోగ విద్యాలయం ఫౌండర్ రామచంద్ర రావు, తెలంగాణ సమాచార హక్కు చట్టం కమిషనర్ పి వి శ్రీనివాస్, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వై వెంకటేశ్వర రావు, జియ్యర్ స్వామి శిష్యుడు ఎర్నేని రామారావు, అగ్రి- హార్టికల్చర్ సొసైటీ ముఖ్య సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు తదితులు పాల్గొంటారు. సమాజం లోని ప్రజలందరికి ఆరోగ్యకరమైన ఆహారం, నేల సారాన్ని జీవ వైవిద్యాన్ని పెంచడం, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం లాంటి పవిత్ర లక్ష్యాల సాధనలో భాగంగా రైతులను రసాయనక సాగు కు స్వస్తి చెప్పి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయడానికి ఉపయోగ పడే ఈ యాత్రను విజయవంతం చేసేందుకు ఆరోగ్యాభిలాషులు, రైతు సోదరులు, జియ్యర్ స్వామి గారి భక్తులు ముందుకు రావాలని ఆకాంక్షించిస్తూ. మీ నల్లమల వెంకటేశ్వర రావు, తెలంగాణ అగ్రి- హార్టికల్చర్ , సొసైటీ సలహా దారుడు కోరారు.

## శ్రీరామ్ నగర్,బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడాన్ని వ్యతిరేకిస్తూ కరపత్రం పంపిణీ






రాజేంద్రనగర్,జనవరి 18(నేటి శుభోదయ):



రాజేంద్రనగర్ నియోజకవర్గం,శ్రీరామ్ నగర్,బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలను హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలపడాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహించిన కరపత్రం పంపిణీ కార్యక్రమంలో యువనాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని ప్రజలతో నేరుగామమేకమయ్యారు.ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకుంటూ, ప్రజల స్వరాన్ని అధికార పక్షానికి చేరవేయాలనే సంకల్పంతో బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతోందన్నారు.

# ఆర్నెళ్లని చెప్పి ఏడాదిన్నరైనా పూర్తి చేయలే...

మనం ఓట్లు వేస్తే అభివృద్ధి మాత్రం దుద్దిళ్ల కుటుంబానికేనా

శంఖుస్థాపనలు చేసి మర్చిపోవడం ఎమ్మెల్యేకు పరిపాటే

వాటర్ ట్యాంక్ ఎందుకు పూర్తి చేస్తలేరో జవాబు చెప్పాలే

సమాజం కళ్లలో కన్నీళ్లు..కడుపులో ఆకలి చూసిన


చిత్తశుద్ధి ఉంటే ట్యాంకు పూర్తి చేసి నీళ్లు అందించాలే

రాజ్యాధికారం వచ్చే వరకు మోసం చేస్తూనే ఉంటరు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, జనవరి-18 నేటి శుభోదయ: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమృత్ 2.0పథకంలో బాగంగా



మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడలో చేపట్టిన వాటర్ ట్యాంక్‌ను ఆరుమాసాల్లో పూర్తి చేస్తామని చెప్పిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఏడాదిన్నరైనా పూర్తి చేయని ఘనత దక్కించుకున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని పోచమ్మవాడలో 2024జూలై 15న వాటర్ ట్యాంక్ నిర్మాణానికి మంథని ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారని ఆయన విమర్శించారు. ఆదివారం అసంపూర్తిగా ఉన్న వాటర్ ట్యాంక్‌ను స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని విశ్వబ్రాహ్మణవాడ, పోచమ్మవాడతో పాటు తదితర వీధులకు నీళ్లు అందించేందుకు కేంద్రం 50శాతం, రాష్ట్ర ప్రభుత్వం 50శాతం నిధులతో వాటర్ ట్యాంకు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన మంథని ఎమ్మెల్యే ఆరుమాసాల్లో ట్యాంకును పూర్తి చేసి నీళ్లు అందిస్తామని ఉపన్యాసం ఇచ్చాడని ఆయన గుర్తు చేశారు. అయితే మంథని ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేయడం మర్చిపోవడం పరిపాటేనని అన్నారు. ఎమ్మెల్యేకు ఓట్లు వస్తే కొన్ని గుర్తుకు వచ్చి ఈ వాటర్ ట్యాంకును మర్చిపోవచ్చని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే మోసం అని ప్రజలకు అర్థం అయితే ఓట్లు పడవని భయం ఉంటే ఈ అలసత్వం వహించేవాడు కాదని, ఓట్లు వస్తే నోట్ల సంచులతో వచ్చి మాయమాటలు చెప్పి మళ్లీ ఓట్లు వేయించుకోవచ్చనే అహంకారం కనబడుతోందన్నారు. కులసంఘాల అన్నతమ్ముళ్లు ఆలోచన చేయాలని ఆనాడు పాలాభిషేకాలు చేసి సంబురాలు జరుపుకున్నారని, కానీ కేంద్రం ద్వారా 50శాతం నిధులున్నా కాంట్రాక్టర్ బిల్లులు సక్రమంగా రాక కట్టే పరిస్థితి కనబడుతలేదన్నారు. ఏడాదిన్నర అయినా ట్యాంక్ నిర్మాణానికి అతీగతీ లేదని, మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గంలో ఇలాంటి ఘనత ఉందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 80శాతం ఉన్న ఎస్సీ ఎస్టీబీసీ మైనార్టీ అగ్రవర్ణాల్లోని పేదల ఆకలి తీరాలంటే తాము నోరు తెరువాల్సిందేనని, ప్రతి విషయంలోనూ ప్రభుత్వాన్ని మంథని ఎమ్మెల్యేను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌కు ఓట్ల మీద ఉన్న ప్రేమ ఈ ప్రాంత ప్రజలపై లేదని, ఆయనకు ఇక్కడితో ఎవరికి సంబంధాలు లేవనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ మట్టిలో పుట్టిన ఈ మట్టిని ముద్దాడిన బిడ్డగా ఈ సమాజం కళ్లలో కన్నీళ్లు, కడుపులో ఆకలి చూసిన బిడ్డగా మంథని ఎమ్మెల్యే మెడలు వంచుతామన్నారు. మనం ఓట్లు వేసి అధికారం ఇస్తే దుద్దిళ్ల కుటుంబం అభివృద్ధి చెందుతోందని, ఇక్కడ బీసీవాదం ఎత్తుకుంటే ఆ బీసీ వాదాన్ని తుంగల్లో తొక్కడానికి పైకి రాకుండా చేయడానికి చేస్తున్న కుట్రలను బయటపెడుతామన్నారు. కులసంఘాలకు వాగులో శిలాఫలకాలు వేయడంపై మంథని ఎమ్మెల్యే క్లారిటీ ఇవ్వాలని, అలాగే ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వాటర్ ట్యాంక్‌ను పూర్తి చేసి తాగునీటిని అందించాలని ఆయన ఈసందర్బంగా డిమాండ్ చేశారు.

## కాలే యాదయ్య ఆరోపణలకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీం భరత్ ఘాటైన కౌంటర్

మామూళ్ల ఆరోపణలపై మీడియా సాక్షిగా భీం భరత్ బహిరంగ సవాల్.

మామూళ్లు ఎక్కడ-ఎప్పుడు ఇచ్చావో చెప్పాలి,లేదంటే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలి.

లేదంటే ఇటీవల షాబాద్ లో ఎదురైన ఘటనలే ప్రతి చోట చూస్తావ్.

కాంగ్రెస్ పెద్దలు నాకు ఇచ్చిన హామీని గౌరవిస్తూ ఇప్పటివరకు కాలే యాదయ్య చేవెళ్లలో చేసిన అక్రమాలపై నోరు మూసుకున్నాను.కానీ ఇలాగే వ్యవహరిస్తే చేవెళ్లలో నువ్వు ఎట్లా తిరుగుతావో చూస్తా.

మొయినాబాద్ మీడియా సమావేశంలో మాట్లాడిన భీం భరత్.



మొయినాబాద్/రాజేంద్ర నగర్,జనవరి18(నేటి శుభోదయ):అటు ఇటు కానీ కాలే యాదయ్య నాకు గత పదేళ్లుగా తన వద్ద మామూళు తీసుకున్నాడని ఆరోపించగా,దీనిపై స్పందిస్తూ భీం భరత్ మొయినాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించి ఘాటైన కౌంటర్ ఇచ్చారు.భీం భరత్ మాట్లాడుతూ..తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఖండించారు."నిజంగా నీకు దమ్ము,ధైర్యం ఉంటే నేను మామూళ్లు తీసుకున్నానని చెబుతున్న ఆధారాలను బహిరంగంగా బయట పెట్టాలి.ఎక్కడ,ఎప్పుడు,ఎంత ఇచ్చావో చెప్పాలి.లేదంటే చేవెళ్ల అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. అలాగే,"ఖబర్దార్ కాలే యాదయ్యౌనువ్వు ఎక్కడ రమ్మంటావో చెప్పు.నిరూపణకు నేను సిద్ధం.లేకపోతే ఇటీవల షాబాద్‌లో నీకు ఎదురైన సంఘటనలే ప్రతిచోట ఎదురవుతాయి" అంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు.ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని, అధిష్టానం చర్యలు తీసుకుంటే అంగీకరిస్తానని భీం భరత్ తెలిపారు.అయితే చర్యలు లేకపోతే చేవెళ్లలో కాలే యాదయ్య ఎలా తిరుగుతాడో చూస్తానని స్పష్టం చేశారు.తాను కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు మౌనం పాటించానని,కానీ ఇకపై పార్టీ నాయకులు,కార్యకర్తలపై జరుగుతున్న వేధింపులను సహించబోనని భీం భరత్ చెప్పారు.ప్రతిరోజూ నియోజకవర్గం నుంచి వంద మందికి పైగా ప్రజలు తన వద్దకు వచ్చి సమస్యలు చెబుతుంటారని, అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు.గతంలో తనకు సంబంధం లేని సంఘటనను ఆసరాగా చేసుకుని కాలే యాదయ్య తనపై పీడీ యాక్ట్ సహా అనేక కేసులు పెట్టించి తనను చంపేందుకు కుట్రలు చేశాడని భీం భరత్ సంచలన ఆరోపణలు చేశారు.ప్రజల దయ,ఆశీర్వాదాలతోనే తాను ప్రాణాలతో బయటపడ్డానని అన్నారు.



# మూడు మండలాలు.. ముచ్చటగా 10 కోట్లు..

తిమ్మాపూర్- గూడూరుల మధ్య డబల్ రోడ్డు..

కేశంపేట మండలం పాటిగడ్డలో వంతెన..

కొందుర్గు మండలంలో ఆగిర్యాల-కొల్లూరు మధ్య రహదారి

మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ మీడియా సమావేశంలో ప్రకటన



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 18: షాద్ నగర్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు ముచ్చటగా అభివృద్ధి పనుల నిమిత్తం 10 కోట్ల రూపాయలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేశారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు మండలంలో తిమ్మాపూర్ నుంచి నానాజీపూర్ మీదుగా గూడూరు వరకు బిటి రోడ్డు ను రూ.5.75 కోట్లతో నిర్మాణం చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా కేశంపేట మండలంలో గ్రామస్తులు ఎప్పటి నుంచి అడుగుతున్న వంతెన నిర్మాణాన్ని 2.25 కోట్లతో చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇక కొందరుకు మండలంలో ఆగిరియాల ఎస్సీ కాలనీ నుంచి కొల్లూరు వరకు రహదారి నిర్మాణానికి రెండు కోట్ల కేటాయించినట్లు వెల్లడించారు. ఎందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని త్వరలోనే రహదారి నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

### చిత్తశుద్ధితో ప్రగతి..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నియోజకవర్గ ప్రగతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వేర్లపల్లి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్-గూడూరు మధ్య రహదారిని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించడం జరిగిందన్నారు. కానీ తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు గంప మట్టిని కూడా పోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాటి గడ్డ వంతెన కోసం గ్రామస్తులు ఎప్పటినుంచో అడుగుతున్నారని, అందుకే ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు వెంటనే మంజూరు చేయించడం జరిగిందని వెల్లడించారు. కొందురు మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేష్, పాటిగడ్డ సర్పంచ్ అఖిల్, నిద్ర వెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్ గూడూరు మాజీ సర్పంచ్, రాందాస్ నాయక్ మక్తగూడ సర్పంచ్ శ్రీరాములు గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్త గూడూరు మాజీ ఎంపీటీసీ బాల శౌరి రెడ్డి మల్లాపురం మాజీ సర్పంచ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

## మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు

## తిమ్మాపూర్ రైల్వే బ్రిడ్జ్ టు మక్తగూడ వరకు డబుల్ రోడ్డు మంజూరు

## ఎమ్మెల్యే శంకరన్నకు ప్రత్యేక ధన్యవాదాలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 18: కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు.కొత్తూరు మండలంలోని తిమ్మాపూర్ రైల్వే బ్రిడ్జి నుండి గూడూరు,మక్తగూడ బాడర్ వరకు రూ.5.75 కోట్లతో డబుల్ రోడ్డును షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేయించారు.ఈ సందర్భంగా మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు మా గ్రామాలకు డబుల్ రోడ్డు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రహదారుల అభివృద్ధితో మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందని సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు.ఈ సందర్భంగా రూ. 5.75 కోట్ల రూపాయలతో ఈ డబల్ రోడ్డును నిర్మిస్తున్న ఎమ్మెల్యే శంకరన్నకు మల్లాపూర్,గూడూరు,మక్తగూడ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# మూడో వార్డులో నీళ్ల సమస్యకు పరిష్కారం



## మానవసేవే మాధవసేవ అంటూ మూడవ వార్డులో మోటారు బాగు చేయించిన బిజెపి నాయకులు తిరుమని రాఘవేందర్ గౌడ్

నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామపంచాయతీలో మూడవ వార్డు లో బోరు మోటర్ (రిపేరింగ్) చెడిపోయి తీవ్ర ఇబ్బందులకు గురైన మూడోవాడు ప్రజల సమస్యను చూసి తన సొంత డబ్బులతో బోరు మోటర్ ను బాగు చేయించడంతో రాఘవేందర్ ను అభినందించిన మూడో వార్డు యువకులు.

# సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలకు ఖమ్మం బహిరంగ సభకు తరలి వెళ్లిన రాజేంద్రనగర్ నాయకులు





రాజేంద్రనగర్,జనవరి18(నేటి శుభోదయ):భారతదేశ గడ్డపై 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆనంద్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న శతాబ్ది ఉత్సవాలకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్న దానికి రాజేంద్రనగర్ మండలం నుండి పార్టీ సభ్యులతో కలిసి బయలుదేరి వెళ్లడం జరిగిందని ఆయన సూచించారు.అంతేకాకుండా రాజేంద్రనగర్ మండలానికి చెందిన పార్టీ కార్యకర్తలకు,మహిళా నాయకులకు నా సొంత నిధులతో డ్రెస్ కోడ్,బోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు.

# తరచూ ప్రమాదాలు.. నిర్లక్ష్యంగా మారిన సంతాపూర్ రహదారి



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: సంతాపూర్ నుంచి రావిచెడ్ వెళ్లే రహదారిపై వాహనం అదుపు తప్పి బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. వాహనంలో ఉన్న ఇద్దరు వ్యక్తులకు ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. వారు హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన మధు, ప్రణీత్లుగా గుర్తించారు. ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నోసార్లు ప్రమాదాలపై చర్చించినా శాశ్వత చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారిపై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రైవసీ అకౌంట్లను వాహన చలాన్‌కు అటాచ్ చేయడం సరికాదు



కేశంపేట,నేటి శుభోదయ ప్రతినిధి: వాహన చలాన్ల కోసం పౌరుల పర్సనల్ బ్యాంక్ అకౌంట్లను ఆర్టీఏకు అటాచ్ చేయడం ప్రజల గోప్యతకు విఘాతం అని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో-కన్వీనర్ కరెడ్ల నరేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను ముందుగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతు బంధు ఇప్పటికీ రైతుల అకౌంట్లకు సక్రమంగా చేరలేదని, రైతులను మభ్యపెట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. అలాంటి పరిస్థితుల్లో పౌరుల ప్రైవసీ అకౌంట్లను ప్రభుత్వ విభాగాలకు అప్పగించే ప్రయత్నం సరికాదని హెచ్చరించారు. అలాగే, మహిళలకు నెలకు రూ.2000 ఆర్థిక సహాయం హామీ ఏమైందని ప్రశ్నించారు. పెన్షన్లు పెంచుతామన్న ప్రకటన అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వసూళ్ల కోసం అకౌంట్లను అటాచ్ చేయాలనుకుంటే ప్రభుత్వ అకౌంట్లను డైరెక్ట్‌గా అటాచ్ చేయాలని, పౌరుల వ్యక్తిగత ఖాతాలపై దాడి చేయవద్దని స్పష్టం చేశారు.

# ప్రేమావతి పేట్ గ్రామ శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ తల్లి దేవాలయంలో అన్నదాన వితరణ:గోల్కొండ రాజ్ కుమార్





రాజేంద్రనగర్,జనవరి 18(నేటి శుభోదయ):ప్రతి నెల అమావాస్య రోజున అన్నదానం చేయడం జరుగుతుందని దేవాలయ కమిటీ కార్యవర్గం సభ్యులు గోల్కొండ రాజు కుమార్ తెలిపారు. ఆదివారం అమావాస్య పురస్కరించుకోని శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ తల్లి దేవాలయం ప్రేమావతి పేట్ లో జరిగిన అన్నదాన వితరణ చేసిన దానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మైలర్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కు శాలువతో సన్మానించిన దేవాలయ కమిటీ కార్యవర్గం గోల్కొండ రాజు కుమార్ అన్నారు.ఈకార్యక్రమంలో ఎడ్లకాడి సూర్యం,కవ్వగూడెం హరినాథ్,మంగలారం శ్రీనివాస్,నడికూడ యాదయ్య, ఆగపల్లి నర్సింహా,రవి, లేవిరాజ్,నాని,చంద్ర శేఖర్,అనిల్,మల్లికార్జున్,అశోక్ తదితరులు పాల్గొన్నారు. అన్నదాత ఎడ్లకాడి సరస్వతి కల్పించడం జరిగిందన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూాలి

## నాకు రాజకీయ ఓనమాలు నేర్పింది ఎన్టీఆరే... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



నేటిశుభోదయ-గోకవరం.: మహానుభావులు కొందరే ఉంటారని, చరిత్ర సృష్టించడం కోసమే ఎన్టీఆర్ వంటి మహనీయులు పుడతారని జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు .నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా కృష్ణుని పాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో టిడిపి నాయకులు కర్రి బండి విష్ణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని



స్థాపించడం, తొమ్మిది నెలల కాలంలోనే చరిత్ర సృష్టించి అధికారంలోకి తీసుకురావడం ఆయనకే చెల్లిందని, తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కనీస అవసరాలు, కనీస సౌకర్యాలు పేద ప్రజలకు అందాలని రాజకీయాల్లోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. సామాన్యులను ఎందరినో రాజకీయాల్లోకి తీసుకువచ్చి, విద్యావంతులు ఎందరినో రాజకీయాల్లోకి తీసుకువచ్చి, రాజకీయాల్లో ఓనమాలు తెలియని వారిని ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాల నిర్మాణం, సగం ధరకే చీర, ధోవతీ పథకం,రూ.50కే హార్స్ పవర్ విద్యుత్తు అందించడం, సింగిల్ విండో విధానంలో సహకార పరపతి సంఘాల్లో తక్కువ వడ్డీకే రుణాలు అందజేత, కరణం, మున్సబ్ వ్యవస్థల రద్దు, మండల వ్యవస్థ ఏర్పాటు, మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం వంటి అనేక నిర్ణయాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. మహిళలకంటూ గుర్తింపు వచ్చింది అంటే ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయాలే కారణమన్నారు. ఆనాడు ఆయన తీసుకున్న నిర్ణయాలే నేటికీ శిరోధార్యంగా ఉన్నాయని అన్నారు. నాడు ఎన్టీఆర్ వృద్ధులకు, వితంతువులకు పింఛన్ అందించే పథకం తీసుకొచ్చారని, నాడు ఆయన ఇచ్చిన రూ.30ల పింఛన్ నేడు రూ.4వేలకు చేరిందన్నారు. పింఛన్ అయినా, పేదలకు బియ్యం పంపిణీ అయినా, జనతా వస్త్రాలైన, తెలుగు గ్రామీణ క్రాంతిపథం అయినా పేద ప్రజలే దేవుళ్ళుగా పరిపాలన చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఆయన పరిపాలించింది కేవలం 7 ఏళ్ల 8నెలల కాలం అయినా అది ఒక చరిత్రగా నిలిచిందని, ఎన్టీ రామారావు పరిపాలన అంటే చరిత్రలో సువర్ణాక్షరాలుగా నిలిచిందన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగానిలుస్తాయన్నారు. సభా వేదికగా క్లస్టర్ ఇంచార్జ్ కన్న బాబు ఆర్ అండ్ ఆర్ కాలనీ సమస్యలను ఎమ్మెల్యే నెహ్రూకు విన్నవించగా సమస్యలన్నిటికీ త్వరలో పరిష్కారం చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా విగ్రహ దాత విష్ణు ను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, మండల కన్వీనర్ పిల్ల చంటిబాబు, మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ ,సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మనదొర , తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, సిద్ధ సత్యనారాయణ, దాసరి సీతారామకృష్ణ, బద్దిరెడ్డి బాబి, గళ్ళ రాము, గేదెల చిన్న సుబ్బారావు, గేదెల పెద్ద సుబ్బారావు,లంక హరి ,తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ వనరులు ప్రజలకు అందించటం కోసం రాజకీయాల్లోకి వచ్చా

## నా జీవితం పారదర్శకంగా ఉంటుంది అధికారం హోదా అనుభవించడానికి రాజకీయాల్లోకి రాలేదు దోపిడీదారులు క్రిమినల్స్ నుంచి రాష్ట్రాన్ని,ప్రజలను రక్షిస్తాను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




హైదరాబాద్, నేటి శుభోదయ ::: వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించడము కోసమో, అధికారం హోదాను అనుభవించడం కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక లక్ష్యం కోసం రాజకీయాల్లోకి వచ్చానని, దారి దోపిడీదారులు, బందిపోట్ల నుంచి తెలంగాణ ఆస్తులను వనరులను రక్షించి, వాటిని ప్రజలకు అందజేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సింగరేణి బొగ్గు సంస్థలకు టెండర్లపై ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ కొత్త పలుకులో తనకు తోసింది రాశాడని విమర్శించారు. ఓ కట్టు కథనాన్ని ఎవరి ప్రయోజనం కోసమో వండి వార్చాడన్నారు. టెండర్ల నిబంధనలు సింగరేణి బోర్డ్ ఖరారు చేస్తుంది మంత్రికి సంబంధం ఉండదని తెలిపారు. ఆరోపణలు వచ్చిన వెంటనే టెండర్లు రద్దు చేయాలని సూచించినట్టు తెలిపారు. తాను సింగరేణి బోర్డు సభ్యులకు చెప్పి వెంటనే సదరు బోర్డు మాత్రం టెండర్లు పిలిచిన ఇంకా ఎవరూ రాలేదని చెప్పారని అన్నారు. అయినప్పటికీ తాను టెండర్లు రద్దు చేసి ఫ్రెష్ గా పిలవమని సూచించినట్టు తెలిపారు. తాను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో సన్నిహితంగా ఉండటంతో రాధాకృష్ణకు నచ్చక వైయస్ పై ఉన్న కోపంతో నాపై ఈ వార్త రాసినట్టుగా కనిపిస్తుందని పేర్కొన్నారు. ఈ వార్త వల్ల అధికారులకు, మంత్రులకు, ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోనని స్పష్టం చేశారు. తాను ఆత్మగౌరవం కోసం బతుకుతామని, దోపిడి దారుల నుంచి రాష్ట్రాన్ని కాపాడటానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులమంతా రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనాల కోసం పనిచేస్తున్నామని చిల్లర కథనాలతో భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తాను రాజకీయాల్లోకి గాలికి రాలేదని 40 సంవత్సరాలుగా సభలో ,బయట ఉండి ప్రజల కోసం పోరాటాలు చేసి వచ్చానన్నారు. రాధాకృష్ణ తొలి పలుకును ఏం ఆశించి రాశాడో,ఎవరి మెప్పు కోసం రాశాడో బయటపడుతుందని అన్నారు. ఈ కథనంపై రాష్ట్ర ప్రజలకు నిజాలు తెలియాలని తాను స్పందించడం జరిగిందన్నారు. త్వరలో పూర్తి వివరాల తో అన్ని విషయాలు వివరిస్తానని తెలిపారు.

# నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 25, 26తేదీలలో కబడ్డీ, వాలీబాల్ పోటీలు



నేటి శుభోదయ రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 25, 26వ తేదీలలో ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్ ఓ ప్రకటన లో తెలిపారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు కబడ్డీ పోటీలు, ఓపెన్ టూ ఆల్ పద్దతిన వాలీబాల్ పోటీలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు. వాలీబాల్ లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ. 10వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 5వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కబడ్డీ లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ. 3వేలను అం దజేస్తామన్నారు. చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 24వ తేదీ లోగా తమ పేర్లను క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్ గంగాధర్ సెల్ 9010072324, క్రీడల కార్యదర్శి ఎం ప్రవీణ్ కుమార్ సెల్ 9160656956 నెంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులు ప్రధానం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 18 నేటి శుభోదయ: నందిపేట్ మండలంలో గల శ్రీ సాయి జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా కాలేజీ యాజమాన్యం ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ముందుండి అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మాయాపూర్ గ్రామవాసి సిఆర్పిఎఫ్ ఆర్మీకి ఎన్నిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 18 నేటి శుభోదయ: నందిపేట్ మండలం మాయాపూర్ గ్రామానికి చెందిన డి.హరీష్ గ్రామం నుంచి సిఆర్పిఎఫ్ ఆర్మీకు ఎంపికైన తొలి వ్యక్తిగా నిలిచి గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బ్యాగరి జీవన్ నేతృత్వంలో గ్రామ పాలకవర్గం హరీష్,అతని తల్లిదండ్రులను అభినందించింది.ఈ విజయం గ్రామ యువతకు కష్టపడితే ఏ లక్ష్యమైనా సాధ్యమేనని ప్రేరణ కల్పిస్తుందని,పట్టుదల,క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరవచ్చని హరీష్ విజయం స్పష్టంగా చాటింది.

# తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు

## - మ్యాడం రామేశ్వరావు.



రాజేంద్రనగర్,జనవరి18(నేటి శుభోదయ): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,స్వర్గీయ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ అమలవుతున్నాయని టిడిపి అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వరరావు అన్నారు.స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా అత్తాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని హైదర్గూడలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా రామేశ్వరరావు మాట్లాడుతూ..బడుగులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఎంతో మందికి ప్రయోజనం చేకూరిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనకబడిన తరగతుల కు రిజర్వేషన్లు అమలుచేసి గ్రామస్థాయిలో పటిష్టమైన నాయకత్వం ఏర్పడటానికి శ్రీకారం చుట్టాలన్నారు.గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఎన్టీఆర్ హయంలో ప్రారంభమైందన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో స్ఫూర్తిదాయకంగా నిలుస్తూ అమలవుతున్నాయని టిడిపి అధికార ప్రతినిధి మేడం రామేశ్వరరావు అన్నారు.కార్యక్రమంలో ఎనుగుల కృష్ణారెడ్డి,సోమారం రాజ్ కుమార్,బర్ల జంగయ్య,సని వెల్లి చంద్రశేఖర్ రెడ్డి,ఆగిశెట్టి బాల్ రాజ్,నాగులపల్లి వెంకటేష్,ఎండి ఆజామ్,జయవంత్ రావు,కాండా రెడ్డి,ప్రవీన్ కుమార్,రావులబాలప్ప, మురళీధర్ రావు,చంద్ర శేఖర్ పాండా,(పంతులు) ,వహీద్ ఖాన్,ఎండి బారీ,రివాజ్,రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల ప్రకారం దరఖాస్తుల స్వీకరణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 18 నేటి శుభోదయ: అధిష్ఠానం ఆదేశానుసారం రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా రిజర్వేషన్ల ప్రకారం దరఖాస్తు పత్రాల స్వీకరణ ఉంటుందని,మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన ఉన్నవాళ్లు వారి వివరాలను 19/01/2026 సోమవారం ఉదయం 10:00 గంటల నుండి కాంగ్రెస్ భవన్ నందు దరఖాస్తు చేసుకోగలరని కాంగ్రెస్ నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ తెలిపారు.రిజర్వేషన్ లు ప్రకటించక ముందు దాదాపు 400 దరఖాస్తు ఫారాలు రావడం జరిగింది,వాటి నుండి రిజర్వేషన్ అర్హత కల్గిన వారిని గుర్తించి సర్వేకి పంపుతాము అని అన్నారు.

# మేడారం మంత్రి వర్గ సమావేశం





మేడారం, నేటి శుభోదయ ::: మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం ఆదివారం రాత్రి జరిగింది. చరిత్రలో మొట్ట మొదటి సారిగా హైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం నిర్వహించారు. మేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్క-సారలక్కల సన్నిధిలో కేబినెట్ సమావేశం జరగటం ఇదే తొలిసారి. ఈ సమావేశంలో మేడారం జాతర, తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

# వెల్జాల్ లో కైట్ ఫెస్టివల్ నిర్వహించిన యువకులు



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సంక్రాంతి పండగ ముగించుకొని,గ్రామంలోని సహదేవి సముద్రం చెరువు కట్టపై కైట్ ఫెస్టివల్ పండగ ఘనంగా,విజయవంతంగా నిర్వహించడం జరిగింది.గ్రామ యువకులు నిర్వహించిన కైట్ ఫెస్టివల్ ఈ పోటీలో బత్తుల నందు యాదవ్ మరియు తిరుమణి చరణ్ తేజ్ గౌడ్ మొదటి బహుమతిగా రూ.1000/- గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసిన యువకులకు, చిన్నారులు,

# ప్రజా వాయిస్ "ఉత్తమ జర్నలిస్టు" అవార్డు అందుకున్న పన్నాల అరుణ్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 18జనవరి : ప్రజా వాయిస్ దినపత్రిక సీఈఓ మేనం శ్యామ్ జన్మదినాన్ని పురస్కరించుకొని 2025--26 సంవత్సరానికి గాను రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న రిపోర్టర్లకు "ఉత్తమ జర్నలిస్టు" అవార్డులను ప్రకటించి ఘనంగా ప్రదానం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే నిబద్ధత, నిజాయితీతో కూడిన జర్నలిజం సేవలకు గుర్తింపుగా ఈ అవార్డులను అందజేయడం జరిగింది. ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పన్నాల అరుణ్ రెడ్డి ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందుకున్నారు. జిల్లాలో ప్రజా సమస్యలపై నిరంతరం కథనాలు రాస్తూ, ప్రజల గొంతుకగా నిలుస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రజా వాయిస్ యాజమాన్యం ప్రకటించింది.



ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎనుముల రేవంత్ రెడ్డి, ఆర్మీ అధ్యక్షుడు సంగం వీరేష్ గుప్తా హాజరై, ప్రజా వాయిస్ ఛానల్ సీఈఓ మేనం శ్యామ్‌తో కలిసి అవార్డులను విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసే రిపోర్టర్లకు ఇటువంటి ప్రోత్సాహకాలు అవసరమని పేర్కొన్నారు. అవార్డు అందుకున్న అనంతరం పన్నాల అరుణ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జర్నలిజం కొనసాగిస్తానని తెలిపారు.

# ముగిసిన జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్ పోటీలు....

## ఫైనల్ విజేతగా నిలిచిన ఏ టీమ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 18 నేటి శుభోదయ: నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం నగరంలోనీ పాలిటెక్నిక్ క్రీడ మైదానంలో క్రికెట్ మ్యాచ్ పోటీలు నిర్వహించారు.ఈ ప్రెస్ క్లబ్ క్రికెట్ మ్యాచ్ లో ఏ,బి,సి మూడు టీములుగా బరిలో నిలిచాయి.ఏ టీం కెప్టెన్ గా శివ ఠాకూర్,బి టీం కెప్టెన్ గా శ్యాం సుందర్,సి టీం కెప్టెన్ గా వంగరి శ్రీనివాస్ లు ప్రాతినిధ్యం వహించారు.ఏ,బి,సి టీములను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ డ్రా పద్ధతి ద్వారా క్రికెట్ మ్యాచ్లను నిర్వహించారు.మొదటి క్రికెట్ మ్యాచ్ లో వంగరి శ్రీనివాస్ టీమ్ తో శ్యాం సుందర్ టీం తలపడగా మొదటగా బ్యాటింగ్ ఎంచుకున్న శ్యాం సుందర్ టీం నిర్ణీత 12 ఓవర్లలో 134 పరుగులు చేసింది.అనంతరం వంగరి శ్రీనివాస్ టీం బ్యాటింగ్ చేసి నాలుగు వికెట్లను కోల్పోయి 121 పరుగులు చేసింది.14 పరుగులతో శ్యాం సుందర్ టీం విజయం సాధించింది.అనంతరం రెండవ క్రికెట్ మ్యాచ్ వంగరి శ్రీనివాస్ జట్టు ఏ టీమ్ కెప్టెన్ శివ ఠాకూర్ జట్టుతో రెండో మ్యాచ్ ఆరంభమయ్యింది.రెండవ క్రికెట్ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఏ టీమ్ కెప్టెన్ శివ ఠాకూర్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 139 పరుగులు చేసింది.అనంతరం రెండో మ్యాచ్లో బ్యాటింగ్ దిగిన వంగరి శ్రీనివాస్ జట్టు12 ఓవర్లలో 89 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.ఏ టీమ్ జట్టు 52 పరుగుల తేడాతో గెలుపు సాధించి ఫైనల్ బరిలోకి వెళ్ళింది.ఫైనల్ మ్యాచ్ లో శివ ఠాకూర్ జట్టు శ్యాం సుందర్ జట్టుతో తలపడింది.. ఫైనల్ మ్యాచ్లో టాస్ గెలిచి మళ్లీ బ్యాటింగ్ ఎంచుకున్న శివ ఠాకూర్ టీమ్ నిర్ణీత 10 ఓవర్లలో 130 పరుగులు చేసింది.ఫైనల్ మ్యాచ్ రన్స్ చేదన మొదలుపెట్టిన శ్యాం సుందర్ సి టీమ్ 80 పరుగులకే కుప్ప కూలి పోయింది.ఫైనల్ మ్యాచ్లో శివ ఠాకూర్ ఏ టీమ్ జట్టు 50 పరుగుల తేడాతో విజయం సాధించడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కోటల్ పల్లి సర్పంచ్

## కండువా కప్పి ఆహ్వానించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 18 నేటి శుభోదయ: ధర్పల్లి మండలంలోని కోటల్ పల్లి సర్పంచ్ భూక్యా లత పాండు కాంగ్రెస్ పార్టీలో చేరారు.రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో భూక్యా లత పాండు కండువా కప్పుకొని పార్టీలో చేరారు.తాజాగా జరిగిన గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన భూక్యా లత పాండు తో పాటు వారి వార్డు సభ్యులు కూడా కాంగ్రెస్‌లో చేరారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు మాకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకాన్ని కలిగించాయని,ఆ నమ్మకమే కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కారణమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలరాజ్,రాజ్యం,ఆనంద్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.


# రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి.

## నిజామాబాద్ అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

## గూపన్ పల్లి,ముబారక్ నగర్ డివిజన్లలో రెండు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 18 నేటి శుభోదయ: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని నిజామాబాద్ కార్పొరేషన్ లోని గూపాన్ పల్లి డివిజన్లో కోటి రూపాయల పనులకు,ముబారక్ నగర్ డివిజన్ లో మరో కోటి రూపాయల అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు.గూపనపల్లి డివిజన్లో సీసీ రోడ్లకు,కల్వర్టులకు,డ్రైనేజీలకు కలిపి కోటి రూపాయలు నిధులతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం గంగస్థాన్ ఫేజ్ 2 లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గూపన్ పల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల హామీ ఇచ్చారు.మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమిని గ్రామస్తులు సేకరించి ఇస్తే వెంటనే నిర్మాణం కోసం పనులు చేపడతామని అన్నారు.గంగస్థాన్ ఫేజ్ 2 లో రోడ్లు,డ్రైనేజీలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చేపట్టామని అన్నారు.గుపన్ పల్లి డివిజన్ కి ఇప్పటివరకు 6 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టమని గుర్తుచేశారు.గత ప్రభుత్వం గుపన్ పల్లిని మర్చిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో గుపన్పల్లికి 6 కోట్ల నిధులు అభివృద్ధి చేశామని అన్నారు.ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి అందుతున్నాయని ఆయన అన్నారు.అనంతరం ముబారక్ నగర్ డివిజన్లో ఏర్పాటుచేసిన కోటి రూపాయలు నిధులతో డ్రైనేజీ,సిసి రోడ్లు,కల్వర్టులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీ ప్రియనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ..ముబారక్ నగర్ డివిజన్ కి ఇప్పటివరకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేసి వివిధ రకాల పనులు చేపట్టమని అన్నారు.ప్రస్తుతం కోటి రూపాయలతో ముబారక్ నగర్ లోని లక్ష్మీ ప్రియ నగర్,జనప్రియ నగర్,వివిధ కాలనీలలో సీసీ రోడ్లు,కల్వర్టులు,డ్రైనేజీల కొరకు కోటి రూపాయల నిధులతో శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ముబారక్ నగర్ డివిజన్లో అభివృద్ధి పథంలో నడిపించడమే నా ధ్యేయమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు సంవత్సరాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ,ప్రతి పేదవాడికి ప్రతి సంక్షేమ పథకం అందాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంత కృషి చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు పెద్దపీట వేసిందని,వడ్డీ లేని రుణాలు,అద్దె బస్సులు,ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇల్లు,ఉచిత రేషన్ కార్డు,ఉచిత సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు.లక్ష్మీ ప్రియ నగర్,జనప్రియ నగర్,తారక నగర్ లలో రోడ్లు,డ్రైనేజీలు వేసామని అన్నారు.త్వరలో నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు వస్తున్నాయని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి,నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,నిజామాబాద్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి అవుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.సిడిపి నిధులతో 10 లక్షల రూపాయలతో మహిళా భవనం కట్టిస్తానని హామీ ఇచ్చారు.కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ కూడా నిర్మిస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎడ్యుకేషన్ కు ఎక్కువ నిదులు ఇచ్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.నిజామాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు.నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా నిర్మించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.నిజామాబాద్ చుట్టూ రింగ్ రోడ్ కు ప్రతిపాదనలు పంపించామని అన్నారు.నిజామాబాద్ కార్పొరేషన్ ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి,యూత్ నాయకులు నరేష్,గుపన్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సందీప్,ముబారక్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిరంజీవి,సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్ హనుమండ్లు,మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి,లక్ష్మీ ప్రియ నగర్ కాలనీ అధ్యక్షులు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నేటితో శబరిమల ఆలయం మూసివేత.. ఆదాయం ఎంతంటే?



తిరువనంతపురం: కేరళలోని శబరిమలలో నేటి(సోమవారం)తో ఆలయంలోకి దర్శనాలు ముగుస్తున్నాయి. మకరవిళక్కు ఉత్సవం ముగింపు దశకు చేరడంతో నేడు రాత్రి 10 గంటల తర్వాత భక్తులను ఆలయంలోకి అనుమతించరు. రాత్రి సారంకుతికి ఊరేగింపు ఉంటుంది. ఈ సంవత్సరం మకరవిళక్కు యాత్ర సాయంత్రం పూజ తర్వాత గురుతితో ముగుస్తుంది. శబరిమల శ్రీ ధర్మశాస్తా సన్నిధానం సోమవారం వరకు భక్తుల దర్శనం కోసం తెరిచి ఉంటుంది. రాత్రి 10 గంటలకు జరగనున్న అథాళ పూజ వరకు యాత్రికులకు ప్రార్థనలు చేయడానికి అనుమతి ఉంటుంది. సాయంత్రం 6 గంటలలోపు పంబ చేరుకున్న యాత్రికులను దర్శనం కోసం సన్నిధానం వద్దకు వెళ్లడానికి అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. ఆలయాన్ని పవిత్ర ఆభరణాలతో (తిరువాభరణం) అలంకరించిన తర్వాత ప్రత్యేక దర్శనం నిన్న పూర్తయింది. పందలం కుటుంబ ప్రతినిధి పునర్ధం నల్ నారాయణన్ వర్మ హాజరైన ఉచ్చ పూజ సందర్భంగా తిరువాభరణాన్ని అలంకరించారు. సాయంత్రం దీపారాధన కూడా తిరువాభరణంతో జరిగింది. ఈ పుణ్యకాలం నాటి నెయ్యాభిషేక ఆచారం ఈరోజుతో ముగుస్తుంది. నెయ్యభిషేకం ఉదయం 10 గంటల వరకు మాత్రమే జరుగుతుంది. ఆ తర్వాత, పండళం కుటుంబ ప్రతినిధి సమక్షంలో జరిగే కలభాభిషేకానికి సన్నాహకంగా గర్భగుడి మరియు ఆలయ ప్రాంగణాన్ని కడిగి శుభ్రం చేస్తారు. తంత్రి కందరారు మహేష్ మోహనరు నేతృత్వంలో కలభ పూజ, తరువాత కలభాభిషేకం జరుగుతుంది. నిన్న సాయంత్రం దీపారాధన తర్వాత , పవిత్ర పడి పూజ జరిగింది. పర్వతారోహణ పూర్తి చేసిన యాత్రికులు సాయంత్రం 5 గంటల నుండి దిగువ ఆలయ ప్రాంగణంలో ఈ ఆచారాన్ని చూడటానికి వేచి ఉన్నారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రాంగణం పూర్తిగా రద్దీగా మారింది. పడి పూజ తర్వాత పవిత్ర పద్దెనిమిది మెట్లను ఎక్కడానికి భారీ రద్దీ ఏర్పడింది. వర్చువల్ క్యూ సిస్టమ్ ద్వారా 30,000 మంది యాత్రికులకు మరియు స్పాట్ బుకింగ్ ద్వారా 5,000 మంది యాత్రికులకు దర్శన అనుమతి మంజూరు చేయబడింది. అయితే , దర్శనం కోసం ఆలయానికి భక్తులు గణనీయంగా పెద్ద సంఖ్యలో రావడంతో రద్దీ పెరిగింది.

### రికార్డు ఆదాయం..

ఇక, ఈ ఏడాది శబరిమలకు రికార్డు సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఇప్పటి వరకు దాదాపు 52 లక్షల మంది అయ్యప్ప భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్టు తెలిసింది. అలాగే, 2026లో శబరిమల యాత్ర చరిత్రలోనే అత్యధికంగా రూ.435 కోట్లు ఆదాయం వచ్చింది. గతేడాది కంటే ఈ సంవత్సరం ఆలయం ఆదాయం దాదాపు 70-80 కోట్ల వరకు పెరిగినట్టు సమాచారం. ఇదిలా ఉండగా.. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనం కోసం భారీగా భక్తులు తరలి వచ్చిన విషయం తెలిసిందే. జ్యోతి దర్శనంతో వేలాది మంది భక్తులు పులకించిపోయారు. హరిహర సుతుడైన స్వామి అయ్యప్పను స్మరిస్తూ స్వామియే శరణం అయ్యప్ప అన్న శరణుఘోషలతో శబరిగిరులు ప్రతిధ్వనించాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అంతకుముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. అనంతరం మూలమూర్తికి హారతి నిచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను తొలగిస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమైంది.

# రిసార్ట్‌లో 'షిండే' కార్పొరేటర్లు.. వీడని 'మేయర్' ఉత్కంఠ




ముంబై: బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)ఎన్నికల్లో బీజేపీ కూటమి స్పష్టమైన విజయం సాధించినప్పటికీ, ముంబై రాజకీయాల్లో ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. ఎన్నికల్లో బీజేపీ ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, సొంతంగా మేజిక్ ఫిగర్‌ను దక్కించుకోలేదు. దీంతో పార్టీకి ఫిరాయింపుల భయం పట్టుకుంది. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. మిత్రపక్షమైన బీజేపీ నుండే ఏవైనా 'ఆపరేషన్లు' జరుగుతాయేమోనన్న అనుమానంతో, కొత్తగా ఎన్నికైన తమ శివసేన కార్పొరేటర్లను బాంద్రాలోని ఓ రిసార్ట్‌కు తరలించారు. మేయర్ ఎన్నిక పూర్తయ్యే వరకు షిండే వర్గం ఈ 'రిసార్ట్ పాలిటిక్స్' వ్యూహాన్ని అమలు చేయనున్నదని తెలుస్తోంది.

### మ్యాజిక్ ఫిగర్‌కు అంచున ఎన్‌డీఏ కూటమి

మొత్తం 227 స్థానాలున్న బీఎంసీలో మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు 114 స్థానాల మద్దతు అవసరం. తాజా ఫలితాల్లో బీజేపీ 89 స్థానాలను గెలుచుకోగా, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 29 స్థానాల్లో విజయం సాధించింది. ఇవి రెండూ కలిపితే ఎన్‌డీఏ కూటమి బలం 118కి చేరింది. ఇది మ్యాజిక్ ఫిగర్ కంటే కేవలం నాలుగు సీట్లు మాత్రమే ఎక్కువ. ఈ స్వల్ప ఆధిక్యం కారణంగా, ఏ చిన్నపాటి చీలిక వచ్చినా మేయర్ పీఠం చేజారిపోయే ప్రమాదం ఉంది.

### శివసేన ఐక్యంగా ఉంటే..

మరోవైపు శివసేన (యూబీటీ) 65 స్థానాలను గెలుచుకుంది. ఒకవేళ శివసేన ఐక్యంగా ఉండి ఉంటే, ఉద్ధవ్, షిండే వర్గాల సీట్లు కలిపి (65o29) 94 అయ్యేవని, అది బీజేపీ (89) కంటే ఎక్కువని విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్‌తో పొత్తు ఉండి ఉంటే ఫలితాలు పూర్తిగా తారుమారయ్యేవని అంటున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే ధీమా వ్యక్తం చేశారు. బీఎంసీపై పట్టు కోల్పోయినప్పటికీ, ముంబై మేయర్‌గా శివసేన (యూబీటీ) అభ్యర్థిని చూడాలన్న తన కల ఇంకా చెదరలేదని, దేవుడు అనుగ్రహిస్తే అది సాధ్యమేనని ఆయన వ్యాఖ్యానించారు.

### పార్టీలో అసంతృప్తి

బీజేపీ అత్యధిక సీట్లు గెలిచినప్పటికీ, ఆశించిన ఫలితాలు రాకపోవడంతో పార్టీలో అసంతృప్తి నెలకొంది. ఎన్నికలకు ముందు 155 పైగా స్థానాల్లో పోటీ చేసి, కనీసం 110-125 సీట్లు గెలవాలని బీజేపీ తన లక్ష్యంగా పెట్టుకుంది. కానీ షిండే వర్గం గట్టిగా పట్టుబట్టి 91 సీట్లు తీసుకోవడంతో, బీజేపీ 137 స్థానాల్లోనే పోటీ చేయాల్సి వచ్చింది. చివరకు 89 సీట్లతో సరిపెట్టుకోవాల్సి రావడంతో పార్టీ నాయకత్వం నిరాశలో ఉంది. ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుండి చేర్చుకున్న 11 మంది సిట్టింగ్ కార్పొరేటర్లు కూడా ఓడిపోవడం గమనార్హం. ముంబై బీజేపీ యూనిట్‌లో సమన్వయ లోపం, అభ్యర్థుల ఎంపికలో పొరపాట్లు, రాజ్, ఉద్ధవ్ ఠాక్రేలు లేవనెత్తిన మరాఠీ ఆత్మగౌరవం నినాదాన్ని తిప్పికొట్టలేకపోవడమే ఈ ఫలితాలకు కారణమని బీజేపీ నేతలు అంటున్నారు.

## బాంబు బెదిరింపు.. 'ఇండిగో' ఎమర్జెన్సీ ల్యాండింగ్



లక్నో: ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో లక్నో విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ఆదివారం ఉదయం ఢిల్లీ నుండి పశ్చిమ బెంగాల్‌లోని బాగ్డోగ్రాకు వెళ్తున్న 6ఈ 6650 విమానాన్ని, ముందస్తు జాగ్రత్త చర్యగా దారి మళ్లించారు. విమానం లక్నోలో సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే, భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమై విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. ఈ ఘటనపై ఏసీపీ రజనీష్ వర్మ మాట్లాడుతూ, విమానంలోని టాయిలెట్‌లో ఉన్న ఒక టిష్యూ పేపర్‌పై బాంబు ఉన్నట్లు రాసి ఉన్న సందేశం దొరికిందన్నారు. సిబ్బంది వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో పైలట్లు విమానాన్ని అత్యవసరంగా లక్నోకు మళ్లించాల్సి వచ్చింది. ఘటనా సమయంలో విమానంలో పైలట్లు, సిబ్బందితో కలిపి మొత్తం 238 మంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. బాంబు బెదిరింపు వార్తతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. విమానం లక్నోలో సురక్షితంగా దిగడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నారని అధికారులు ధృవీకరించారు. ప్రస్తుతం లక్నో విమానాశ్రయంలో భద్రతా దళాలు విమానాన్ని పూర్తిగా అదుపులోకి తీసుకుని, తనిఖీలు నిర్వహిస్తున్నాయి. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో అణువణువూ గాలిస్తున్నారు. తనిఖీలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

## ఏపీ డీజీపీకి వైఎస్సార్‌సీపీ లేఖ



తాడేపల్లి: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో వైఎస్సార్‌సీపీకి చెందిన దళిత కార్యకర్త మంద సాల్మన్ దారుణ హత్యపై రాష్ట్ర డీజీపీకి వినతిపత్రం సమర్పించాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు తమకు సోమవారం (19వ తేదీ)నాడు అపాయింట్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి.. రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. ఊరు విడిచి ఎక్కడో తలదాచుకుంటూ, తన భార్యను చూసేందుకు వచ్చిన వైఎస్సార్‌సీపీ దళిత కార్యకర్త మంద సాల్మన్‌ను పిన్నెల్లిలో దారుణంగా ఐరన్ రాడ్లతో కొట్టి హత్య చేశారని.. రాష్ట్రంలో పూర్తిగా దిగజారిన శాంతిభద్రతలకు ఈ ఘటన ఒక ఉదాహరణగా నిలుస్తోందని లేళ్ల అప్పిరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి దళితులకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోతోందని, ముఖ్యంగా వైఎస్సార్‌సీపీ దళిత కార్యకర్తలు ప్రాణ భయంతో బిక్కుబిక్కు మంటున్నారని ఆయన తెలిపారు. సాల్మన్ హత్య కేసులో వేగంగా దర్యాప్తు పూర్తి చేసి, బాధ్యులకు తగిన శిక్ష పడేలా చూడాలని డీజీపీని కోరనున్నట్లు లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు.

## చంద్రబాబూ.. ఇదేం పాలన..?: బొత్స



విశాఖపట్నం: ఈ ఏడాది ఏ వర్గానికి సంక్రాంతి పండగ సంతోషం లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పండగ ముందే మద్యం ధర పెంచారు.. భూముల విలువ కూడా పెంచేశారు.. భూములు కొనాలంటే షాక్ కొట్టేలా ఉన్నాయి. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. ఇప్పటికీ యూరియా అధిక ధరకే దొరుకుతుంది" అంటూ మండిపడ్డారు. "విద్యార్థుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ ప్రభుత్వం వచ్చాక రూ. 5వేల 600 కోట్ల బకాయిలు ఉన్నాయి. రెండు నెలల నుంచి ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు జీతాలు కూడా ఇవ్వలేదు. ఆరోగ్యశ్రీ పూర్తిగా అటకెక్కిపోయిందని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్ట్ వైఎస్సార్‌సీపీ హయాంలోనే వచ్చింది. గ్రీన్ కో కంపెనీకి అభినందనలు. మేము పారిశ్రామిక వేత్తలను ప్రోత్సాహించాం. రియల్ ఎస్టేట్ కంపెనీలకు మేము భూములు ఇవ్వలేదు" అని బొత్స పేర్కొన్నారు. ..ఈ రెండేళ్లలో రైతులకు చంద్రబాబు ప్రభుత్వం ఏం చేసింది?. ప్రభుత్వం నుంచి ఎవరైనా సమాధానం చెప్పండి. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా?. గతంలో ఎప్పుడైనా గ్రామ బహిష్కరణ ఉందా..?. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా..?. ఊరిలోకి వస్తే మనుషుల్ని చంపేస్తారా..?. దహన సంస్కారాలకు వెళ్లాలంటే ఆధార్ కార్డులు చూపించి వెళ్ళాలా?. పవన్ కళ్యాణ్ పెద్ద పెద్ద మాటలు చెప్తారు కదా. ఇలాంటి ఘటనలపై ఎందుకు మాట్లాడటం లేదు. ..సాల్మన్ హత్య అత్యంత దారుణం. ప్రజాస్వామ్యానికి మన దేశం తల్లి లాంటిది అని ప్రధాని మోదీ అంటున్నారు.. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా..?. ప్రధాని రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ బహిష్కరణలపై కూడా స్పందించాలి. కూటమి పాలనలో ఏమి జరుగుతుందో ప్రధాని తెలుసుకోవాలి. సాల్మన్ హత్య అత్యంత దారుణం.. తీవ్రంగా ఖండిస్తున్నాం.. చంద్రబాబు.. ఇదేనా పరిపాలన..? ..ఏం చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకున్నావ్.. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, సామాన్యులకు ఎక్కడా మేలు చేయడం లేదు. వైఎస్సార్ సంక్షేమ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు. సంక్రాతి మూడు రోజులు.. ఏ టీవీ చూసినా.. కోడి పందాలే. రాష్ట్రంలో పరిస్థితులు దిగజారిపోతున్నాయి. ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ఎక్కడా అందుబాటులో ఉండటం లేదు. పరిశ్రమలతో మా హయాంలో జరిగిన ఒప్పందాలు జరిగాయి. ఇప్పుడు అవే ఒప్పందాలు కార్యరూపం దాల్చుతున్నాయి" అని బొత్స చెప్పారు.

## ఎన్నికల సంఘానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ




హైదరాబాద్: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి రాసింది. అందులో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అనుమతి తెలిపింది. అంతేకాదు.. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, రిజర్వేషన్ల నివేదికను కూడా ఖరారు చేసి పంపినట్లు పేర్కొంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎన్నికల సంఘానికి పంపిన నివేదికలో 121 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్ల రిజర్వేషన్లు ఖరారు చేసిన వివరాలు ఉన్నాయి. ఈ రిజర్వేషన్ల ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థలలో మహిళలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు తగిన రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయని, ఇకపై ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం మాత్రమే మిగిలిందని అధికార వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం రెండు మూడు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనుంది.

# ఇరాన్‌పై వేలాడుతున్న అమెరికన్ కత్తి !



దాడులు చేస్తామన్న తన హెచ్చరికల కారణంగానే 800 మందిని ఉరితీసేందుకు నిర్ణయించిన ఇరాన్ వెనక్కు తగ్గిందని అమెరికా ప్రకటించింది. తామసలు అలాంటి ఆలోచనే చేయలేదని, తమ మీద యుద్ధానికి దిగితే ప్రతిఘటిస్తామని ఇరాన్ హెచ్చరించింది. సౌదీ అరేబియాతో సహా ఎవరూ మద్దతు తెలపకపోవటం, వ్యూహాత్మకంగా అయినా కావచ్చు అమెరికా ప్రస్తుతానికి వెనక్కు తగ్గిందని చెబుతున్నారు. బహుశా ఈ కారణంగానే కావచ్చు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించిన ఇరాన్ తిరిగి తెరిచింది. గురువారంనాడు భద్రతా మండలి అత్యవసర సమావేశం జరిపి ఇరాన్‌లో ఉన్న పరిస్థితిని, అమెరికా బెదిరింపుల గురించి చర్చించింది. ఎవరికి వారు తమ ఎత్తుగడలతో ముందుకుపోతున్నారు. ఒకవైపు కొన్ని ప్రాంతాల నుంచి మిలిటరీ ఉపసంహరణ వార్తలతో పాటు మరింతగా బలగాలను సమీకరిస్తున్నదనే విషయాలు కూడా వెల్లడైనందున అమెరికా సామ్రాజ్య వాదుల మాటలను నమ్మటానికి లేదు. ఇరాన్ను, ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకు చూస్తున్నట్లుగా కనిపిస్తున్నది. తాము సంఘర్షణ కోరుకోవటం లేదని, అమెరికా గనుక దాడులకు దిగితే తగిన విధంగా స్పందిసామని, తమ దేశంలో ఆందోళనల వెనుక వాషింగ్టన్ హస్తం ఉందని భద్రతా మండలిలో ఇరాన్ ప్రతినిధి పేర్కొన్నాడు. నిరసనలకు టెహరాన్ పాలకులే కారణమని అమెరికా ఆరోపించింది తప్ప ట్రంప్ చెప్పినట్లుగా దాడులు జరుపుతామనే పదజాలం భద్రతామండలిలో లేదు. అక్కడ జరిగిన ఉదంతాల్లో 150మంది వరకు భద్రతా సిబ్బంది కూడా మరణించారని వస్తున్న వార్తలు నిజమే అయితే నిరసనలు ఒక పథకం ప్రకారమే జరిగినట్లు చెప్పవచ్చు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేసినందున ప్రపంచ మీడియాలో వస్తున్న సమాచారమంతే అమెరికా కనుసన్నలలో నడిచే వార్తా సంస్థల కథనాలే గనుక వాటిని నమ్మటానికి లేదు. ఐరాస అధికారి కూడా అవునని, కాదని చెప్పలేమని పేర్కొన్నారు. అమెరికా యత్నాలను సౌదీ అరేబియా వ్యతిరేకించింది. ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం జరిగిన 1979 నుంచి అమెరికా ప్రభావంలో ఉన్న సౌదీ అరేబియా టెహరాన్‌తో శత్రుపూరిత సంబంధాలలో ఉంది. చైనా మధ్యవర్తిత్వంలో 2023లో రెండు దేశాలూ సాధారణ సంబంధాలు నెలకొల్పుకున్నాయి. ఇరాన్‌లో జరుగుతున్న ఆందోళనలు దాని అంతర్గత అంశమని, అక్కడి పాలకులను మార్చాలా లేదా అనేది ఇరానియన్లు నిర్ణయించుకోవాలి తప్ప వేరేవారెలా నిర్ణయిస్తారని సౌదీ విదేశాంగ మంత్రి జుబేర్ ప్రశ్నించటం ఒక కీలక పరిణామంగానూ, ఈ వైఖరి కారణంగా ట్రంప్ వెనక్కి తగ్గినట్లు కూడా చెబుతున్నారు. ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ విపరీతంగా పతనం కావటంతో ఆందోళన వెలిబుచ్చుతూ రాజధాని టెహరాన్ గ్రాండ్ బజార్ వర్తకులు డిసెంబరు 28న ప్రారంభించిన ఆందోళన దేశమంతటికీ విస్తరించింది. మన ఒక రూపాయికి 465 ఇరానియన్ రియాల్స్ సమానం. నిరసనలను ఉక్కుపాదంతో అణచివేసినట్లు వందలాది మంది మరణించినట్లు వచ్చిన వార్తలు సందేహాస్పదంగా ఉన్నాయి. అయితే ఇరాన్ పాలకులు అణచివేతకు పెట్టింది పేరు గనుక అసలేమీ జరగలేదని అనుకోరాదు. గతమంతా ఘనంగా ఉన్నట్లు ఇప్పటి పాలకులే ప్రాణాలు తీస్తున్నట్లు పశ్చిమదేశాల మీడియా చిత్రిస్తున్నది. మహమ్మద్ రెజా పహ్లవీ రాజుగా ఉన్న సమయంలో తన ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిని, తిరుగుబాటు చేసిన వారిని 60వేల మంది వరకు చంపివేసినట్లు 1979లో అధికారానికి వచ్చిన ఇస్లామిక్ ప్రభుత్వం ప్రకటించింది. మాజీ రాజు వారసుడు 17 సంవత్సరాల రెజా పహ్లవీ విప్లవ సమయంలో అమెరికాలో ఉన్నాడు, తరువాత అక్కడే స్థిరపడ్డాడు. ఇప్పుడు అతన్ని రాజుగా చేయాలని ఇరానియన్లు కోరుతున్నట్లు అమెరికా ప్రచారం చేస్తున్నది. అసలు ఇరాన్‌కు అమెరికాకు ఉన్న పంచాయతీ ఏమిటన్నది అనేక మందిలో ఉన్న ప్రశ్న. రాజు షా హయాంలో 1968లో అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం(ఎన్‌పిటి)పై ఇరాన్ సంతకం చేసింది. 1979లో కొత్త ప్రభుత్వం అమెరికా వ్యతిరేక వైఖరిని అనుసరించటంతో దాన్ని ఎలాగైనా అస్థిరపరచాలని అప్పటి నుంచి పెంటగన్, సిఐఎ చేయని కుట్రలేదు. 1980 ఇరాక్‌తో అమెరికా దాడులు చేయించింది. ఆ యుద్ధం ఎనిమిది సంవత్సరాల పాటు సాగింది, సద్దామ్ హుసేన్‌కు అన్ని రకాలుగా అమెరికా సాయపడింది. మరోవైపున ఎన్‌పిటి ఒప్పందాన్ని ఉల్లంఘించి అణు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఇరాన్‌పై ప్రచారం చేసింది. ఐరాస ద్వారా ఆంక్షలను విధించింది. అది చివరకు చినికి చినికి గాలి వానలా మారినట్లు ఎన్‌పిటితో తమకు సంబంధం లేదని అణు కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఇరాన్ ప్రకటించింది. 2016లో ఇదే ట్రంప్ నాయకత్వంలో ఐదు భద్రతా మండలి దేశాలు, జర్మనీ ఒక ఒప్పందం చేసుకొని క్రమంగా ఆంక్షలు ఎత్తివేస్తామని ప్రకటించాయి. అయితే 2018లో ఏకపక్షంగా ట్రంప్ ఒప్పందం నుంచి వైదొలిగి తిరిగి కయ్యానికి కాలుదువ్వాడు. మొత్తం మీద చూసినపుడు తనకు లొంగని ఇరాన్‌పై కక్ష సాధించేందుకు అమెరికా కుట్రలకు కొనసాగిస్తూనే ఉంది. తాజా పరిణామాలు దానిలో భాగమే. ముందే చెప్పినట్లు ఎప్పుడు ఇరాన్‌పై దాడి చేస్తుందో తెలియదు, అమెరికా వైఖరిని యావత్ ప్రజాస్వామిక శక్తులు ఖండించాలి. ఇరాన్ పాలకుల గతాన్ని చూసినపుడు ఇప్పుడు జరుగుతున్న అణచివేత చర్యలను వ్యతిరేకించాల్సిందే. అయితే ఆ పేరుతో అమెరికా జోక్యం చేసుకోవటాన్ని కూడా అంగీకరించకూడదు. ఒక దేశ భవిష్యత్‌ను నిర్ణయించటానికి, పాలకులను మార్చటానికి మరోదేశానికి ఎలాంటి హక్కులేదు. తేల్చుకోవాల్సింది ఇరానియన్లు తప్ప ఇతరులు కాదు !

# బ్యాగ్ బరువు ఉండదక్కడ!



దేశంలో విద్యను ఒక సామాజిక హక్కుగా కాకుండా, మార్కెట్ వస్తువుగా మార్చే ప్రయత్నాలు పెరుగుతున్న ఈ కాలంలో విద్యావిధానంలో కేరళ రాష్ట్రం తీసుకొస్తున్న మార్పులు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేక చర్చకు దారితీస్తున్నాయి. విద్యార్థులు బడికి వెళ్లాలంటే పుస్తకాల సంచి భుజంపై వేసుకుని వెళ్లాల్సిందే. ఆ బరువు మోయలేక చిన్నారులు ఎన్ని ఇబ్బందులు పడుతుంటారో ప్రతి ఒక్కరూ కళ్లారా చూస్తున్నదే. బరువును తగ్గించేందుకు పలు రాష్ట్రాలు ప్రయత్నాలు చేశాయి. పూర్తిస్థాయిలో ఆ భారం లేకుండా చేయలేకుండా పోతున్నాయి. అయితే, కేరళలోని ఎల్డీఎఫ్ సర్కారొ విద్యార్థులు బరువున్న బ్యాక్‌ప్యాక్‌లతో కాకుండా బ్యాగులు తేలికగా ఉండేలా చర్యలు తీసుకుని శభాష్ అనిపించుకుంది. స్కూల్‌బ్యాగుల బరువును తగ్గించడం, బ్యాక్‌బెంచర్లు లేని తరగతి గదులను సృష్టించడం అనే ప్రతిపాదనను ఆ రాష్ట్ర పాఠ్య ప్రణాళిక స్టీరింగ్ కమిటీ ఆమోదించింది. ఇప్పటికే ఎన్నో ప్రజాస్వామిక నిర్ణయాలకు కేంద్ర బిందువుగా నిలిచిన కేరళ ఒకటి ఆరు తరగతుల పిల్లలకు బ్యాగ్ భారం తప్పించబోతుంది. దేశంలోని అక్షరాస్యత విషయంలో దేశంలోనే నెంబర్‌వన్ స్థానంగా నిలిచిన కేరళ.. దాన్ని అలానే కొనసాగిం చేందుకు, విద్యార్థులు పాఠశాలలకు పరుగులు తీసేలా వెసులుబాటు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం మెచ్చుకోదగింది. దేశంలోని ఆయా రాష్ట్రాల పరిస్థితిని పరిశీలిస్తే, విద్యార్థులపై మోపడుతున్న భారం ఎంత తీవ్రమైందో అందరికీ తెలిసిందే. దీనిపై న్యాయస్థానాలు ఎంత మొత్తుకున్నా అమలు చేయించాల్సిన ప్రభుత్వాల మార్గదర్శకాలు కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థల లాభాపేక్ష ముందు నిర్వీర్యమవుతున్నాయి. అనేక రాష్ట్రాల్లో ఇప్పటికీ ఒకటి నుంచి ఐదో తరగతి చదువుతున్న చిన్నారులే తమ శరీర బరువులో మూడోవంతుకు పైగా బరువైన బ్యాగులు మోస్తున్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు నోట్‌బుక్స్, గైడ్‌లు, వర్క్‌బుక్స్, ప్రయివేట్ పాఠశాలల అదనపు మెటీరియల్ అన్నీ కలిపి బ్యాగ్‌భారంగా మారింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, న్యాయస్థానాల సూచనలు ఉన్నప్పటికీ అవి కాగితాలకే పరిమితమయ్యాయి. పిల్లలు చదువుకోడానికి పాఠశాలకు వెళ్లాలా లేక శ్రమను మోయడానికి కూలీల్లా మారాలా అన్న స్థాయికి వెళ్లింది. కేరళ మాత్రం ఈ సమస్యను పాలనా అంశంగా కాకుండా, బాలల హక్కుల ప్రశ్నగా చూసింది. ఈ విధానం ద్వారా అవసరం లేని పుస్తకాలను తగ్గించడం, తరగతిలోనే ఎక్కువగా నేర్పడం, డిజిటల్ వనరులను వినియోగించడం ద్వారా పిల్లలపై భారం తగ్గించాలని అనుకోవడం హర్షనీయం. పుస్తకాలు స్కూల్స్‌లోనే ఉంచేలా ఏర్పాట్లు చేయనుంది. హోం వర్క్ ఉండదు. చదువంటే భయం కాదు, ఆనందం కావాలన్న భావన విధానాల రూపంలోకి తీసుకొచ్చింది. ప్రయివేటీకరణ, కోచింగ్ సంస్కృతి, మార్కుల పోటీతో విద్యార్థులపై పెరుగుతున్న మానసిక-శారీరక ఒత్తిడికి భిన్నంగా కేరళ విద్యావిధానం మానవీయతను, సమానత్వాన్ని కేంద్రంగా పెట్టింది. తరగతి గదిలో ముందు బెంచ్, వెనుక బెంచ్ అనే విభజన కేవలం కూర్చునే పద్ధతి మాత్రమే కాదు; అది సామాజిక అసమానతల ప్రతిబింబం. కొందరిని 'ప్రతిభావంతులు', మరికొందరిని 'అలసత్వం'గా ముద్రవేసే ఈ విధానాన్ని కేరళ సవాలు చేయడం మామూలు విషయం కాదు. వృత్తాకారంగా, సమూహాలుగా కూర్చునే విధానం ద్వారా ప్రతి విద్యార్థికీ సమాన అవకాశాలు కల్పించాలన్న దృక్పథం అక్కడ అమలవుతోంది. ఇది విద్యలో ప్రజాస్వామ్య విలువలను బలపరుస్తుందనేది విద్యావేత్తల ప్రగాఢ విశ్వాసం. దేశంలోని చాలా రాష్ట్రాల్లో మాత్రం ఇప్పటికీ విద్యా ప్రమాణం అంటే ఎక్కువ పుస్తకాలు, అధిక హోంవర్క్, ఎక్కువ పరీక్షలేనన్న అపోహ బలంగా ఉంది. ఫలితంగా పిల్లల్లో ఒత్తిడి, ఆందోళన, శారీరక సమస్యలు పెరుగుతున్నాయి.

లవిద్యార్థుల మానసిక ఆరోగ్యంపై పెరుగుతున్న చర్చలు కూడా ఈ వ్యవస్థ వైఫల్యాన్ని సూచిస్తున్నాయి. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు చదువు ఎలా చెప్పాలన్నా ఆలోచన నుంచి ఎంత త్వరగా సిలబస్ పూర్తి చేసి పరీక్షలకు సిద్ధం చేయాలనేది బలంగా నాటుకు పోయింది. ఈ నేపథ్యంలో కేరళ మోడల్ ఒక హెచ్చరికలా, ఒక మార్గదర్శకంలా నిలుస్తోంది. పరీక్షలను పూర్తిగా తొలగించకపోయినా, అవే ప్రతిభకు ఏకైక ప్రమాణమనే భావనకు తావు ఇవ్వడం లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు చాలారాష్ట్రాల్లో కేరళ విద్యావిధానంలో అమలువుతున్న కొన్నింటిని తీసుకుని అమలు చేస్తున్నాయి. నేటి భారత విద్యావ్యవస్థకు కావలసింది మార్కుల పరుగు కాదు, కోచింగ్ సంస్కృతి కాదు, ఒత్తిడి కాదు; ఆలోచించే, ప్రశ్నించే, మానవీయ విలువలతో కూడిన మనిషిని తయారుచేసే విద్య. ఆ దిశగా కేరళ విద్య మోడల్ ఒక స్పష్టమైన దారి చూపుతోంది. దేశవ్యాప్తంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పాఠాలు నేర్చుకుంటే, భారత విద్యావ్యవస్థ మరింత మానవీయంగా, సమానత్వాన్ని ప్రతిబింబించే విధంగా మారుతుంది. అప్పుడే విద్య నిజంగా జీవితానికి వెలుగును ప్రసాదిస్తుంది.

# ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం



అఅరణ్య సంస్కృతి, గిరిజన సంప్రదాయాలు, ధైర్యం, త్యాగాల గాథలు కలసి రూపుదిద్దుకున్న మహోత్సవమే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన ఈ ఉత్సవం, ప్రతి రెండేళ్లకోసారి లక్షలాది భక్తులను అటవీ గర్భంలోకి ఆహ్వానిస్తుంది. విగ్రహాలకన్నా ప్రకృతినే దేవతగా కొలిచే అరుదైన సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఈ జాతర, తెలంగాణ గిరిజనుల ఆత్మగౌరవం, చారిత్రక పోరాటాల ప్రతీకగా నేటికీ విశ్వవ్యాప్త గుర్తింపును పొందుతోంది. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను 'దక్షిణ భారత కుంభమేళా'గా పిలుస్తారు. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే ఈ జాతరకు దేశం నలుమూలల నుంచీ దర్శించుకునేందుకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం 2014లో మేడారం జాతరను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 251 కోట్ల రూపాయల బడ్జెట్‌ను మంజూరు చేసింది. ఈ నెల 28 నుండి 31 వరకు నాలుగు రోజులపాటు సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహించనున్నారు.

చరిత్ర ప్రకారం..

సమ్మక్క-సారలమ్మలను వనదేవతలుగా పూజించడానికి గల కారణాలను పరిశీలిస్తే ఆసక్తికరమైన చరిత్ర కనిపిస్తుంది. పూర్వం కోయ దొరలు వేట కోసం అడవికి వెళ్లిన సందర్భంలో, పెద్దపులుల కాపలా మధ్య ఓ పసిపాప కనిపించిందట. ఆ శిశువును కోయలు తమ గుడారానికి తీసుకెళ్లి పెంచుకున్నారు. ఆ పాప వారి జీవితంలోకి వచ్చినప్పటి నుంచి కోయలకు శుభాలు కలగడంతో, ఆ పాప కొండదేవత అవతారమేనని వారు నమ్మారు. మాఘ శుద్ధ పౌర్ణమి రోజున ఆ పాపకు సమ్మక్క అని నామకరణం చేశారు. కాకతీయుల కాలంలో ప్రస్తుతం జగిత్యాల జిల్లా ప్రాంతంలోని పొలవాసను గిరిజన దొర మేడరాజు పాలించేవాడు. మేడరాజు సమ్మక్కను పెంచి పెద్దదిగా చేసి, తన మేనల్లుడు మేడారం పాలకుడైన పగిడిద్దరాజుతో వివాహం చేశాడు. సమ్మక్క-పగిడిద్దరాజు దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు.

జాతర నేపథ్యం..

పగిడిద్దరాజు కాకతీయుల సామంతుడిగా ఉండేవాడు. కరవు కాటకాల కారణంగా ప్రజలు కొన్నేళ్లపాటు శిస్తు కట్టలేకపోయారు. శిస్తు చెల్లించకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ గిరిజనుల్లో తిరుగుబాటు భావాలు నూరిపోస్తున్నాడనే ఆరోపణలతో కాకతీయ సామ్రాజ్యాధినేత ప్రతాపరుద్రుడు పగిడిద్దరాజుపై యుద్ధానికి దిగాడు.. అయితే కాకతీయ సేనల దాడిని తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజు యుద్ధంలో వీరమరణం పొందారు. ఈ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగవాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటినుంచి ఆ వాగును జంపన్నవాగుగా పిలుస్తున్నారని చరిత్రకారులు చెబుతారు. తన కుటుంబ సభ్యుల మరణ వార్త విన్న సమ్మక్క యుద్ధరంగానికి వచ్చి కాకతీయ సేనలపై విరుచుకుపడింది. ఆమె వీరత్వాన్ని చూసి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యానికి గురయ్యాడు. అయితే ఒక కాకతీయ సైనికుడు దొంగచాటుగా బల్లెంతో వెన్నుపోటు పొడవడంతో తీవ్రంగా గాయపడిన సమ్మక్క మేడారం గ్రామానికి ఈశాన్యంలో ఉన్న చిలకలగుట్టకు వెళ్లి అదృశ్యమైందని చెబుతారు. ఆ తర్వాత ఒక చెట్టుకింద పుట్ట దగ్గర కుంకుమ భరిణి కనిపించిందట. తప్పు గ్రహించిన ప్రతాపరుద్రుడు అనంతరం సమ్మక్క భక్తుడిగా మారి, కోయ రాజులు చెల్లించాల్సిన కప్పాన్ని రద్దు చేసి, రెండేళ్లకోసారి జాతర నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశాడు. అలా ఈ జాతర ప్రారంభమైందని కథనం.

జాతర ఎలా నిర్వహిస్తారంటే..?

జాతర మొదటి రోజు కన్నెపల్లి నుంచి సారలమ్మ గద్దెపైకి వస్తారు. అదే విధంగా కొండాయి నుండి గోవిందరాజును, పూనుగొండ్ల నుండి పగిడిద్దరాజును మేడారానికి తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్ఠిస్తారు. రెండవ రోజు చిలకలగుట్ట నుండి సమ్మక్క కుంకుమ భరిణి రూపంలో గద్దెపైకి చేరుకుంటుంది. గిరిజన పూజారులు సంప్రదాయబద్ధంగా తల్లిని ఆహ్వానిస్తారు. మూడవ రోజు భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. చివరి రోజు అమ్మవార్లుతిరిగి అడవిలోకి వెళ్లే 'వనప్రవేశం' కార్యక్రమం జరుగుతుంది. దీంతో జాతర ముగుస్తుంది. అయితే జాతరకు ముందే రోజుకు లక్షలాది మంది భక్తులు మేడారానికి చేరుకుంటుండటం విశేషం.

ప్రభుత్వ దన్నుతో మెరుస్తున్న మేడారం

ప్రపంచంలోనే ఆదివాసీలు, సంపద సృష్టికర్తలు, ఉత్పాదక శ్రామిక వర్గాలు అత్యధికంగా దర్శించుకునే మహా జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం అభివృద్ధి గత ప్రభుత్వాల కాలంలో అరకొరగానే కొనసాగింది. భారీ స్థాయిలో శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టలేదు. ఇప్పుడు చరిత్ర తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నది. భవిష్యత్‌లో ఏ ఇతర మతాలు ఈ జన జాతరను హైజాక్ చేయకుండా, వారి చిహ్నాలు ఇక్కడ కనపడకుండా, ఆదివాసీ చరిత్రకు శాశ్వతత్వాన్ని సంతరింపచేసింది. 2026 జనవరి 28-31 తేదీల మధ్య మహా జాతర నిర్వహణకు మేడారంను సర్వ సన్నద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం. మేడారం పరిసరాలన్నీ వృక్ష ఔషధ వైవిధ్య వనంగా మారుతున్నాయి.

మన మూలాలను గుర్తుచేసే జాతర..

సమ్మక్క-సారలమ్మల జీవితం ధైర్యం, త్యాగం, అన్యాయంపై పోరాటానికి ప్రతీకగా నిలుస్తుంది. కఠిన పరిస్థితుల్లోనూ ప్రజల హక్కుల కోసం నిలబడటం, ప్రకృతిని ఆరాధించడం, సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పోరాడటం వారి జీవితాల ద్వారా తెలుస్తుంది. విగ్రహాలకన్నా ప్రకృతిలో భాగమైన పసుపు, కుంకుమ భరిణెల రూపంలో పూజలందుకోవడం మన మూలాలను గుర్తుచేస్తుంది. మేడారం జాతర భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దృష్టితో ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆశిద్దాం.

## దేశంలో ప్రజాస్వామ్య స్థితిని ప్రతిబింబిస్తున్నవాంగ్ చుక్ అరెస్ట్



న్యూఢిల్లీ : పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ అరెస్ట్ దేశంలో ప్రజాస్వామ్య పరిస్థితిని ప్రతిబింబిస్తుందని, ప్రజలను 'చట్టవిరుద్ధం'గా నిర్బంధించడానికి 'అధికారాన్ని' వినియోగిస్తున్నారని ఆయన భార్య గీతాంజలి ఆంగ్మో వ్యాఖ్యానించారు. ఆదివారం ఆమె జాతీయ మీడియాకిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రభుత్వం కోర్టులో పదేపదే కొత్త తేదీలను కోరుతున్నందున ఈ కేసుకు ఎటువంటి అర్హత లేదని అన్నారు. అధికారుల విధానపరమైన లోపాలను పరిగణనలోకి తీసుకుంటే, వాంగ్‌చుక్ ఇప్పటికే జైలు నుండి బయటకు రావాలని, ఇది చాలా సులభంగా పరిష్కరించగల కేసు అని అన్నారు. వాంగ్‌చుక్ నిర్బంధంపై బలమైన ప్రతిఘటన రాకపోవడంతో తాను కొంచెం నిరాశ చెందానని ఆంగ్మో అన్నారు. మేము మౌనంగా ఉండమని, అతని అరెస్టును సమిష్టిగా, గట్టిగా వ్యతిరేకిస్తామని పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక వ్యక్తిగా సోనమ్ వాంగ్‌చుక్ గురించి మాత్రమే కాదని, ఈ దేశంలో ప్రజాస్వామ్య పరిస్థితి గురించి, ఈ దేశం కోసం పనిచేస్తున్న వ్యక్తులను అక్రమంగా నిర్బంధించడానికి అధికారాన్ని ఉపయోగించడం గురించి అని అన్నారు. సోనమ్‌ని అరెస్ట్ చేసినవారు, ఎవరినైనా ఎప్పుడైనా అరెస్ట్ చేయవచ్చని అన్నారు. పర్యావరణ కార్యకర్త వాంగ్‌చుక్‌ను సెప్టెంబర్ 26న జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ) కింద అరెస్ట్ చేసి, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. లడఖ్‌కు రాష్ట్రహోదా, ఆరవ షెడ్యూల్ హోదాను డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసనలపై పోలీసుల కాల్పుల్లో నలుగురు మరణించగా, 90మంది గాయపడ్డారు. వాంగ్‌చుక్ నిర్బంధాన్ని సవాలు చేస్తూ, ఆయనను వెంటనే విడుదల చేయాలని కోరుతూ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. నిర్బంధ ఉత్తర్వులు పొందడం, సోనమ్‌ను కలవడం చాలాకష్టమైందని అన్నారు. సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయాల్సి వచ్చిందని, పిటిషన్ దాఖలు చేసిన తర్వాత కూడా, అతని చేతితో రాసిన నోట్స్‌ను పొందడం ఒక సవాలుగా మారిందని అన్నారు. ఎన్ఎస్ఎ ప్రకారం.. అధికారులు నిర్బంధానికి గల కారణాలను నిర్ధారించే పత్రాలతో సహా అన్ని పత్రాలను నిర్బంధించిన వారికి ఐదు లేదా గరిష్టంగా 10 రోజుల్లో అందించాలని అన్నారు. కానీ నాలుగు వీడియోలను 28వ రోజు, అక్టోబర్ 23న ఆయనకు ఇచ్చారని, ఇది అతిపెద్ద విధానపరమైన లోపమని, దీని ఆధారంగా నిర్బంధ ఉత్తర్వును రద్దు చేయాలని అన్నారు. సంబంధిత ఐదు ఎఫ్ఐఆర్‌లలో, మూడింటిలో ఆయన పేరును పేర్కొనలేదని అన్నారు. సోనమ్ పేరును పేర్కొన్న రెండింటిలో ఒకటి ఆగస్టు 2025 నాటిది, దీనికి ఎటువంటి నోటీసు ఇవ్వలేదు, విచారణ చేయబడలేదు అని అన్నారు.

## ట్రంప్ సుంకాలపై ఘాటుగా స్పందించిన ఇయు



బ్రస్సెల్స్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలపై యూరోపియన్ యూనియన్ దేశాలు శనివారం ఘాటుగా స్పందించాయి. 'ప్రమాదకరమైన దిగజారుడు మురికి' సూచిస్తున్నాయని హెచ్చరించాయి. "సుంకాలు అట్లాంటిక్ సంబంధాలను దెబ్బతీస్తాయి. ప్రమాదకరమైన దిగజారుడు పరిస్థితి'ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది. యూరప్ ఐక్యంగా, సమన్వయంతో మరియు సార్వభౌమత్వాన్ని నిలబెట్టుకోవడానికి కట్టుబడి ఉంటుంది" అని యూరోపియన్ యూనియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్, ఇయు కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలు ఎక్స్‌లో పేర్కొన్నారు. "సుంకాలు యూరప్ మరియు అమెరికాలను పేదలుగా మార్చే ప్రమాదం ఉంది. మన ఉమ్మడి శ్రేయస్సును దెబ్బతీస్తుంది. గ్రీన్‌ల్యాండ్ భద్రత ప్రమాదంలో ఉంటే, దాన్ని నాటో లోపల పరిష్కరించగలము" అని ఆమె పేర్కొన్నారు. సుంకాల ముప్పును చర్చించడానికి యూరోపియన్ యూనియన్‌లోని 27 దేశాల రాయబారులు ఆదివారం అత్యవసరంగా సమావేశం కానున్నారు.

## తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే ఏకైక నాయకుడు ఎన్‌టిఆర్



అమరావతి : తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే ఏకైక నాయకుడు ఎన్‌టిఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఎన్టీఆర్ మనందరికీ దూరమై 30 ఏళ్లు అవుతున్నా తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా ఉండే ఏకైక నాయకుడు. తెలుగు జాతి ఖ్యాతిని ఎవరెస్ట్ అంత ఎత్తుకు తీసుకెళ్లిన యుగపురుషుడు. మన ఆరాధ్య దైవం ఎన్టీఆర్. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చి ఒక చరిత్ర సృష్టించారు. దేశంలో సుపరిపాలనకు ఎన్టీఆర్ అర్థం చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికారు. విద్యావంతులు, బడుగులకు టికెట్లు ఇచ్చి ఎన్నో అవకాశాలు కల్పించారు. విద్యావంతులనూ మేథావులనూ సమర్థులను ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. సామాజిక న్యాయం చేశారు తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో ముందుకెళ్లారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా పాలన చేపట్టారు. పొట్టి శ్రీరాములు తెలుగు రాష్ట్రం కోసం పోరాడి సాధించారు. మదరాసిలు అని తెలుగు వాళ్లను పిలుస్తున్న రోజుల్లో తెలుగు జాతికి ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారు. పాలనలో సంస్కరణలు తీసుకొచ్చారు బడుగులకు కొత్త చట్టాల తీసుకొచ్చారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు తీసుకొచ్చారు. తర్వాత అది దేశంలో చట్టం అయింది. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దాన్ని నేను 33 శాతం చేశాను. నేడు రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్, శాసన సభల్లో 33 శాతం మహిళలకు రాబోతున్నాయి. ఇది మార్పుకు నాంది. రూ.2కే కేజీ బియ్యం ఇచ్చారు. కొన్ని వర్గాలు బియ్యం తినే పరిస్థితి లేదు. ఎన్టీఆర్ వచ్చాక రూ.2లకే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రతకు నాంది పలికారు. తిరుమలలలో అన్నదానం ప్రశేశపెట్టారు. లక్ష మందికి తిరుమలలో నిత్యం అన్నదానం జరుగుతోంది. నేడు మనం అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5 లకే అన్నం పెడుతున్నాం. అన్ని నియోజకవర్గాల్లో అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. వృద్ధులకు రూ.35లతో పింఛను ప్రారంభించారు. దాన్ని నేను రూ.70 చేశాను. రూ.200 ఉంటే రూ.2000 లకు, ఇప్పుడు రూ.4 వేలకు పెంచాం. పేదలకు ఎన్టీఆర్ పక్కా ఇళ్లను ఇచ్చారు అదే బాటలో ఇప్పుడు ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదలతో సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తున్నాం" అని తెలిపారు.

## 8 యూరప్ దేశాలపై 10 శాతం సుంకాలు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికాకు అమ్మే విషయంలో డెన్మార్క్ చర్చలకు నిరాకరిస్తుండటంతో ఎనిమిది యూరోపియన్ దేశాలపై భారీ సుంకాలను విధిస్తున్నట్టు ప్రకటించారు. డెన్మార్క్‌తో పాటు ఫ్రాన్స్, జర్మనీ, యూకే, నెదర్లాండ్స్, నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్‌ల నుంచి దిగుమతి అయ్యే అన్ని వస్తువులపై ఫిబ్రవరి 1, 2026 నుంచి 10 శాతం టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్లో ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రీన్‌లాండ్‌ను పూర్తిగా కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదరకపోతే, జూన్ 1 నుంచి ఈ సుంకాలను 25 శాతానికి పెంచుతామని హెచ్చరించారు. "గ్రీన్‌లాండ్‌ను పూర్తిగా కొనుగోలు చేసే ఒప్పందం కుదిరే వరకు ఈ సుంకాలు అమల్లో ఉంటాయి" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# సీపీఐ 100 ఏళ్ల ప్రస్థానం..



భారతదేశ రాజకీయ చరిత్రలో కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాల గొంతుగా నిలిచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ). 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన ఈ పార్టీ 2025 డిసెంబర్26తో 100 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటుంది. ఇది కేవలం ఒక రాజకీయ పార్టీ చరిత్ర మాత్రమే కాదు, భారతదేశ ప్రజా ఉద్యమాల చరిత్ర. సీపీఐ 100 ఏళ్లు అంటే అధికారం కోసం చేసిన ప్రయాణం కాదు, ప్రజల కోసం చేసిన త్యాగాల చరిత్ర. రైతు, కార్మికుడు, పేదవాడు సంతోషంగా జీవించే సమాజం కోసం సీపీఐ నడిచిన ఈ శతాబ్ది ప్రస్థానం భారత ప్రజాస్వామ్యానికి ఒక అమూల్యమైన అధ్యాయం.

### రష్యా విప్లవ ప్రభావంతో...

బ్రిటిష్ వలస పాలన కాలంలో దేశమంతా పేదరికం, దోపిడీ, అన్యాయం రాజ్యమేలుతున్న సమయంలో, రష్యా విప్లవ ప్రభావంతో ప్రేరణ పొందిన భారత విప్లవకారులు 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐని స్థాపించారు. వలస పాలనకు వ్యతిరేకంగా, కార్మిక-రైతు హక్కుల కోసం ఒక శక్తివంతమైన వేదికగా సీపీఐ అవతరించింది. సీపీఐ శ్రేణులు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేశారు. కార్మిక సమ్మెలు, రైతాంగ ఉద్యమాలు, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడం... ఈ పోరాటాల్లో అనేక మంది కమ్యూనిస్టులు జైళ్ల పాలయ్యారు, ప్రాణాలు కూడా కోల్పోయారు. స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో సీపీఐ పాత్రను విస్మరించలేం.

### ప్రజా ఉద్యమాల శతాబ్ది

స్వాతంత్ర్యానంతరం ప్రజల పక్షాన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సీపీఐ తన పోరాటాన్ని ఆపలేదు. దేశంలో వివిధ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలు, రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, గిరిజనులు, యువజనులు, విద్యార్థులకు అండగా ఉండి పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ. భూసంస్కరణలు, కార్మిక హక్కులు, కనీస వేతనాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ, విద్య, ఆరోగ్య రంగాలపై ప్రభుత్వ బాధ్యత వంటి అంశాలపై నిరంతరం ఉద్యమాలు చేసింది. కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర వంటి రాష్ట్రాల్లో వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడి ప్రజాపాలనకు దిశానిర్దేశం చేశాయి.

### తెలంగాణ ఏర్పాటులో కీలకపాత్ర

ఫాసిస్టు ధోరణులు, నియంతృత్వ పాలనలకు వ్యతిరేకంగా సీపీఐ ఎప్పుడూ నిలబడింది. మాట స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణ హక్కు, లౌకికత్వం, సమాఖ్య వ్యవస్థను కాపాడేందుకు సీపీఐ కీలక పాత్ర పోషించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందున్న పార్టీ సీపీఐ. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ స్థాయిలో ఉద్యమం చేసిన పార్టీ సీపీఐ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైల్ రోకోలు, పాదయాత్రలు నిర్వహించి ప్రజల్లో ఉద్యమ చైతన్యం తీసుకువచ్చి అరెస్టులకు, కేసులకు భయపడకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది సీపీఐ. 100 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ప్రజా విజయాలు సాధించినప్పటికీ, మారుతున్న కార్పొరేట్ రాజకీయ పరిస్థితులను అధిగమిస్తూ ప్రజల మధ్య ఉండి పోరాటాలు నిర్వహిస్తున్నది సీపీఐ. ప్రైవేటీకరణ, కార్పొరేట్ శక్తుల ప్రభావం, మత రాజకీయాల పెరుగుదల వంటి అంశాలు తిప్పికొడుతూ సమ సమాజ స్థాపన కోసం కృషి చేస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూన్నది. భవిష్యత్ భారతదేశానికి సీపీఐనే ప్రత్యామ్నాయం.

# సమన్వయంతో పనిచేస్తే పీపీపీ గేమ్ చేంజర్!

పబ్లిక్-ప్రైవేటు (పీపీపీ) భాగస్వామ్యంతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపనపై జరుగుతున్న చర్చ ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదంలా కనిపించినా, పరిమిత ఆర్థిక వనరులున్న ప్రభుత్వం వైద్యవిద్యారోగ్య రంగాన్ని దాని మౌలిక స్వభావాన్ని కోల్పోకుండా విస్తరింపచేయడం ఎలా అనేదే అసలు సమస్య.. ఈ వివాదం సమకాలీన భారత దేశంలో సిద్ధాంతం, పాలనా సామర్థ్యం, ఆర్థిక పరిమితుల మధ్య ఉన్న లోతైన విభజనను స్పష్టంగా వెలికితీస్తున్న అరుదైన విధాన చర్చకు దారితీస్తోంది. పెరుగుతున్న జనాభానుగుణంగా దేశంలో నాణ్యమైన వైద్య విద్యను విస్తరించడానికి, ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలన్న నీతి ఆయోగ్ భావనకు అనుగుణంగా ఒక్క వైద్య కళాశాల కూడా లేని జిల్లాలలో అప్పటికే ఉన్న జిల్లా లేదా రిఫరల్ ప్రభుత్వ ఆసుపత్రులకు జత చేసి 157 కొత్త వైద్య కళాశాలలను కేంద్ర ప్రాయోజిత పథకం కింద ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

### పీపీపీతో జవాబుదారీతనం, పారదర్శకత..

వైద్యవిద్యారోగ్య రంగంలో నిధుల సమీకరణ, నైపుణ్యం, సృజనాత్మకత పరంగా పీపీపీ చాలా లాభదాయకమైనదని, దీని వలన ప్రాజెక్టుల స్థిరాభివృద్ధి సాధ్యమై జవాబుదారీతనం, పారదర్శకత ఇనుమడించి గ్రామీణ భారతంలో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పీపీపీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం వయబులిటీ గ్యాప్ ఫండింగ్ (వి.జి.ఎఫ్) కింద ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. మూల ధన వ్యయంలో 30 నుంచి 40శాతం ( పైలట్ ప్రాజెక్టులకు 80 శాతం వరకు), నిర్వహణ ఖర్చుల్లో మొదటి ఐదేళ్లకు 50 శాతం గ్రాంట్ రూపంలో ఇస్తారు. వీజీఎఫ్ వ్యయంలో కేంద్ర, రాష్ట్రాలు చెరి సగం భరిస్తారు. ఇరవై రాష్ట్రాలలో పీపీపీ విధానంలో నిర్వహిస్తున్న 919 డయాలిసిస్ కేంద్రాలకు కేంద్రం 80శాతం వరకు వీజీఎఫ్ ఇస్తోందని, వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు, అత్యవసర వైద్య సేవలు, వైద్య పరికరాల ఏర్పాటు వంటి మౌలిక ప్రాజెక్టులకు ఇది గొప్ప అవకాశమని, రాష్ట్రాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేస్తున్నారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో 2029 నాటికి మరో 75,000 మెడికల్ సీట్లు అందుబాటులోకి రావాలంటే పీపీపీ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని విభిన్న పార్టీల ఎంపీలతో కూడిన పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా స్పష్టం చేసింది.

### దేశమంతటా ఒప్పు.. ఇక్కడ తప్పా?

తన హయాంలో రూ.8,480 కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో 17 వైద్య కళాశాలలను నిర్మించి 2250 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవాలని తలపెట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.1,550 కోట్ల ఖర్చుతో కేవలం ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని అరకొరగా మాత్రమే పూర్తి చేయగలిగారనేది వాస్తవం. అందుకే నిధుల కొరతతో సుదీర్ఘ కాలం పాటు నిర్మాణాలు కొనసాగే దుస్థితికి చరమగీతం పాడి వైద్యారోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు వేగంగా విస్తరించడం కోసం మౌలిక సదుపాయాల కల్పనలో విజయవంతమైన పీపీపీ విధానాన్ని అనుసరించాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన. అయితే వైద్యారోగ్య విషయంలో పీపీపీతో ప్రభుత్వ సొమ్మును ప్రైవేటు వారికి దోచి పెడుతున్నారని, ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటైజ్ చేస్తున్నారని విపక్షం ఆరోపిస్తోంది. నిజానికి ఒక్క ఏపీలోనే కాదు వీజీఎఫ్ ద్వారా దేశంలోని వివిధ జిల్లాలలో పీపీపీ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి జెపి నడ్డా శంకుస్థాపన చేశారు.




### వైసీపీ ద్వంద వైఖరి..

పీపీపీ విధానంలో రిజర్వేషన్లు ఉండవని, పేద విద్యార్థులకు వైద్య విద్య దుర్లభం అవుతుందనే విమర్శలు నిరాధారం. నిజానికి జీవో నెం 107,108, 133, 204 ద్వారా కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని మొత్తం సీట్లలో 15శాతం ఆలిండియా కోటా పోగా మిగిలిన సీట్లలో సగం జనరల్ విభాగం (రూ.15,000), 35శాతం సెల్ఫ్ ఫైనాన్స్ (రూ.12,00,000), 15శాతం ఎన్నారై (రూ.20,00,000) కోటాగా నిర్ధారించి ప్రభుత్వ వైద్య విద్యను వ్యాపారీకరణ చేసిందే వైసీపీ ప్రభుత్వం. పీపీపీ విధానంలో జనరల్ విభాగంలో 110 (7.5శాతం), మిగతా విభాగాల్లో 110 మెడికల్ సీట్లు అదనంగా లభించడం వలన స్థానిక విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేటు రంగ సామర్థ్యాన్ని వినియోగించుకోవడమేనని, యాజమాన్య హక్కు ప్రభుత్వానిదేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇచ్చాయి. పీపీపీ ద్వారా నిర్మించినా అవి ప్రభుత్వ మెడికల్ కళాశాలలుగానే కొనసాగుతాయని, ప్రభుత్వ కోటాలో సీట్లు, రిజర్వేషన్లు, నిబంధనలు, ప్రవేశాలు, ఫీజు నియంత్రణ అన్నీ ఎన్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయి.

### గ్రామీణ భారతంలో కార్పొరేట్ వైద్యం..

ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రుల నిర్మాణం కాదు, నిర్వహణే అసలు సమస్య. ఈ పరిస్థితిని అధిగమించాలంటే పీపీపీనే అనుసరణీయం అనేది నిష్ఠుర సత్యం. వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రులలో ఇప్పుడున్నట్లే ఓపి సేవలు ఉచితంగా అందించడంతో పాటు ఒక్కో కాలేజీ ఆసుపత్రిలో 70శాతం పడకలు ఉచిత వైద్యానికి కేటాయిస్తారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలు, ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవా పథకం క్రింద యూనివర్సల్ హెల్త్ పాలసీతో పాటు సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు అందుబాటులో ఉండటం వలన పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతుందని కూటమి ప్రభుత్వం చెబుతోంది. గతంలో పేదలకు కార్పొరేట్ వైద్యం అంటూ ఆరోగ్యశ్రీ ని పొగిడిన మేధావులు ఇప్పుడు పేదలకు అదే కార్పొరేట్ వైద్యం పీపీపీ ద్వారా లభిస్తుంటే విమర్శించడం విచారకరం. వాస్తవంలో పేదలకు వైద్యఆరోగ్య రంగంలో నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వాములు సమన్వయంతో పనిచేస్తే ఆరోగ్య రంగంలో కూడా పీపీపీ గేమ్ చేంజర్‌గా మారే అవకాశం ఉంది.

# ఆశావాదపు పతంగుల సం'క్రాంతి'...!

అన్నీ మారుతూనే ఉంటాయి. యుగాలుగా ప్రకృతి మనకు నేర్పుతున్న మహా పాఠం అదే.. మార్పు. పరిణామంతో స్నేహం చేస్తూ, ప్రకృతికి ప్రణామం చేస్తూ, చిరునవ్వుల వెన్నెలను మానవతా ఆకాశంలో రంగవల్లులుగా నింపుతూ జీవించడమే మన కర్తవ్యం. బతకడం కోసం, మన అనుకున్న వారికి బతుకు ఇవ్వడం కోసం ఉద్యోగమో, వ్యాపారమో, ఉన్నత విద్యో, లక్ష్యమో.. పేరు ఏదైనా కావచ్చు. కాల చదరంగంలో కరెన్సీ పావుల మధ్య మనమంతా పల్లెలు దాటి, పట్టణాలు దాటి, ప్రాంతాలు దాటి, ఖండాలు దాటి ఎక్కడెక్కడికో ప్రయాణిస్తూనే ఉంటాం. మనమంతా పరిస్థితులతో యుద్ధం చేస్తూ, మనం గెలవడానికి చేసే నిరంతర ప్రయత్నాల సముదాయమే కదా జీవితమంటే..! అప్పుడప్పుడు అనుబంధాల పేరిట, సంస్కృతి సాంప్రదాయాల పేరిట, పండగల పేరిట మనమంతా పల్లెలకు బయలుదేరుతాం. ఈ వారమంతా సంక్రాంతి రహదారుల వెంట ప్రయాణించి పల్లెల్లో సంబరాలకు సిద్ధమయింది..! ఈ పుష్యమాస బహుళ పక్షంలో సూర్యుడితో పాటు మనమంతా మకర రాశిలోకి మనకు తెలియకుండానే ప్రయాణించాం.

### ఆధునికత మధ్య మూలాల అన్వేషణ..

శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పుల మధ్య ఆచారాలు, ఆరోగ్య నియమాలు, ఆధ్యాత్మిక తరంగాలు, సాంస్కృతిక వారసత్వపు పరిమళాల మధ్య మూలాలకు సంబంధించిన అంతరాలు ఎన్నో ఉన్నప్పటికీ... అన్నింటిని పరిశీలిస్తూ, కొన్నింటిని పరిశోధిస్తూ ముందుకు వెళుతూనే ఉండాలి. సిద్ధాంతాల రాద్ధాంతాల పిడివాదాలను కాసేపు పక్కనపెట్టి మనసు విప్పి మాట్లాడుకుందాం. ఆటలాడుతూ పాటలు పాడుదాం. చిన్న పెద్ద తేడా లేకుండా చిందులు వేద్దాం. భోగి మంటల వెలుగులో అపజయాలను, అజ్ఞాన మూఢత్వాలను, కోపాలను, ద్వేషాలను స్వార్థపు మాలిన్యాలను, అరిషడ్వర్గాలను, అప్పుల బాధలను, బాధించే జ్ఞాపకాలను ఇంకా ఇలాంటి వెన్నో మాయం చేసేద్దాం. వాతావరణంలో వస్తున్న మార్పుల కనుగుణంగా నువ్వుల విశిష్టతను గుర్తిద్దాం. రోగ నిరోధకతను పెంచుకుందాం. సానుకూల దృక్పథాన్ని అలవర్చుకుందాం. రేగిపండ్లతో స్నానం చేసేద్దాం. పిండి వంటల పిలుపు వినిపిస్తుంది. రంగవల్లులు ఆహ్వానం పలుకుతున్నాయి.

### జానపద కళలకు గౌరవిద్దాం!

పచ్చటి పొలాల్లో మట్టి వాసన మన మనసులకు ప్రశాంతతనిస్తుంది. నది పరవళ్లు ,కొబ్బరి తోటలు, కోనసీమ అందాలు, కొత్త కొత్త సినిమాలు.. చాలా విషయాలు.. ఎన్నెన్నో విశేషాలు.. పదండి తెలుసుకుందాం..! ఆస్వాదిద్దాం..! ఫీల్ పొందుదాం..! అంతరంగాల్లో అన్వేషణను కొనసాగిద్దాం. అలాగే పశువులను కాపాడుకుందాం. హరికథలు గంగిరెద్దుల కోలాటంతో మన జానపద కళలకు గౌరవిద్దాం. వినోదం చాటున కోడి పందాలు, పొట్టేళ్ల పందాల మధ్య వ్యాపారాత్మక భావనను తీవ్రంగా ఖండిద్దాం. కొత్త కొత్త పేర్లతో బంధాలను పిలుస్తూ, అనుబంధాల రాగాలను వినిపిస్తూ.. సకుటుంబ సపరివారంగా మూడు లేదా నాలుగు రోజులు వీలైనంతలో సందడి చేసేద్దాం. రైతుల ప్రాముఖ్యతను నవతరానికి తెలియజేద్దాం. ధాన్య రాశుల సిరి సంపదను పోగేసుకుందాం. మన ముందు తరాల వారిని కాసేపు గుర్తు చేసుకుందాం.

### మనకు కాంతులు నింపే పండుగ..

సంక్రాంతికి సంబంధించిన పురాణాల ఇతిహాసాల కథలను తెలుసుకుందాం. ఆది శంకరులు, భగీరథుడు, బలి చక్రవర్తి, శ్రీమన్నారాయణ, ఉత్తరాయణం, గోదా రంగనాథుల కళ్యాణం, ఇంద్ర పొంగలి ఇలాంటివి చాలానే ఉన్నాయి. అంతర్జాతీయంగా దక్షిణాసియా దేశాలతో పాటు, మన దేశంలోనే వివిధ రాష్ట్రాల్లో కూడా భిన్న పేర్లతో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి ఒక ప్రత్యేకమైన పండుగ భాష, యాస, సంస్కృతి ఆచారాల వంటి వాటిలో కొంత వైవిధ్యం ఉన్నప్పటికీ.. మన మధ్య ఆనంద కాంతులు నింపే పండగే సంక్రాంతి.

### సాంప్రదాయాలను జ్ఞాపకాలుగా మలుచుకుందాం!



వినోదం విజ్ఞానం వికాసం వీటి మధ్య విషాదం లేకుండా జాగ్రత్త పడదాం. స్వేచ్ఛగా, పర్యావరణహితమైన పతంగులతో ఆశావాదదృక్పథాలను ఎగరవేద్దాం. ఆత్మవిశ్వాసపు శోభతో ప్రపంచాన్ని నింపేద్దాం. గాజు పొడి, రసాయనాలతో కోటింగ్ చేసిన ప్లాస్టిక్ లేదా నైలాన్ దారం 'చైనీస్ మంజా' నిషేదిద్దాం. మన అనాగరిక పనుల వల్ల పక్షులు, జంతువులకు హాని కలుగకుండా చూసుకుందాం. పర్యావరణానికి పచ్చటి చెట్లతో ప్రాణం పోద్దాం. మన సందడిలో రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ షాకులు లేకుండా చూసుకుందాం. రసాయనాలు, ప్లాస్టిక్ లకు వీలైనంత దూరంగా ఉందాం. వాట్సాప్ గ్రూపుల్లో, ఫేస్‌బుక్, ఇన్స్టా గ్రామ్ రీల్స్‌లో, యూట్యూబ్ ట్రెండింగ్‌లో మన సాంప్రదాయాలను, సామరస్యాన్ని అందమైన జ్ఞాపకాలుగా మలుచుకుందాం. చల్లని చలితో వెచ్చని మనసుల మధ్య గతాన్ని గుర్తు చేసుకుంటూ, వర్తమానంలో జీవిస్తూ, భవిష్యత్ ప్రణాళికను రచించుకుందాం.

### సంక్రాంతి సంకల్పం..

మనం గమనించాలే గానీ ప్రతి మార్పులో ఓ అర్థం ఉంటుంది. సూక్ష్మంగా శోధిస్తే అందులోని పరమార్థం అవగత మవుతుంది. సంక్రాంతిలో సంకల్పం ఉంది.. సందేశం ఉంది అన్నింటికీ మించి మన దేశ సంస్కృతి దాగి ఉంది. పతంగిలో నేర్చుకుంటే అవాంతరాలను దాటుకుంటూ ఎదిగే ఓ విశ్వాన్వేషణ పాఠ్యాంశం ఉంది. రంగవల్లిలో భావోద్వేగాల సమ్మిళితం దాగుంది. ప్రతీ సెకండ్ ఓ గుణపాఠమై కదులుతూనే ఉంటుంది మనలోనే జ్ఞాన గడియారంలో..! ఓకే ఫ్రెండ్స్.. నులివెచ్చని ఉషోదయ కిరణాల మధ్య సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకుందాం. తీయటి మధుర జ్ఞాపకాలను మన గుండెల్లో నింపుకొని, పొట్ట చేత పట్టుకుని మళ్లీ బతుకు యుద్ధంలో స్వారీ చేయడానికి సిద్ధమవుదాం. హ్యాపీగా జర్నీ చేద్దాం. కుటుంబమంతా మరోసారి కలుసుకునేలా హ్యాపీగా పండుగ చేసుకుందాం.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620